# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*

TELUGU FINE ARTS SOCIETY NEW JERSEY





SRI RAJALAKSHMI FOUNDATION



మా పాఠకులందరకూ శుక్ల నామ సంవత్సర శుభాకాంక్షలు

"తెలుగు జ్యోతి" ఉగాది ప్రత్యేక సంచిక

.... ఇందులో కవితలు, కథలు ఎన్నెన్నో ....

[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

APRIL 1989

ADDRESS CORRECTION REQUESTED

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాహిత్య పత్రిక

సంపుటి: 6 ఏప్రిల్ 1989 సంచిక: 4

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

**(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)**

1650 Ohio Avenue, North Brunswick, NJ 08902

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

Annual Events
Ms. Madhavi Vemuri
(201) 251-4983

Membership Services
Ms. Prema Reddy
(201) 876-9138

Special Programs
Dr. M.D.N. Rao
(201) 627-8245

Philanthrophic Projects
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

Youth Activities
Ms. Bharathi Kintala
(201) 580-0991



Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


ఈ శుక్ల నామ సంవత్సర ఉగాది సందర్భముగా పాఠకులకు, సభ్యులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు, శుభాకాంక్షలు. దిన దిన ప్రవర్ధమానం చెందుతున్న ఈ జ్యోతి, మన తెలుగు కళాసమితి, ఇంకా అభివృద్ధిలోకి రావాలి. దేశ విదేశాలలో మన తెలుగు సంస్కృతిని వెలుగొందించాలి. మాతృ భాషను, మన యువత మరువకుండా వుండుటకు తగు వసతులు కల్పించాలి. వేలకొద్దీ ఉగాదులను జరుపుకున్న నిత్యనూతనమైన మన సంస్కృతీ పతాకను అన్ని వైపులా ఎగురవేయాలి.

" ఏ దేశమేగినా
ఎందుకాలిడినా
ఏ పీఠమెక్కినా
ఎవ్వరెదురైనా
పొగడరా నీ తల్లి
భూమి భారతిని
నిలపరా నీ జాతి
నిండు గౌరవమును."

జై హింద్.

— కి.ర.

విషయ సూచిక:


1. కాన్వెంటు కల్చరు ... కథ ... దువ్వూరి రాజారెడ్డి ........ 3
2. శుక్ల ... కవిత ... వేమూరి వేంకటరామనాథం ........ 5
3. మామాట ... కిడాంబి రఘునాథ్ ........ 5
4. ఉగాది సంరంభం ........ 7
5. ఆచార్య సి. నారాయణరెడ్డి ........ 9
6. పరిహారం ... కథ ... పాలగుమ్మి పద్మరాజు ........ 10
7. 20 QUESTIONS ..... KV RAO ........ 11
8. రాక్షస ముద్ర ... కథ ... డి. సుజాతాదేవి ........ 12,13
9. మేఘసందేశం ... స్కెచ్ ... భావరాజు పరబ్రహ్మమూర్తి ........ 15
10. భాగవతం ... సినారె ........ 15
11. దేముడి నోటీసు ... కథ ... పీయస్సే మురళి ........ 16, 17
12. ఇదో ప్రేమకథ ... కథ ... తెన్నేటి సుధ ........ 18,19
13. ఆశల ఉగాది ... గేయం ... జె. బాపురెడ్డి ........ 6
14. మళ్ళీవచ్చింది కోకిల ... గేయం ... గుంటూరు శేషేంద్రశర్మ ........ 20
15. ప్రకృతి ... గేయం ... ఆరుద్ర ........ 20
16. కొత్త కోకిల ... బోయి భీమన్న ........ 20
17. మూడు పువ్వులు - ఆరు కాయలు ... నార్ల వెంకటేశ్వరరావు ........ 20
18. మధు లోకం ... దాశరథి ........ 20
19. మాధవ హేల ... సినారె ........ 21
20. ఉగాది గీతి ... వేముగంటి నరసింహాచార్యులు ........ 21
21. మళ్ళీ మధుమాసం ... ఓలేటి శ్రీనివాసభాను ........ 21
22. చైత్రరథం ... అచ్యుతుని సత్యవతి ........ 21
23. చైత్రరాగం ... ఆచార్య తిరుమల ........ 23
24. ఇండియా నాన్ ... కథ ... పండివాడ పృథ్వీ కృష్ణమూర్తి ........ 26
25. భక్త శబరి ... బంగారు సరోజిని ........ 25
26. వంశీ అవార్డులు ........ 27
27. అత్తగారూ - నలుగురు కోడళ్ళు ... టీటమూరనటి చెబుతే ... 'లేల' ........ 29
28. ఘనరాగములు ... రాణీ అంబరల ........ 29
29. వ్యవహారం - సమీక్ష ........ 30,31
30. మాయ ... కథ ... రావికొండల విశ్వనాథశర్మ ........ 33
31. ఇల్లాలి ముచ్చట్లు ... పురాణం సుబ్రహ్మణ్యశర్మ ........ 35
32. MATRIMONIAL ........ 36
33. TAXES ........ DAMA ........ 37
34. APPLICATION FORM ........ 39
35. ANSWERS TO 20 QUESTIONS



*EDITORIAL COMMITTEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.*



*Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.*

*PLEASE PATRONIZE OUR ADVERTISERS.....*


ఉగాది లక్ష్మి — కాటూరి మాధవరావు


The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

# కాన్వెంటు కల్చరు

ఉదయం 8-00 గంటలు.

''టు, జీరో: ట్వెంటీ''

''టు, జీరో: ట్వెంటీ''

''టు, వన్: ట్వెంటీ వన్''

టు, వన్: ట్వెంటీ వన్''

''అలాగే త్రీ, జీరో: థర్టీ వరకు చదువు'' అంది జయంతి. వారం రోజుల క్రితం హైదరాబాద్‌కి తీసుకు వచ్చిన అక్క కొడుకు 'నానీ'ని ముందు రోజు కాలనీ లోని 'ప్రిమియర్ పబ్లిక్ స్కూల్'లో చేర్పించింది. పల్లెటూరు నుండి వచ్చిన నానీకి ఇంగ్లీష్ మీడియం చదువు త్వరగా వంటబట్టడానికని ఉదయాన్నే స్కూల్‌కి వెళ్ళే ముందు ఒక గంటసేపు తను ట్యూషన్ చెప్పాలని నిశ్చయించుకుంది.

''పిన్నీ... త్రీ, జీరో: థర్టీ వరకు రాసేశా'' నోట్‌బుక్ చూపించాడు.

''పిన్ని కాదు ఆంటీ అనాలి,... ఏం చెప్పాలన్నా ఇంగ్లీష్ లోనే చెప్పాలి తెలిసిందా'' వచ్చే ముందు అక్క చెప్పిన మాటలు గుర్తు తెచ్చుకుంటూ చెప్పింది జయంతి.

''సరే''

''అదిగో మళ్ళీ తెలుగు, 'ఓకే' అనాలి''

''ఓ...కే.''

''గుడ్ వెళ్ళి యూనిఫాం వేసుకో స్కూల్‌కి టైమవుతూంది.''

నానీ తయారయి బాగ్ తగిలించుకుని వీధిలో నిలిచి వున్న రిక్షా ఎక్కి ''వెళ్ళొస్తాను పిన్నీ'' అన్నాడు.

''ఎన్నిసార్లు చెప్పాను. ఏం చెప్పినా ఇంగ్లీష్ లోనే చెప్పాలని, ఊ... సే యిట్ యిన్ ఇంగ్లీష్'' కోపంగా చూసింది జయంతి.

''టాటా... ఆంటీ'' చెయ్యి ఊపుతూ బిక్క ముఖం వేసుకుని చెప్పాడు నానీ.

* * *

సాయింకాలం 4-00 గంటలు.

''నానీ మిల్క్ తాగేసి హోమ్‌వర్క్ చేసుకో''

''ఆంటీ... మిల్క్‌లో చీమలున్నాయి.''

''మళ్ళీ చీమలంటున్నావు. యాంట్స్, యాంట్స్'' విసుక్కుంటూ వచ్చింది వంటింటిలోనుండి.

''యాంట్స్... యాంట్స్ ఉన్నాయి'' గ్లాసు చూపించాడు.

వాటిని తీసివేసి ''త్రాగు'' అంది.

నానీ పాలు తాగేసి హోమ్ వర్క్ బుక్ అందు కున్నాడు.

''ఆర్, యి, డి: రెడ్, బి,ఎల్,ఎ,సి,కే: బ్లాక్... ... ... త్రీ, జీరో: థర్టీ, త్రీ వన్: థర్టీ వన్... ... ... ఫోర్, జీరో: ఫార్టీ. ఆంటీ రాసేశా'' హోమ్ వర్క్‌బుక్ షెల్ఫ్‌లో పడేసి వంటింట్లోకి పరుగెత్తాడు నాని.

''వీధిలో తేజా వాళ్ళు క్రికెట్ ఆడుతున్నారు. నువ్వు కూడా వెళ్ళి ఆడుకో'' చెప్పింది. నానీ తూనీగ లాగా పరిగెత్తాడు.

* * *

రాత్రి 10-00 గంటలు.

''ఆంటీ... కథ చెప్పవూ'' అలవాటుగా అడిగాడు నానీ.

''వన్సపాన్ ఎ టైమ్ దేర్ వాజ్ ఎ కింగ్: చాలా చాలా రోజుల క్రితం ఒక ఊరిలో ఒక రాజుండే వాడు''

''ఊ''

''వన్ డే ది కింగ్ సెడ్ టు హిస్ మినిస్టర్ 'లెటస్ గో ఫర్ హంటింగ్ టుమారో! ఒక రోజు మంత్రిని పిలిచి రేపు వేట వెళ్ళేందుకు అన్ని ఏర్పాట్లూ చెయ్యండి అన్నాడు''

''పిన్నీ... సారీ, ఆంటీ...'' మధ్యలో ఆగాడు.

''ఏంటీ'' అడిగింది జయంతి.

''ఆంటీ రాజు గారు కూడా కాన్వెంట్‌లో చదువు కున్నాడా'' తన చిన్న బుర్రలోకి వచ్చిన సందేహాన్ని బయట పెట్టాడు నానీ.

-దువ్వూరి రాజారెడ్డి






I A T A

With Best Compliments From

"For a fare deal ........" dial

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..................

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

For more information please call:-
Mr.VIVIAN
Chairman

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT

MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

# శుక్ల

ప్రొఫెసర్ వేమూరి వేంకట రామనాథం
OXFORD, ENGLAND.

ప్రభవ పదమ్ముల ఛాయల
విభవకు వీడ్కోలు తెల్పి పృథివీ స్థలిపై
శుభముల పంటగ సంధ్యా
నభోంగణము కెంపులూర నవ్వుము శుక్లా.

రావమ్మ స్వాగతాంజలి
లో వేకువ నుండి హృదులు తోరణమ్ములుగా
నీ వాల్లభ్యము చిందుల
కై వేచిన మా ప్రమోద ఘనగా శుక్లా.

నీ యుత్కల స్తన్యములో
బాయని యాకలిని కొందు పసిగందులపై
నీ యమృతేక్షణ ధారా
శ్రేయస్సులు చిలికి యాదరించుము శుక్లా.

మీరిన క్రౌర్యము చీకటి
దారులలో శుక్లపక్ష సౌదామని గాం
పొరగ చేయుము నిచ్చలు
పేరుకు సార్థక్య మొదవు విశ్వచరిత్రన్.

నీకును మా భూమాతకు
ప్రాకృత వాత్సల్య దివ్య బంధమ్ములుగా;
నీకును వరుణుని నెచ్చెలి
యౌ కాదంబినికి కూడ, ఔనా శుక్లా.

మరి యాదవ జలదమ్మునకు
"కురిపించుము క్షీర" మంచు కువలయమునకున్
"నిరతాక్షయ సస్యశ్రీ"
"దరహాసము నిమ్మ" మంచు తన్మయదీక్షన్.

అంత మెరుంగని విశ్వ
స్వాంతము నుబికించు రుధిర భంగావళిలో
వంతులుపడి నేటికి మా
చెంతకు చేరితివి ప్రమద చిహ్నద్యుతిగా.

ఏటేట రాకపోకల
పాటున నీవును చరిత్రపై పో మునుపే
చేటెడిగిన భువిని జగ
న్నాటక సూత్రముగా శాంతి నాటుము శుక్లా.

(గత పదేండ్లుగా ప్రతి సంవత్సరం ఉగాది నాటికి అడిగిన వెంటనే ఈ "కందు"లను వ్రాసిస్తూ వస్తున్న శ్రీ రామనాథం గారికి కృతజ్ఞతలు ..... కి.ర.)

## మా మాట

పరాయి దేశంలో, పరాయి పంచన, పరాన్నజీవులం మనం. శక్తి కొద్దీ పాటుపడతాం. శక్తికి మించి సహాయ పడుతాం. కొన్ని సంవత్సరములు మరో సంస్కృతిలో నివసిస్తున్నప్పుడు ప్రతిక్షణం ఏదో రకమైన ఆలోచన, తపన ఏర్పడటం కద్దు. ముఖ్యంగా పిల్లలను పెంచడం, చాలా కష్టసాధ్యమైన పని. "రాక్షస ముద్ర"లో సమకాలీన పరిస్థితుల ప్రభావం వల్ల కొన్ని సమయములలో మనకు తెలియకుండానే తప్పటడుగులు వేస్తూంటాం. చాలా జాగ్రత్తగా వుండాలి అన్న విషయం తెలుపుతుంది. ఒక్కొక్కప్పుడు తమ వారినే హీనంగా చూడటం నవీన సంస్కృతికి చిహ్నమా అనిపిస్తుంది "ఇండియా నౌ"లో. ఈమధ్య మనవారందరిలో ముఖ్యంగా మనం, మన పిల్లలూ పెద్దవాళ్ళవుతున్న కొద్దీ మనం ఒంటరితనం అనుభవిస్తున్నామేమో నన్న భావన వినవస్తోంది. చిన్నతనంలో మనం స్కూళ్ళలోనో, పెద్దలవద్దనో, స్నేహితులవద్దనో మన సంస్కృతికి సంబంధించిన కథలను (ఉదాహరణ శుభత్రశబరి, ఉత్తరా... మొదలైనవి) ఇవన్నీ మన సంస్కృతికి, నడవడికి, జీవన విధానాలకు ప్రతీకలైనవి. విన్నకొద్దీ అవి మనలో మనకు తెలియకుండానే జీర్ణించుకపోయి దేశకాలానురీత్యా మారుతూ మనకొక నిర్దుష్టమైన మార్గములను రూపొందించడానికి సహాకరిస్తాయి. వాటిని వినే కదా మనం పటిష్ఠమైన సాంఘిక విధానములను మనం ఏర్పరచుకున్నాం! కానీ, మనం మన పిల్లలకు మనం నేర్చుకున్నవి చెప్పడానికి, బోధించడానికి తీరిక లేదనుకుంటున్నాం. రానురానూ పిల్లలకు, మనకూ దూరం ఏర్పడుతోంది సాంఘిక వ్యవస్థలోనూ, నడవడికలోనూ కూడా. ఈ సామాజిక జీవన విధానాల వల్ల మనకు దగ్గర అనుకున్న వారిని కూడా నమ్మలేని పరిస్థితులేర్పడి, విపరీత పరిస్థితులు వచ్చినప్పుడు ఆదుకునే వారు లేక తమలో తామే కొట్టుమిట్టాడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మానవ జీవికి ఏదీ శాశ్వతం కాదు. ఆరోగ్యం బాగున్నప్పుడు మనకు సరివాడు మరొకడు లేడు. అదే బాగు లేనప్పుడు మొహం వేలవేస్తాడు. "దీపమున్నప్పుడే యిల్లు చక్కబెట్టుకో" నన్నట్టు మనం సరిగా వున్నప్పుడు, మనకు సరియైన సమాజాన్ని, సాంఘిక వ్యవస్థను, పద్ధతిని ఏర్పాటు చేసుకోవాలి. "మేఘసందేశం" ఓ గొప్ప సందేశాన్నిస్తోంది. మనిషికి కావలసింది మాటలు కాదు, తగిన సమయంలో తగిన సహాయమని చెప్తుంది. "పరిహారం" మానవతలోని మహిమను కళ్ళకు కట్టినట్టు నిరూపిస్తుంది. "మాయ" కథానిక. జీవితం సుఖమయం కావాలంటే ఒకరి నొకరు అర్థం చేసుకోవాలంటుంది, "ఇదో ప్రేమకథ". మన సంస్కృతిని మనమే మన పిల్లలకు అలవాటు చేయడం లేదంటుంది "కాన్వెంటు కల్చరు." ఇక "దేవుడి నోటీసు" ప్రపంచంలోని అవకతవకలను, హెచ్చుతగ్గులను, మానవులేర్పరచుకున్న పరిధులను వ్యంగ్యంగా ఉదహరిస్తూ మానవుడికి మానవత, పరోపకార పారీణత ముఖ్యమని చెబుతోంది. వీటన్నిటి ద్వారా మనమొక శుభమార్గమును ఏర్పరచుకుని ప్రవర్తిల్ల గలుగుతే మనం దేవతలమైనట్టే —

— కి.ర. —

"PERSPECTIVES ON SHASTRAS & SCIENCE", A Symposium Organized by Hindu American Temple and Cultural Center in cooperation with Vishwa Hindu Parishad and North American Sankethi Association. SATURDAY, APRIL 15, 1989 AT BECK HALL, RUTGER'S UNIVERSITY KILMER CAMPUS PISCATAWAY, N.J. at 9:00 A.M. FOR INFORMATION: S. YEGNASUBRAMANIAM, (609) 530-0299, T. Raya Halemane, (201) 938-3039, E. Chandrakantan, (201) 446-1741, M.G. Prasad (201) 762-3720. H.H. Swami Paramanandha Bharati of Shankar Mutt, Bangalore will Inaugurate.

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

---

Century 21

REALTOR® MLS

**ANN CAIAZZO REALTY, INC.**
1525 HIGHWAY 1 SOUTH
NORTH BRUNSWICK, NEW JERSEY 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

* Buying a home
* Selling a home
* Commercial and Investment Property
* Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

---

## LAKSHMI PALACE
*********************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

---

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

## ఆచార్య సి. నారాయణరెడ్డిగారు

గత నలభై సంవత్సరాలుగా తెలుగు కవితా ప్రపంచములో ధృవతారగా వెలుగుచున్న కవిపుంగవుడు, విమర్శనాత్మకుడు, గేయరచయిత, పాటల రచయిత, వ్యాసకర్త, నాటక రచయిత, ఆచార్యులు, ఉత్కృష్టమ వక్తగా ప్రసిద్ధి వహించిన ఆచార్య శ్రీ నారాయణరెడ్డిగారు చిరస్మరణీయులు. ఈయన పద్యకావ్యాలు ఎంతో ఉత్కృష్టమైన భావనా పరంపరలో నిండి వుంటాయి. స్వచ్ఛమైన తెలుగు నుడికారంలో, అంత్యప్రాసలతో ఏర్చి కూర్చబడిన ఆయన కవితారీతులు మనోజ్ఞంగా వుంటాయి. ఆయన తాకని కవితా పద్ధతి లేదు. ఆయన మహాకావ్యం "విశ్వంభర", మానవతా స్వభావ రీతులకు ప్రతిబింబము. 1931వ సంవత్సరంలో, ఆంధ్రప్రదేశ్‌లోని కరీంనగర జిల్లా హనుమాజీపేట గ్రామంలో జననమొంది, ఉస్మానియా విశ్వవిద్యాలయములో ఎం.ఏ., పిహెచ్.డి పట్టాలను పుచ్చుకుని పెక్కు పదవుల నలంకరించారు. ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయమునకు ఉపకులపతిగా వుంటున్నారు. భారత ప్రభుత్వం నుండి 'పద్మశ్రీ,' ఆంధ్ర విశ్వవిద్యాలయము నుండి "కళాప్రపూర్ణ", నాగార్జున, మీరట్ విశ్వవిద్యాలయముల నుండి D.LiTT బిరుదులను, 1988లో మద్రాసులో రాజా-లక్ష్మి అవార్డులను పుచ్చుకున్నారు. "ఋతుచక్రం" పద్యకావ్యానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ బహుమానం, "మంటలు-మానవుడు" కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడెమీ బహుమతి, 'విశ్వంభర'కు కుమారన్ ఆసన్; బిల్వారా, మోహినీదేవి స్మారక కాంచనపేటలు లభించాయి. డా. భీమసేన్ నిర్మల్ ద్వారా హిందీలోనికి అనువాదం కావింపబడిన విశ్వంభరకు కేంద్రప్రభుత్వ ప్రశంస లభించింది. "రామప్ప", జాతికి ఊపిరి స్వాతంత్ర్యము అనువాటిని కేంద్ర సంగీత రూపకములుగా పెక్కు భాషలలో ప్రచారం చేయబడినవి. ఆయన పెక్కు విద్యాసంస్థలలోనూ, విశ్వవిద్యాలయములలోనూ పలు పదవులను నిర్వహించారు. నిర్వహిస్తున్నారు. ఆయన రచనలలో, "నాగార్జున సాగరం, విశ్వనాథ నాయుడు, కర్పూర వసంతరాయలు, జాతిరత్నం ఋతుచక్రము, భూమిక, విశ్వంభర" అనునవి ఖండకావ్యములు, పద్యరచనలు:— "మధ్యతరగతి మందహాసం, మంటలు-మానవుడు, ఉదయం నా హృదయం, మృత్యువు నుంచి, రెక్కలు, తేజస్సు నా తపస్సు, నడక నా తల్లి, పురోగమనం, తగ్గని "నవ్వని పువ్వు, అజంతా సుందరి, వెన్నెలవాడ — గేయనాటికలు, విమర్శనలలో "ఆధునిక ఆంధ్ర కవిత్వము- సంప్రదాయములు, ప్రయోగములు, వ్యాసవాహిని, సమీక్షణము. ఇవేగాక ఆయన పెక్కు అనువాదములను గూడా సలిపారు.

ఇవేగాక పెక్కు చలనచిత్రములకు ఆయన మరపురాని పాటలు కూడా వ్రాశారు — కొన్ని వేల సంఖ్యలో. మూడు చరిత్రాత్మక చలనచిత్రములకు మాటలుకూడా వ్రాశారు. ఎన్నో విదేశములను పలుమారులు సందర్శించారు.

1988 రాజాలక్ష్మి అవార్డు పురస్కరించుకుని మన తెలుగు కళాసమితి సమర్పించు "కే.వి.రావు-జ్యోతిరావు" అవార్డును స్వీకరించుటకు ఆయన ఏప్రిల్ 15, 1989 ఉగాదిసందర్భములో మన సభకు విచ్చేయడం మన మహాభాగ్యము.

**రాజాలక్ష్మి అవార్డు - కే.వి.రావు- జ్యోతిరావు అవార్డు.** : మదరాసులోని రాజాలక్ష్మి ఫౌండేషన్ ప్రతిసంవత్సరము. నవంబరు 1వనాడు తెలుగునాట ప్రసిద్ధి పొందిన వివిధ సమగ్ర వ్యక్తులకు అవార్డును అందజేయడం మీకందరికీ విదితమే. ఆ అవార్డును పొందిన వ్యక్తి (క్తుల)కి మనయావజ్జీవ సభ్యులు డా. కే.వి.రావు- జ్యోతిరావు దంపతులు $1500 అవార్డును మన సమితిద్వారా సమర్పించడం విదితమే. ఈ అవార్డు గ్రహీతను 10మంది కూడుకున్న కమిటీ ఒకటి నిర్ణయిస్తుంది. దీని మేనేజింగ్ ట్రస్టీలు శ్రీ పి.వి. రమణయ్యరాజా, మహాలక్ష్మి దంపతులు. ఈ అవార్డునే గాక ఇంకొక సాహిత్య అవార్డును కూడా ఈ ఫౌండేషన్ సమర్పిస్తున్నది. 1988 ఈ సాహితీ అవార్డు గ్రహీత శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు. ఇంత వరకు రాజాలక్ష్మి అవార్డు గ్రహీతలు శ్రీ బాపు, నేదునూరి కృష్ణమూర్తి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ... (as written: శ్రీ బాపు, నేదునూరి వేణుమాధవ్, వెంపటి చిన్న సత్యం, మాండొలిన్ శ్రీనివాస్, శ్రీ నాయుడమ్మ, జి.కె. రెడ్డి, డా. బి.రామమూర్తి, (శ్రీశ్రీ), టంగుటూరి సూర్యకుమారి, మంగళం పల్లి బాలమురళీకృష్ణ మున్నగువారు.) ఈ విధంగా నిర్విఘ్న సేవ ఒనరిస్తున్న రాజాలక్ష్మి ఫౌండేషన్ వారికి అభినందనలు... కె.ర.

### ఉగాది ఉగాదే

ఉగాది నడిచొస్తున్నది నిటారుగా
తెగిన వడ్డాణాల గాలివటాలను ఊదేసుకుంటూ
రాలిన శూన్యహస్తాల ఎండుటాకులను చిమ్మేసుకుంటూ
ఉగాది వేసే ఒక్కొక్క ఉక్కు అడుగు
మందబుద్ధుల మంచుగడ్డల మీద అగ్గిపిడుగు.
వెనక్కి మళ్ళిన చూపులకు దడ
రేపును చీల్చుకుపోయే ఉగాది అడుగంటే.
నడకకేం? పేడి జాతులూ నడుస్తాయి.
మట్టిలో ఉవ్వెత్తుగా కదనుతొక్కే గిట్టల్ని చూసి
చేతకాని పీతలూ నడుస్తాయి
బూతుల బూట్లను అంటించుకుని.
అంటించుకున్న సరుకు అసలవుతుందా?
బోడినెత్తికి జుత్తు తగిలించుకుంటే
బుర్రలోని ఖాళీ సరుకు దాగుతుందా?
కట్టునూ జుట్టునూ అనుకరిస్తే
గాడిద గుర్రమవుతుందా?
ఎంత పులివేషం వేసుకున్నా
గొంతు విప్పితే పిల్లికూతే కదా!
అసూయ వడగళ్ళ పండగలు
ముసుగునోళ్ళతో ఉగాదిని గేలిచేస్తే
ఆగుతుందా అమృతవాహిని;
అడుగడుగునా కదలిని వెలిగించే అక్షరరూపిణి.

### తెలుగు గజల్స్

-డా॥ సి. నారాయణరెడ్డి -

ఇందరు మనుషులు దేవతలైతే ఎందుకు వేరే కోవెలలు ?
ఇన్ని మనసులూ గిరికలైతే ఎందుకు వేరే కోయిలలు ?

దూసినకొలదీ దోసిలి చాలదు; పరచినకొలదీ పానుపు చాలదు
ఇన్ని మమతలూ ఘుమఘుమ లాడగ ఎందుకు వేరే మల్లియలు ?

దయ కురిపించే తలపే తీయన; లయ పలికించే చూపే తీయన
ఇన్ని మధురిమలు ఎదలో నిండగ ఎందుకు వేరే తేనియలు ?

పగలూ రేయీ రెప్పవాల్చక పక్షపాతమూ అసలే ఎరుగక
ఇన్ని కనులు నా యింట వెలుగగా ఎందుకు వేరే వెన్నెలలు ?

అలిసినవేళ చలువజోలలై తలచినవేళ రాగమాలలై
ఇన్నిగాలులు 'సినారె'ను ఊపగ ఎందుకు వేరే ఊయలలు.

ఇప్పుడిప్పుడే తెలిసిందీ కాటేసే పొదరిళ్లున్నాయనీ
ఇప్పుడిప్పుడే తెలిసిందీ కాల్చేసే వడగళ్లున్నాయనీ.

పలకరించిన ప్రతిచూపూ వెన్నెల చినుకే అనుకున్నాను
ఇప్పుడిప్పుడే తెలిసిందీ విషమెగజిమ్మే కళ్లున్నాయనీ.

బతుకూ నటనా వేరువేరనీ భావించాను ఇన్నాళ్లూ
ఇప్పుడిప్పుడే తెలిసిందీ నటియించే కన్నీళ్లున్నాయనీ.

ఎదురుపడగనే చేతులుకలిపే ఎన్నిసందడులు చూశానో
ఇప్పుడిప్పుడే తెలిసిందీ వంచించే కౌగిళ్లున్నాయనీ.

అడవుల్లోన నదిరేయైనా నడిచాను నే పదిలంగా
ఇప్పుడిప్పుడే తెలిసిందీ జడిపించే వాకిళ్లున్నాయనీ.

కోరిన గమ్యం అందెననీ అనుకున్న 'సినారె'కు చిత్రం
ఇప్పుడిప్పుడే తెలిసింది విసిరేసే పరవళ్లున్నాయనీ.

# పరిహారం

## — పాలగుమ్మి పద్మరాజు

"మీ పేరు?"

"అదికూడా తెలుసుకోకండా మా ఇంటికొచ్చారని నన్ను నమ్మమంటారా?" నేను సన్నగా నవ్వాను. కానీ తన ప్రశ్నకు సమాధానం కోసం ఆమె ఎదురుచూడలేదు. కొంగుతో నల్ల విరుగుడు పేవకుర్చీ తుడిచి నన్ను కూర్చోమన్నట్టు సంజ్ఞ చేసింది.

"క్షమించండి. వారు పోయినతరవాత ఈ పదిరోజులూ ఇల్లు శుభ్రం చేయలేదు, తీరికలేక. మందారం! ఇన్స్పెక్టరుగారికి కాఫీ తెచ్చియ్యి." నే నెవరినో ఎలా కనిపెట్టారన్నట్టు చూశాను.

"మా దగ్గర దాపరికాలుండవండీ. మీరెవరో ఎందుకొచ్చారో నాకు తెలుసు. మాదంతా వంచన అనీ, మగవారిని వల్లో వేసుకోడం మాకు వెన్నతో పెట్టిన విద్య అనీ అంటుంటారు."

అది అబద్ధమని వివరించకండానే తన పని తాను తిరిగి చేసుకోడం మొదలుపెట్టింది. ఒక అద్దాలబీరువా నిండా పుస్తకాలు దులిపి పేర్చుతోంది. మార్క్స్, ఎంజిల్స్, హెగెల్, చాణక్య నీతి, భారతం సంపుటాలు, హొవార్డ్ ఫాస్ట్ రచనలు, కృష్ణశాస్త్రి సంపుటాలు, గురజాడవారి డైరీలు, గీతగోవిందం, రకరకాలు. వీటన్నిటినీ సమన్వయించే అభిరుచి ఎలాంటిదో నాకు అంతుపట్టలేదు.

"వా రీపుస్తకాలు చదివి అలాగే మంచం పక్కన పారేసేవారు. వారిని ఆస్పత్రిలో చేర్చాక ఇవన్నీ తీసి సర్దడానికి తీరిక చిక్కలేదు....... వెంటనే ఇవన్నీ పంపించెయ్యమని కబురంపారు ఆవిడ — రావుగారి భార్యగారు. భార్య మరి. ఆవిడకు హక్కుంది."

నాగమణి నిట్టూర్చింది.

"అటువంటి మహారాజే పోయాక ఇవి నన్ను రక్షిస్తాయా? పంపేస్తాను."

"ఆయన ఆస్పత్రిలో ఉన్న ఇరవైరోజులూ మీరు రాత్రీ పగలూ అక్కడే ఉన్నారట?"

"తప్పలేదు. పాపం ఆవిడకి తీరికలేదు. ఆయన.... పోతారని తెలుసు.... ఎన్నో వ్యవహారాలు.... అస్తవ్యస్తంగా చేసిపెట్టారాయన...."

అనుకోకుండానే నా పెదవులమీద చిరునవ్వు వచ్చినట్టుంది. ఆమె గుర్తించింది.

"నా భాష మీకు తెచ్చిపెట్టుకున్న భాషలా అనిపించొచ్చు. కాని తరతరాలుగా మాకు అలవాటైన భాష అది. ఇప్పుడిప్పుడు ఆ సంప్రదాయాలన్నీ పోతున్నాయి. కాని నేనా త్రోవలో పెరిగినదాన్ని.... మా అమ్మగారు ఉద్దండ పండితులతో సమంగా వాదించగలిగేది. అంత చదువు నాకు అబ్బకపోయినా, ఇంగువ కట్టిన గుడ్డకదండీ...."

పుస్తకాలు సర్దడం ఆపేసి, బీరువా పక్కనున్న ముక్కాలిపీట మీద కూర్చుంది. కళ్లలో అలసట. ఏదో పోగొట్టుకున్న దైన్యం.

"వారితో పరిచయం అయినప్పుడు నాకు ఇరవై అప్పుడే నిండాయి. ఎన్నికల ప్రచారానికొచ్చారు. రాత్రి పదకొండు. వాన. వారి కారు మా ఇంటికి పదిగజాల దూరంలో ఆగిపోయింది. మెకానిక్ కోసం డ్రైవర్ని పంపారు. కిటికీలోంచి చూస్తున్నారు. అరగంటయినా అతను రాలేదు. అమ్మ గొడుగిచ్చి మా నౌకర్ని పంపింది, వారిని లోపలికొచ్చి కూర్చోమని. వారు కొంచెంసేపు సందేహించారు. లోపలికొచ్చారు. పడకకుర్చీ వేసింది అమ్మ. కూర్చున్నారు. 'మాబోటివాళ్ల ఇంటికి రావడానికి మీరు సంకోచించడం సహజం. అయితే నేను తమకన్న పదేళ్లు పెద్ద. మా అమ్మాయి ఇరవై ఏళ్లు చిన్న. ఇద్దరమూ ఈడూ జోడూ కాదు,' అంది అమ్మ. వారు అమ్మవంక నావంకా చూశారు. అమ్మ మాటలకి నవ్వలేదు. కాని వారి కళ్లలో చమత్కారం తళుక్కుమంది. నేను గుర్తించాను. వారన్నారు, 'ఓటు యాచించడానికి వచ్చినవాణ్ణి. మీకన్నా నేనే తక్కువ. నువ్వనుకొన్న సంకోచం కాదు, ఓటుతోపాటు, ఆతిథ్యం కూడా అడగడం న్యాయం కాదని....' అమ్మ అంది, 'అంచేత మేం పిలిచేదాకా ఆగారన్నమాట.' వారు విశాలంగా నవ్వారు. అమ్మ కోడి కోయించింది. నేనే వండిపెట్టాను. రాత్రి మూడింటిదాకా అమ్మా ఆయనా గీతగోవిందాన్ని గురించి చర్చిస్తూంటే కూర్చుని విన్నాను, కారు బాగుపడి, ఆయన వెళ్ళిపోతూంటే, నా మనస్సు చివుక్కుమంది. కాని ఆ తరువాత ఆరేళ్లకిగాని మా పరిచయం స్థిరపడలేదు. అప్పటికి ఆయన జిల్లాపరిషత్తు ప్రెసిడెంటయ్యారు."

నేలంతా నల్లని గచ్చకాయి మెరుగు. ఎన్నాళ్లయినా చెరగని మెరుగు. వయసుతో నిమిత్తంలేని మెరుగు. జోళ్లలోంచి కాళ్లతీసి నేలమీద పెట్టాను. చల్లగా అప్యాయంగా నా పాదాల్ని నిమిరింది నేల. నాగమణి వంక చూశాను. ముప్పై ఉంటాయా? ఆ ఇంటి నేలలాగే వయసుతో నిమిత్తం లేని చల్లదనం, అప్యాయత ఉన్నాయి ఆ మూర్తిలో. మగతనాన్ని లాలించి పోషించే స్త్రీత్వం. కాని ఆమె స్వీయచరిత్ర వింటూ కూర్చుంటే వచ్చినపని వెనకబడుతుంది.

"ఆఖరి రోజుల్లో ఆయన ఆర్థిక పరిస్థితి అంత బాగా లేదట?"

నావంక ఒకక్షణం చూసింది. చూపులో రవంత జాగ్రత్త. దాపరికం.

"ఆయన ఆర్థిక పరిస్థితి ఎప్పుడు బాగుంది గనక? న్యాయంగా దేశసేవ చెయ్యడానికి పూనుకున్నవారికి డబ్బు ఇబ్బందులు తప్పవు."

"ఆయన చేసినవి కొన్ని అంత న్యాయమైనవి కావేమో అన్న అనుమానం. . . అధికారులకు కలిగింది."

"అందుకే మీరు దర్యాప్తుకు వచ్చారు."

ఆమె లేచింది. పుస్తకాల బీరువాని అప్యాయంగా నిమురుతూ. ఆయన పరపతి ఎలాగైనా రక్షించాలన్నట్టు. ఆవేశంతో అంది

"ఆయన ఏం చేసినా తనకోసం చేసుకోలేదు. ఆయనిచ్చిన అవకాశాన్ని కొందరు దుర్వినియోగం చేస్తే, ఆ తప్పు ఆయనది కాదు".

నా కళ్ళలోకి తీక్ష్ణంగా చూస్తూ, నన్నే దుయ్యబడుతున్నట్టు అంది:

"ఆయన మీద దర్యాప్తు చెయ్యడానికి మిమ్మల్ని పంపారే, ఆ పెద్దల్ని గుండెమీద చెయ్యివేసుకుని చెప్పమనండి వారే తప్పూ చెయ్యలేదా? ఒక్కొక్కరు లక్షలు చేసుకున్నారు. వాళ్లూ దగ్గర బంధువులూ ఆస్తులు సంపాదించుకున్నారు. ఉన్నదంతా పోగొట్టుకున్నవారు ఈయన. ఆ సంగతి వారి రాజకీయ మిత్రులకు బాగా తెలును".

"మిత్రులు" అన్న పదాన్ని "శత్రువులు" అన్నంత ఘాటుగా ఉచ్చరించింది.

"పల్లెటూళ్లో మీ ఇల్లూ, పొలం అమ్మేశారట?"

"కిందటిసారి అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి డబ్బు చాల్లేదు.... ఇల్లూ ఆస్తీ రెండు లక్షలకి అమ్మేశారు.... నిదానంగా అమ్మితే మూడు లక్షలైనా వచ్చేది. వ్యవధి లేదు. ఆయనకి చెప్పలేదు చెపితే అమ్మనిచ్చేవారుకారు.... ఇప్పుడీ ఇల్లు ఒకటే మిగిలింది...."

"ఆయన ఆస్తి?"

"చాలా భాగం హరించిపోయింది. స్వాధీనపు తనఖాల మీద అప్పులు. ఆయన్ని ఆశ్రయించుకున్నవారు లక్షాధికారు లయ్యారు. కిందటి ఎన్నికల్లో ఎవరూ కలిసిరాలేదు - మొగం చాటేశారు. ఆయన పలుకుబడి తగ్గిపోయిందని వాళ్ల నమ్మకం.... కానీ ఆయన నెగ్గడంతోటే, బెదిరిపోయారు. అందుకే ఎత్తుపై ఎత్తువేసి, ఆయన పదవిలోకి రాకుండా చెయ్యాలని మహా తంటాలు పడ్డారు. వాళ్ల ఆటలు సాగలేదు. మహరాజు - ఆయన...."

"ఆవిడ మాత్రం జాగ్రత్త పడ్డారట".

"తప్పేముంది? ఆవిడకూడా నాలాగ ఆస్తంతా అన్యాక్రాంతం చేస్తే, కొడుకు గతేం కావాలి?"

మందారం కాఫీ తెచ్చింది. చప్పరిస్తూ చూశాను. మందారానికి వయసులేదు. ఆడామగా కానిది ఏదో ఉంది ఆమెలో. కాగితపు గులాబిలాగ. వాసన ఉండదు. వాడిపోదు. కళ్లలో చిన్న సంజ్ఞ. నాగమణి కళ్ల సందిగ్ధంతో ముడుచుకుపోయాయి. నావంక చూసింది. వెళ్లిపొమ్మని చెపుదామా వద్దా అన్నట్టు. ఏమీ అనకుండానే లోపలికి వెళ్లింది. పడకగది లోపలికి. తలుపు తెరిచి చటుక్కున మూసింది, నేను చూడకూడదన్నట్టు. కాని ఆ క్షణం వ్యవధిలో ఎదుటి గోడకి తగిలించిన రావుగారి పెద్ద ఫోటో - దానికింద వెండి ప్రమిదలతో దీపాలు - అగరుధూపం కనపడ్డాయి.

"అబ్బాయి మీద అరస్టువారంటు వొచ్చింది - తెలుసా?"

ఆ గొంతు రావుగారి భార్యది... దొడ్డిదారిని వొచ్చి ఉంటుంది, పడక గదిలోకి. లేక మందారం, ఆవిడ కారులో రావడం చూసి, ఆవి, నాకు కనబడకుండా, దొడ్డిదారిని లోపలికి తీసుకుపోయి వుంటుంది. ఆయిన ఇంటి ఇల్లాలు. భర్తపోయిన పదోరోజుని ఇల్లు వదిలినట్టు తెలిస్తే బాగుండదు. అయినా యిక్కడి కెందుకు వచ్చింది? ఇద్దరి మధ్యా ఏవిధమైన పొత్తూలేదని విన్నాడు.

"పోలీసు లొచ్చి ఇల్లంతా సోదా చేశారు. సర్కారు సొమ్ము డాలట, రెండు లక్షలు. ఆయన సంతకం ఫోర్జరీచేసి ఎవరో తీసేశారట, ఆయన ఆస్పత్రిలో ఉండగా. అబ్బాయే తీశాడంటారు వాళ్లు... మీ ఇంట్లో పెట్టాడా?"

"మీరేనా అంటుంటా? నన్నేనా?" నాగమణి.

"నువ్వెంతకయినా తగినదానివి. మా ఆయన్ని సొంతం చేసుకున్నావు - నా బిడ్డని నాకు దూరం చేశావు. నీకు నీతీ నియమం ఉన్నాయా?"

"అన్యాయం మాటలాడకండి. నాకూ బిడ్డలాంటి వాడే అబ్బాయి."

"మొగాళ్లు వొట్టి పిచ్చిపీనుగులు గనక మీలాంటి వాళ్ల ఆటలు సాగుతున్నాయి."

"మీరే వాళ్లిద్దర్నీ దూరం చేసుకుని నన్నంటారేం? ఇంటికొచ్చింది మొదలు వేపించుకు తింటే ఏ మగాడయినా ఇంట్లో ఎలా ఉండగలడు? అబ్బాయినయినా ఒక్కరోజుని అప్యాయంగా పలకరించి ఎరుగుదురా?"

"నా కొడుక్కయినా బుద్ధి చెప్పకోకపోతే వాడూ తండ్రిలాగే తయారయేవాడు."

"ఆయనలాగ తయారయితే ఎంతో సంతోషించి ఉందును. తండ్రి రాజకీయాలు - తల్లి సాధింపులు. డబ్బుకోసం రచ్చలు. తల దిమ్మెక్కిపోయి కాస్త అప్యాయతయినా దొరుకుతుందని ఇక్కడి కొచ్చేవాడు... మోసంచేసి, ఆయనచేత సంతకం పెట్టించుకున్నారు పవర్‌పట్టా మీద. అందులో జబ్బుగా ఉన్న మనిషిచేత - ఆస్పత్రి ఖర్చుకి కూడా డబ్బు అందనివ్వలేదు..."

"ఎంతయిందో చెప్పు. అడా పైసలతో పారేస్తాను."

"డబ్బుమీద ఆ మాత్రం జాగ్రత్తే నాకుంటే ...మూడు లక్షల ఆస్తి ఆయన కోసం అమ్మేస్తానా?"

"ఉద్ధరించావు. నువ్వు డబ్బు ఇవ్వకపోతే ఆయన ఎలక్షన్లో నిలబడేవారు కాదు. మేమిట్లా వీధిన పడాల్సిన అగత్యం ఉండేది కాదు. నేను డబ్బివ్వనిది ఆయనమీద ఇష్టంకొద్దీ. . రాజకీయాల్లో పడి ఇల్లంతా గుల్లచేస్తున్నారని. పదవులు శాశ్వతం కాదని నాకు తెలుసు. పోయిన తర్వాత అడుక్కు తినాలి - ఆయనా నేనూ, అబ్బాయీ. ఆస్తి అమ్మనివ్వక పోడానికి అదీ కారణం."

"ఆయనకి రాజకీయాలే ప్రాణం. దూరం చేస్తే ఆయనకి బతికుండగానే చావు. ఆడదానికి ఇల్లూ మొగాడే సర్వస్వం. మొగాడికి ఇల్లూ, ఇల్లాలూ చాలవు. లోకం, పేరు, ప్రతిష్ఠ, ఆశయాలు - ఎన్నో ఉంటాయి. అయితే ఇల్లూ కావాలి. ఆడదాని అప్యాయతా కావాలి."

"నువ్వు నన్నయి చేశావుగా... నా బతుకు ఎందుకూ కాకుండా అయిపోయింది.... నేనెవరికీ కాకుండా అయిపోయాను.... కన్నబిడ్డకి నన్ను చూస్తే తిక్క... ఎన్నైనా చెపుతావు... నీకేం? ...శ్రీరంగనీతులు.... నాకు మిగిలిందల్లా వాడొక్కడు. పోలీసులు పట్టుకుంటారు... జైల్లో పెడతారు..." ఆమె వెక్కి వెక్కి ఏడ్చింది.

"అతను ఫోర్జరీ చేశాడని రుజువేమిటి?... నే చెపుతాను.... ఆయనే సంతకం.." అప్పుడు గుర్తుకొచ్చినట్టుంది, నేను హాల్లో ఉన్నట్టు. కంగారుగా తలుపు తెరిచింది. అప్పుడు చూసింది రావుగారి భార్య నన్ను.

"నువ్వా? ఇక్కడికి కూడా...." వెంటనే అయినింటి ఇల్లాలునని గుర్తుకొచ్చినట్టుంది. చరున దొడ్డిదారిని వెళ్లిపోయింది - పారిపోయినట్టు వెళ్లిపోయింది. నాగమణి హాల్లో కొచ్చింది. ఆ కొద్దిక్షణాల్లో ఎంతో వయసు పైబడ్డట్టు కనిపించింది. జీవం లేనట్టు చతికిలపడింది. ముక్కాలి పీటమీద. గదిలో గోడని పటంలో రావుగారి ముఖంలో చిత్రమైన చిరునవ్వు. దీపాలు ఆనందంగా వెలుగుతున్నాయి కింద.

"మూడేళ్లయింది. ఆవిడ ఈ ఇంటికొచ్చి. మళ్ళీ ఇప్పుడొచ్చింది, తప్పనిసరి అయి. పాపం అమాయకురాలు - ఆడది...."

చటుక్కుని ఆమె ముఖంలో గాంభీర్యం, తీవ్రత, గొంతులో ఆవేశం.

"అటు చూసి చెప్పండి. ఆ మహరాజు సొంతానికి ఏమన్నా ఎప్పుడన్నా చేసుకున్నాడా? ఆయన పేరు రచ్చకెక్కిస్తే మీకేం ఒలుకుతుంది? ఇంక మనిషి మీద నమ్మకం ఉంటుందా ఈ లోకంలో?..."

నేనేం సమాధానం చెపుతాను? దీర్ఘంగా నిట్టూర్పు వదిలింది.

"నేనే ఆయన సంతకం పెట్టాను. మీరేం చేసినా సిద్ధంగా ఉన్నాను" అంది. నాకు మతిపోయింది. ఆమె చెయ్యలేదని నాకు తెలుసు.

"రాసి ఇమ్మంటారా?"

"వొద్దు... ప్రభుత్వం సొమ్ము పోతే దర్యాప్తు చెయ్యడం మా విధి. వీలుగా దొరికిన వారిమీద నేరం మోపి శిక్షించడం కాదు...."

"నేరం ఒకరిమీద రుజువయితే అనవసరంగా ఇంకొకరిమీద పడదుగా."

"అందుకని చెయ్యని నేరం మీ మీద మోపుకుంటారా?" ఒక క్షణంపాటు నేను పోలీసు ఉద్యోగినన్న సంగతి మరిచిపోయాను - ఆమె గదిలోవున్న రావుగారి ఫోటోవంక చూసింది. ఆ చూపుల్లో ఎంతో తృప్తి, తహతహ, ఆవేదన, ఆనందం ఉన్నాయి.

"ఆయన దగ్గరనుంచి నేను పొందినదానికి విలువలేదు. ఆయన కోసం నేను ఏ పరిహారమైనా చెల్లిస్తాను...."

చివరికి ఆమె చెల్లించిన పరిహారం, ఇల్లు తాకట్టుపెట్టి రెండు లక్షలు ప్రభుత్వానికి కట్టి, రావుగారి కొడుకుమీద కేసు రద్దు చేయించింది.

— 'గాలివాన' నుండి.

K.V.RAO.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this article every month Telugu Jyothi publishes 20 questions on an interesting subject and publishes answers elsewhere in this issue.
This month's subject is tea. Tea is made from the young leaves and leaf buds of the tea plant, a species of evergreen plant, Camellia sinesis. The plant has long pointed leaves, small sweet-smelling white flowers, which yield 3 seeds, which can be planted for getting new plants. Tea plants grow best in acid soils of pH 5.8 to 5.4 and yield good after after first year till about 40 years. The aroma of tea in air gives a sort of great pleasure to the tealovers !

1. Which country is the leading tea producer of the world ?
2. Which country is the leading tea exporter in the world ?
3. How was tea discovered and when ?
4. Which is the birth place of Indian tea ?
5. What part of India grow tea ?
6. Does USA produce tea ?
7. What are the factors which favour increased tea production ?
8. How many types of tea plants are there in the world ?
9. How many types of tea-leaf preparations are there in the world ?
10. How are the tea leaves plucked ?
11. Is tea plant effected by pests ?
12. Is tea leaf used as a vegetable ?
13. How did tea bags come into use and who used it first ?
14. Is there any instant tea like instant coffee ?
15. How much caffiene is there in tea?
16. Who are the best consumers of tea ?
17. Does tea contain (a) B complex vitamins ?, (b) acid or alkali ? (c) any energy calories, like fruit juices?
18. How long can the manufactured tea be stored ?
19. What are Tea Boards and what do they do ?
20. Would you like to be a tea-taster ?

Answers on page no.....39......

BANK OF BARODA

**We bring you 78 years of service.**
**Dedication and Experience...**
**...We bring you our image —**

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Services:
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

Member FDIC

# రాక్షస ముద్ర

— డి. సుజాతాదేవి, VIJAYAWADA

చల్లటి రాత్రి. వరండా మెట్లెక్కి ఓరగా ఉన్న కిటికీ సందులోంచి తొంగి చూస్తున్న వెన్నెల గిరిజా శంకర్‌ల మీద అలవోకగా పరచుకొంది.

మెత్తటి స్వరాన మత్తుగా ఏదేదో చెబుతున్న శంకర్ తలుపు నెమ్మదిగా తెరచుకోవడంతో చికాగ్గా తల తిప్పాడు. గిరిజ కంగారుగా భుజాల మీదికి పమిట లాక్కుని చటుక్కున మంచం దిగింది.

'మంచినీళ్ళు' కళ్ళు నులుముకుంటూ అంది ఏడేళ్ళ పాప.

"మంచినీళ్ళయితే తాగరాదూ వెళ్ళి" కరుగ్గా అంటున్న తండ్రిని బిత్తరపోయి చూస్తూ వెనక్కు తిరిగింది పాప.

"వాళ్ళకు మంచినీళ్ళు పెట్టాలని తెలీదా!" విసుక్కున్నాడు శంకరం.

"ఏదీ యింకా మన భోజనాలు కూడ కాలేదుగా, కాస్త ముఖం కడుక్కు రండి వడ్డించేస్తా" అంటూ పమిట భుజాల నిండా కప్పుకుని గది బయటికొచ్చింది గిరిజ. అక్కడే నిలబడిన పాప చెయ్యి పట్టుకుని వంటగదిలోకెళ్ళింది.

వంటగదిలో టేబులు దగ్గర కూర్చుని ఏదో సినిమా పత్రిక తిరగేస్తున్నాడు సుధాకర్.

"ఎంత సేపయిందిరా వచ్చి? పిలవలేదేం?" ఆశ్చర్యంగా చూస్తూ అడిగింది.

"పిలవలే" అని తల్లివేపోసారి చూసి మళ్ళీ పుస్తకంలో తలదూర్చాడు సుధాకర్.

పాపకు మంచినీళ్ళు యిస్తూ యథాలాపంగా పుస్తకంలోకి చూసింది గిరిజ.

ప్రపంచంలో అన్నింటినీ మించిన ఆనందం "ఆడా-మగ" కలయికలోనే వుందని ఓ ప్రసిద్ధ హిందీతార ఒళ్ళు విరుచుకుని నిలబడి చెబుతోంది.

"లే-లేచి కాళ్ళు కడుక్కురా" అని స్టౌ అంటించి, చారు వెచ్చబెట్టింది. సుధాకర్ తనను పిలవకుండా అలా కూర్చోవడం గిరిజ కొంచెం బాధగా అనిపించింది. వాడు ఆకలితో అలా కూర్చుంటే తామిద్దరూ... ఒకసారెప్పుడో శంకర్ చెప్పాడు— తామిద్దరూ గదిలో వుండగా తలుపులు పగలగొట్టవద్దని. అందుకే వాడలా... పిచ్చి పుస్తకాలు చూస్తూ కూర్చున్నాడు. ఆయనకెన్నోసార్లు చెప్పింది. 'అలాంటి పుస్తకాలన్నీ తెస్తే ఆ బొమ్మలు అవే చూస్తూ కూర్చుంటారు, పిల్లల చదువు పాడవుతుందని' అలా ఒప్పుకోరు.

"ఇంట్లో చూడకుండా చేస్తే బైట లేవా? వాటిని దాచిపెట్టీ, అందకుండా చేసీ, అందులోలేని ఆకర్షణ పెంచడమెందుకు? ఒకసారి బొమ్మలు చూసి అవతల పారేస్తే దాని విషయం మర్చిపోతారు. కాసేపట్లో చదువేం మునిగిపోదు" అంటారు.

అతని మాటలతో పూర్తిగా ఏకీభవించలేకపోయినా వాదించలేక వూరుకొంది గిరిజ.

గిరిజ వడియాలు వేయించి కంచాలు పెడుతుండగా ముఖం తుడుచుకుంటూ వచ్చిన శంకర్ "మనకా గదిలోకి తెచ్చేయ్" అంటూ వెళ్ళిపోయాడు.

గిరిజ సుధకు ఒక్కడికీ వడ్డిస్తూ అక్కడే కూర్చుంది. "గిరీ! అన్నం పెట్టు" శంకర్ కేకలు పెట్టడంతో అన్నం పెట్టుకుని తీసుకెళ్ళింది గిరిజ.

గిరిజా శంకర్‌లకు తొమ్మిదవ తరగతి చదువుతున్న సుధాకర్, మూడవ తరగతిలో వున్న పాప, మధ్యవాడు రవి ఆరవ తరగతిలో వున్నాడు.

శంకర్ నోట్లో ముద్ద పెడుతున్న గిరిజ సుధా రావడం చూసి చేయి లాక్కోబోయింది. కాని శంకర్ గట్టిగా కొరకడంతో 'అబ్బా' అని వుండిపోయింది.

"వడియాలు మర్చిపోయావమ్మా" అని వడియాల ప్లేటక్కడ పెట్టి వెనక్కు తిరిగాడు సుధాకర్.

"ఏం సినిమా చూశావురా?" అన్నాడు శంకర్.

"అడదంటే అలుసా?"

"అలుసా?... కాదు" అని పకపక నవ్వాడు శంకర్.

"ఛీ... అవేం సినిమాలండీ" అని ముఖం చిట్లించుకుంది గిరిజ. సుధాకర్ వెళ్ళిపోయాడు.

అర్ధరాత్రి దాటింది. సుధాకర్ అటూ ఇటూ పొర్లుతూనే వున్నాడు. సినిమా పత్రికలో ప్రముఖ తార వ్రాసిన నల్లత్రి ప్రేమ సూత్రాలు వాడికి కంఠతా వచ్చేశాయ్. సినిమాలో భయంకరంగా అమ్మాయి కేకలు. ఎందుకంత భయం? ఏమవుతుంది? క్రూరంగా నవ్వుతూ వంటిమీద బట్టల్లాగుతూ ఏమిటో ఆ ఆనందం? అమ్మా-నాన్న నిద్రపోయారా? అనే అనుమానం వచ్చింది. చటుక్కున మంచంమీద నుంచి రెండడుగులు వేసినవాడు మళ్ళా వెనక్కొచ్చి పడుకుండిపోయాడు.

*

సంక్రాంతి దగ్గర పడుతోంది. చలిలోనే ఓపిగ్గా ముగ్గు వేస్తోంది లక్ష్మి. ముగ్గువేశాక, పసుపూ పూలూ వేయడానికి హేమ ఎదురుచూస్తోంది.

పిల్లల కేకలకు ఉలికిపాటుగా లేచాడు, రాధాకృష్ణ. 'నేనంటే నేనని' వాదులాడుకుంటున్నారు సుధీర్, హేమ.

"ఏమిటి? ఏమిట్రా అది. ప్రొద్దున్నే గోల..." కొంచెం విసుగ్గా అన్నాడు రాధాకృష్ణ.

"రోజూ తనే ముగ్గుల్లో వేయాలట పువ్వులు. ఇవాళ నే వేస్తానంటే యివ్వడంలేదు" ఉక్రోషంగా అక్కవైపు చూస్తూ అన్నాడు బాబు. పాప బంతిపూల రేకలు పోసిన పళ్ళెం చేత్తో పట్టుకుని నిలబడింది.

"వాడిప్పుడే లేచాడు నాన్నగారూ! పాచి ముఖంతో ముగ్గుల్లో పూలు వెయ్యకూడదు" అంటోంది పాప.

"సరే నీక్కూడా అంటించిందీ మీ అమ్మ. ఏం ఫరవాలేదుగాని-ఇవాళ బాబును వెయ్యనీయమ్మా" అన్నాడు రాధాకృష్ణ. హేమ అయిష్టంగా చూస్తుండగానే లక్ష్మి వచ్చింది.

"మీరు మరీను. వాడికెందుకండీ అవన్నీ-ఆడపిల్లల సరదాలు".

"పిల్లలంటే పిల్లలే, సరదాలు వాళ్ళకుండకపోతే మనకుంటాయా?"

"మనం చెప్పకుండా వాళ్ళకు మంచీ... చెడూ ఎలా తెలుస్తాయండీ" ముఖం చిట్లిస్తూ అంది లక్ష్మి.

"అవే తెలుస్తాయి. చిన్నప్పుడు నేనూ మా అక్కతో అచ్చనగాయలాడేవాణ్ణి. గొబ్బెమలు పెట్టేవాణ్ని. ఇప్పుడు చెయ్యమంటే చేస్తానా?"

"సర్లే పొద్దున్నే మీతో వాదనేంటి? అవతల బోలెడు పని పెట్టుకొని..." విసవిసా వెళ్ళిపోయింది లక్ష్మి.

తల్లి పెట్టిన విష్ణుచక్రం ముగ్గులో పసుపూ, పూలు వేసి వచ్చింది హేమ.

రాధాకృష్ణ స్నానం చేసి వచ్చేసరికి అందరికి టిఫిన్ సిద్ధం చేసింది లక్ష్మి.

"ఇవాళ సినిమా కెళ్దాం నాన్నగారూ..." అంది హేమ.

"ఇవాళ సాయంత్రం పార్టీ ఉందమ్మా. రేపాదివారమే కదా! వెళ్దాంలే" అన్నాడు రాధాకృష్ణ.

"వాళ్ళు సీతారామకళ్యాణం నూన్‌షోకి వెళ్దామంటున్నారు" అంది లక్ష్మి.

"వాళ్ళను వెళ్ళనీ" అన్నాడు రాధాకృష్ణ.

"వాళ్ళొక్కళ్ళూ వెళ్ళడ మెందుకు? ఇవాళ మీ కాఫీసు లేదుగా" అంది లక్ష్మి.

"నాకొంచెం పని వుంది."

"అయితే నేను తీసికెళ్తాలే" అంది లక్ష్మి.

రాధాకృష్ణ ఏదో అనబోతుంటే—

"మీరనేదేమిటో నాకు తెలుసుగానీ, ముందు టిఫిన్ చెయ్యండి. ఖచ్చితంగా పదకొండు గంటలకే షో బిగిన్" అంది లక్ష్మి నవ్వుతూ.

"సాయంత్రం బెనర్జీగారింట్లో హౌస్ వార్మింగ్ పార్టీ వుంది లక్ష్మి మనిద్దరం వెళ్దాం" అన్నాడు రాధాకృష్ణ మాట మారుస్తూ.

అప్పుడే వచ్చి కుర్చీ లాక్కుని కూర్చున్నారు రామారావుగారు.

"ఇవాళింతాలస్యంగా లేచావేం నాన్నా?" అడిగాడు రాధాకృష్ణ.

"రాత్రి ఆయాసం ఎక్కువగా వుంటే మూడు నిద్రమాత్ర లేసుకున్నా. పొద్దున మరీ మగతగా వుంటే పడుకునే వుండిపోయా" అన్నాడాయన.

"అట్లా అలవాటు చేసుకోకండి. అదంత మంచిది కాదు" అంది లక్ష్మి.

ఏవో కబుర్లు చెప్పుకుంటూ ఫలహారం చేశారు.

*

సాయంత్రం నాలుగైంది.

సెలవురోజని హేమని తీరిగ్గా ముస్తాబు చేసింది లక్ష్మి.

"సినిమా ఎలా వుంది హేమా?" అనడిగాడు రాధాకృష్ణ.

"చాలా బావుంది నాన్నగారూ" అంది హేమ.

"రావణబ్రహ్మ అంత లావుండీ... శివధనుస్సు ఎత్తలేక వెల్లకిలా పడతాడు నాన్నగారూ. అప్పుడు రాముడు ధనుస్సు ఎత్తి విరిచేస్తాడు" హుషారుగా చెప్పాడు బాబు.

"అదెప్పటిదో పాతవిల్లు కదా, రాముడెత్తేసరికి పుటుక్కున విరిగిపోయివుంటుంది" అన్నాడు రాధాకృష్ణ.

"చాల్లే ఊరుకోండి" కసిరింది లక్ష్మి.

"అమ్మా పాపం ఆ వేదవతి అలా కాలిపోయిందేమిటీ?" అంది హేమ.

"అవునమ్మా రావణాసురుడు 'దురుద్దేశంతో తనను తాకాడు కదమ్మా. అందుకని ఆమె ప్రాణత్యాగం చేసింది".

"అవును. పోయిన్నెల మనం చూసిన సినిమాలో కూడ అంతేకదూ నాన్నగారూ. ఆ అమ్మాయి ఉరేసుకు చచ్చిపోతుంది. కాని రావణాసురుడు కొంచెం మంచివాడనుకుంటా ... ఆ సినిమాలో విలన్లా వెంటబడి పట్టుకోలేదు" అన్నాడు బాబు.

"అందుకే వచ్చిన ప్రతి వెధవ సినిమాకు పిల్లల్ని తీసికెళ్ళకూడదనేది" భర్త వంక ఉరిమిచూస్తూ అంది లక్ష్మి.

" ఆ రాక్షసుడు తల వెంట్రుక ముట్టుకున్నంత మాత్రాన ఆవిడ చచ్చిపోయింది " ఇంకా ఆ విషయమే ఆలోచిస్తున్నట్లు ఎటోచూస్తూ అంది హేమ.

"అవునమ్మా చెడు తలంపుతో పరాయివాడు తలవెంట్రుక తాకినా తను అపవిత్రమైపోయినట్లే అనుకుందావిడ ".

తన్మయంగా చెప్పుకుపోతున్న లక్ష్మిని రాధాకృష్ణ " ఇక చాల్లే ఆపు " అనడంతో ఆగిపోయింది.

ఎప్పుడూ ఈ విషయంలో ఇద్దరికీ వాదమే.

" పిల్లలకు కాస్త సొంతంగా ఆలోచించడం నేర్పాలోయ్. నీ నమ్మకాలు, ఛాదస్తాలు వాళ్ళ నెత్తిన రుద్దకు " అంటాడు రాధాకృష్ణ.

" వాళ్ళదేముందీ, మైనపుముద్దల్లాంటి వాళ్ళు. ఈ వయసులోనే వాళ్ళను సరైన తీరులో మలచాలి. అలా గాలికి వదిలేస్తే నానాటికి వెర్రితలలేస్తున్న నాగరికతా ప్రపంచంలో వెనక్కో, ముందుకో తెలీని వేగంతో మారుతున్న వ్యవస్థలో, ఎటు కొట్టుకుపోతారో చెప్పలేం. కనుక మనం మన జీవితాన్ని ఒక వంతు మన స్వాంతానికి, మూడొంతులు వాళ్ళ కోసం జీవించాలి " అంటుంది లక్ష్మి.

" అప్పుడు వాళ్ళు మనుషులుగా కాక నీ నీడలుగా తయారౌతారు. మారుతున్న కాలంలో మంచిచెడుల విలువలు కూడా తారుమారౌతున్నై. వాటి విలువలను వాళ్ళ అనుభవాలతో తెలుసుకోనీ " అంటాడు రాధాకృష్ణ.

ఈ వివాదం ఏ చిన్న విషయం దగ్గరైనా వచ్చి ఎంత దూరమైనా వెళ్తుంది. మధ్య మధ్య రామారావుగారు కూడ కల్పించుకొని తన పిల్లలు పెరిగినప్పటికీ ఇప్పటికీ స్థూలంగా వచ్చిన మార్పులు అంటే విద్యా విధానంలోనూ, గురుశిష్య సంబంధాల్లోను, పిల్లల వైఖరిలోనూ వచ్చిన మార్పులు చెపుతారు. ఆ మార్పులు మూలంగా తీసుకుంటే వాటి ననుసరించి వచ్చిన అనేకానేక పరిణామాలను గురించి రాధాకృష్ణ వివరిస్తాడు.

" అమ్మో...ఈ పద్మవ్యూహంలోకెళ్ళి నెగ్గుకొచ్చే శక్తి నా పిల్లలకెలా ఇవ్వగలను. ఇంకేం చెయ్యాలి ? " అని ఆలోచనలో పడుతుంది లక్ష్మి.

లక్ష్మి ఆలోచిస్తూనే మామగారితోపాటే పిల్లలక్కూడ రొట్టెలు తయారుచేసి పార్టీకి తయారైంది. రాధాకృష్ణ పిల్లలకేదో ఇంగ్లీషు కథ చదివి చెపుతున్నాడు.

అంతలో గిరిజా, శంకర్ చిన్నపిల్లలిద్దర్నీ తీసుకుని వచ్చారు. వీళ్ళు పార్టీ కెళ్తున్నట్లు తెలిసి కూర్చోకుండానే వెళ్ళిపోయారు. ఉపనిషద్వాణి ఉపన్యాసాలేవో వున్నాయని రామారావుగారూ వెళ్ళారు.

తాతయ్య వచ్చేంతవరకూ తలుపులేసుకొని జాగ్రత్తగా వుండమని పదే పదే పిల్లలకు చెప్పి బయల్దేరింది లక్ష్మి.

" నువ్వు మరీ పాతివ్రత్యం గురించి, ప్రాణ త్యాగాల గురించి దాన్ని ఊదరగొట్టి చంపుతున్నావు " దారిలో అన్నాడు రాధాకృష్ణ.

" మన పురాణాలు, సంప్రదాయాలు పిల్లలకు చెప్పుకోకపోతే ఎలా ? అదేం తప్పుకాదు ! "

" రేపు అది కో-ఎడ్యుకేషన్ కెళ్తుంది. ఏ కుర్రాడన్నా చేయి పట్టుకుని " ఐ లవ్ యూ " అన్నాడే అనుకో. అంత మాత్రానికే ఏదో ఉపద్రవం జరిగిందని......"

" ఛీ !...ఏం మాటలండీ అవి...మీ కలాంటి అనుమానముంటే అసలు దాన్ని కో ఎడ్యుకేషన్లో చదివించొద్దు " కోపంగా అంది లక్ష్మి.

" పిచ్చి లక్ష్మీ ! అసలు కాలేజీ చదువే వద్దన్నావు కాదు. దానికిప్పుడు పదకొండేళ్ళు. వాళ్ళని ఎదగనీ, వాళ్ళ ఆలోచనల్నొక పరిధిలో బిగించాలని ఎందుకు చూస్తావు ? రాను రాను వాళ్ళు నీతో గడిపే సమయంకన్నా బయట గడిపే సమయమే ఎక్కువౌతుంది. బైట కనబడే ఆకర్షణలకూ, వేగానికీ మనం పోటీగా నిలబడలేం. "

" అంటే ఆ ప్రభావంలో వాళ్ళేం చేసినా మనం చూస్తూ వుండాల్సిందేనా ? "

"అనుభవాలే పాఠాలు లక్ష్మీ. మనం చెప్పే మాటలకన్నా మన నడవడిక వాళ్ళనొక స్టేజీలో...ఆలోచింపజేస్తుంది. "

" ఏమిటో ! మీ ఫిలాసఫీ నాకర్థం కాదు " అని తల వంచుకుని ఏదో ఆలోచిస్తూ నడుస్తున్న లక్ష్మిని చూసి జాలిపడ్డాడు రాధాకృష్ణ.

ఇప్పుడు హేమకు పదకొండేళ్ళు బాబుకు తొమ్మిది. కాని పదకొండు నెలలప్పటినుంచే...లక్ష్మి తాపత్రయం మొదలు. లక్ష్మి డిటెక్టివ్ నవల్స్ విపరీతంగా చదివేది. ఒకరోజు పాపను చదవొద్దని రెండు మూడుసార్లు కేకలేయడం విన్న రాధాకృష్ణ—

"అవి చదవకూడదు, పెద్ద పుస్తకాలు అంటే నువ్వెందుకు చదువుతున్నావు ? అనే ప్రశ్న ఈవేళ కాకపోతే రేపైనా వస్తుంది. వాళ్ళను వద్దని నువ్వు మాత్రమే చదువుతుంటే అందులో ఏముంది ? అనే ఆకర్షణ సహజంగా వుంటుంది " అన్నాడు.

అంతే. మళ్ళీ ఆ పుస్తకాల ముఖం చూడలేదు లక్ష్మి. ఇదొక ఉదాహరణ మాత్రమే.

పిల్లలు పెరుగుతున్న కొలదీ...తన అలవాట్లలో సాంసారిక జీవితంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చింది లక్ష్మి. మరీ మూర్ఖంగా అనిపించినపుడు మాత్రం నచ్చచెబుతాడు రాధాకృష్ణ.

వాళ్ళు ఇంటికి తిరిగొచ్చేసరికి పదకొండయింది. రామారావుగారు తలుపు తీశారు.

" పిల్లలు భోంచేశారా ? " అనడిగింది లక్ష్మి.

" ఆ...హేమ నేన్రాకముందే పడుకొంది. బాబు మీ కోసం రెండు మూడుసార్లడిగి ఆ కుర్చీలోనే నిద్రపోతుంటే ఇలా పడుకోబెట్టాను " అన్నారు రామారావుగారు.

బాబుని భుజంమీద వేసుకొని గదిలోకి తీసుకెళ్ళింది. హేమ గాఢంగా నిద్రపోతోంది. బాబుని పడుకోబెట్టి ఓ క్షణం ఇద్దరివంకా మురిపెంగా చూసి తలుపు దగ్గరగావేసి వెళ్ళిపోయింది.

చాలసేపటివరకూ బెనర్జీగారి కుటుంబం గురించి, కొత్త యింటి గురించీ పార్టీ కొచ్చిన స్నేహితుల గురించీ మాట్లాడుకున్నారు. వున్నట్టుండి ఏదో ఆలోచనలోపడ్డ లక్ష్మి భుజం తడుతూ..."ఏమిటి, నిద్రొస్తోందా అప్పుడే" చిలిపిగా అడిగాడు రాధాకృష్ణ.

"అహ...లేదులే..." అని అతనివేపు తిరిగి "ఏమండీ...హేమ అత్తవారింటికెళ్తే ఎట్లాగండీ మనముండేది" అంది లక్ష్మి.

'అబ్బబ్బా ఏమిటి లక్ష్మి. పాప రేపే వెళ్తున్నట్టు — ఇంతకూ సంక్రాంతికి మనం మా తమ్ముడింటికి వెళ్దామా ? వాళ్ళనే రమ్మని రాద్దామా ? "

లక్ష్మి సంభాషణ పిల్లల మీది కొచ్చినప్పుడల్లా మాట మార్చి మరొకటి చెబుతుంటాడు రాధాకృష్ణ.

రాధాకృష్ణ పిల్లలంటే ప్రేమగానూ, బాధ్యతగానూ వుంటాడు. కాని అతని కూడా విసుగు పుట్టేంత ఎక్కువ మాట్లాడుతుంది లక్ష్మి.

" వాళ్ళనే రమ్మందాం. వాళ్ళైతే చంటాడొక్కడ్నీ తీసుకొచ్చేస్తారు. మనమూ, పిల్లలూ, మామగారూ, ఆయన మందులు..."

"అవునవును నువ్వూ, ముస్తగొట్టం" ఎగతాళిగా అన్నాడు రాధాకృష్ణ.

మామగారు పిలుస్తున్నారని దిగ్గున లేచి వెళ్ళి తలుపు తీసింది లక్ష్మి.

ఈవేళప్పుడెందుకు పిలిచాడా అని రాధాకృష్ణ లేచి వెళ్ళాడు.

" నా నిద్రమాత్రలసీసా కనిపించడం లేదమ్మా ! ఎంతసేపటికీ నిద్ర రావడంలేదు. ఆయాస మెక్కువౌతోంది ".

" ఏమౌతుంది నే చూస్తానుండండి " అని ఆయన మందులన్నీ చూసింది.

" పిల్లల గదిలో చూడు " అన్నాడు రాధాకృష్ణ.

" పిల్లల గదిలో యెందుకుంటుందీ ? " అంటూనే వెళ్ళారిద్దరూ.

" హేమ అలా పడుకుందేమిటీ ? " అని దగ్గరకెళ్ళి సరిగా పడుకోబెట్టాడు రాధాకృష్ణ.

హేమ ముఖం అదోలా వుంది. శ్వాస పీల్చుకోడం కూడ స్వాభావికంగా లేదు. ఒక్క క్షణం ఏదో ఆలోచనతో నిలువెల్లా కంపించిపోయాడు రాధాకృష్ణ.

ఒక్క క్షణం ఏదో ఆలోచించి గది నాలుగుమూలలా చూసి పరుపు పైకెత్తి చూశాడు. ఖాళీ నిద్రమాత్రల సీసా.

" హేమా...హేమా "

" ఏమిటండీ అంత కంగారు ? " అంది డ్రాయరు తీసి చూస్తున్న లక్ష్మి.

" లక్ష్మీ హేమను హాస్పిటల్‌కు తీసుకెళ్ళాలి రా..." అంటూ అవతలి గదిలోకి పరుగెత్తాడు రాధాకృష్ణ.

హాస్పిటల్ బెంచీమీద లక్ష్మి అచేతనంగా కూర్చుండిపోయింది. పాపను డాక్టర్ల కప్పచెప్పి బాబువల్ల జరిగింది తెలుసుకున్నాడు రాధాకృష్ణ.

*

వాళ్ళు వెళ్ళిన కాసేపటికే సుధాకర్ వచ్చాడు, 'వాళ్ళమ్మా వాళ్ళు ఉన్నారా ?' అని. అప్పటికి రామారావుగారు కూడా వెళ్ళిపోయారు. ముగ్గురూ కాసేపు క్యారమ్స్ ఆడుకున్నారు. బాబుకు డబ్బులిచ్చి దూరంగా వున్న బేకరీలో మూడు కేకులు తెమ్మని పంపించాడు.

బాబు తిరిగి వచ్చేసరికి హేమ అరుపులు వినిపిస్తున్నాయి. " తలుపులు కొడితే తియ్యలేదు. పాలమనిషి డబ్బులకోసం వచ్చింది. అపుడే తలుపుతీసి పరుగెత్తికెళ్ళిపోయాడు. "

లక్ష్మి రూపం చూసి బాబు నెక్కువగా మాట్లాడనివ్వలేదు రాధాకృష్ణ. కాని సుధాకర్ హేమని ముద్దుపెట్టుకోడానికి ప్రయత్నించినట్లు, హేమ అరచి గోలచేసినట్లు, ఈలోపు పాలమనిషి రాకతో సుధాకర్ పారిపోయినట్లు అర్థమయింది రాధాకృష్ణకు.

" మీరు పోలీసు రిపోర్టివ్వండి, ముందు. వేలెడు లేదు వాడికిలాంటి బుద్ధులా " అని ఆవేశపడిపోయి " ఇంతకూ...ఇంతకూ...హేమ...హేమ" అని బావురుమంది లక్ష్మి.

రాధాకృష్ణ ఆలోచనలో పడ్డాడు. అతని కళ్ళు సుధాకర్‌ను దాటి ఇంకా దూరంగా చూస్తున్నాయి. వాళ్ళ మనసుల మీద రాక్షసముద్రలు పడడానికి కారణాలు వెతుకుతున్నై. ఎలా పెంచాలి ? ఎలా రక్షించాలి ? ఏమని బోధించాలి ? ఆ మూడు ప్రశ్నలూ హేమ ఆరోగ్యంకన్నా ఎక్కువ వేధిస్తున్నాయి.

( 12 2 1082 ఆంధ్రజ్యోతి వారపత్రికలో ప్రచురితం )

# WHY GO TO INDIA

## WHEN YOU HAVE THE BEST TEACHERS TO TEACH BHARATANATYAM, KUCHIPUDI AND OTHER CLASSICAL STYLES



*CLASSES CONDUCTED BY*

**SUDARKODI PADMA RAMANATHAN & RAJA RAJESWARI**

*THE UNIQUE MOTHER AND DAUGHTER TEAM*

(DIRECTORS - PADMALAYA DANCE CENTER, MADRAS)

**CLASSES AT:**



**STATEN ISLAND**
**BROOKLYN**
**JAMAICA ESTATES**
**&**
**NEW JERSEY**

**FOR FURTHER INFORMATION:**

**PLEASE CONTACT:**
**(718) 494-0119**
**(201) 464-4159 (N.J.)**

# మేఘసందేశం ....

భావరాజు పరబ్రహ్మమూర్తి
PARSIPPANY, N.J.

"పెద్దన్నయ్య, ఐ లవ్ యు" జీవితంలో ఎప్పుడు అంత "సెంటిమెంట్" తో అనని మాటలు ఆఖరి మాటలు అవుతాయని అనుకోలేదు. తరువాత రెండు రోజులు "కోమా"లో ఉన్నాడు. ఆ ఆదివారం ప్రొద్దున్న హాస్పిటల్ లో కూర్చుని, ఏమీ చేయలేక ఆ ఘడియ కోసం నిరీక్షిస్తున్నామా అనిపించింది. ఒక్కసారిగా నిశ్శబ్దం అయిపోయింది. నెమ్మదిగా వినిపిస్తున్న ఊపిరి శబ్దం ఆగిపోయింది. డాక్టరు వచ్చి, చూసి నిశ్చలంగా "సారీ" అని వెళ్ళిపోయాడు. ముప్పయి ఏడు సంవత్సరాల వయస్సులో సూరి జీవితం పూర్తి అయింది. భార్య, చిన్నపిల్లలు ఏడుస్తోంటే, అన్నగా వెంటనే చేయవలసిన పనుల గురించి ఆలోచిస్తున్న నాకు కన్నీళ్ళు రాలేదు.

ఆ ఆలోచనలు తొమ్మిది నెలల వెనక్కు వెళ్ళాయి.... సూరికి వచ్చిన తీవ్రమైన నడుము నొప్పి నెలరోజులు తగ్గలేదు. కడుపులో బాగుండక చేయించుకున్న పరీక్షల వలన కడుపులోని LYMPH GLANDS పెరిగాయని తెలిసింది. తరువాత అది CANCER అని, అది BONE MARROW దాకా వెళ్ళిందని అన్నారు. ఇది LYMPHOMA-ADVANCED STAGE అని నిశ్చయించి, వెంటనే ఇవ్వవలసిన "కేమోథెరపీ" ప్రారంభించారు. ఈ చికిత్స పొందే వాళ్ళకి వేరే "విషం" ఇవ్వక్కర్లేదట. ఈ పరీక్షలు, ఫలితాలు, చికిత్స ప్రారంభించడం ... అన్నీ వారం రోజులలో అయిన సంఘటనలు. ఎందుకు, ఎల్లాగ, మన కుటుంబంలో ఎవరికీ రాలేదే అనే ప్రశ్నలు, బాధ, భయం, కోపం, అన్నీ ఒక్కసారి వచ్చాయి మాకు. బంధువులు, మిత్రులు ధైర్యం చెప్పారు. SUCCESS STORIES వినిపించారు. అనేక సలహాలు ఇచ్చారు. ఆరు నెలల తరువాత మందుల బాధ ఎల్లాగున్నా అసలు వ్యాధి బాగా తగ్గిందన్నారు డాక్టర్లు. సూరి పనిలోకి వెళ్ళడం, ఇంటి పనులు చెయ్యడం మొదలుపెట్టాడు. ఇది కూడా ఒక SUCCESS STORY అని సంబరపడ్డాం.

కానీ, దైవ సంకల్పం, దురదృష్టం, మందుల మహిమ ... ఏ కారణం అయితేనేం — కథ అడ్డం తిరిగింది. ఒక రోజు ప్రొద్దున్న కళ్ళకి DOUBLE VISION వచ్చింది. వ్యాధి CENTRAL NERVOUS SYSTEM లోకి ప్రవేశించిందన్నారు. ఒకరోజు కూర్చున్న కుర్చీలోంచి లేవలేకపోయాడు. దానికి కారణం SPINE మీదున్న RAPIDLY GROWING TUMOR అన్నారు. RADIATION THERAPY ప్రారంభించారు వెంటనే.

BOSTON లో ప్రపంచంలో పేరున్న డాక్టర్లు ఆలోచించి ఇది బ్రహ్మాస్త్రం అని HIGH DOSE CHEMOTHERAPY ఇచ్చారు. దీని తరువాత BONE MARROW TRANSPLANT చేయవచ్చని ఆశించారు. 50% RECOVERY CHANCE ఉందన్నారు. కానీయా మాటు CANCER CELLS నెగ్గాయి. మందులు పనిచెయ్యలేదు. డాక్టర్లకు ఏం చెయ్యాలో తెలియలేదు. సూరి డాక్టర్ల మీద జాలిపడ్డాడు ఆ రోజుల్లో.

FAMILY DOCTOR తన ధర్మం ప్రకారం ఒక సలహా ఇచ్చాడు — నీకు ఒక నెల కన్నా జీవితం లేదు. ఈ మందులతో బాధ పడతావా, లేక అన్నీ మానేసి ఇంట్లో కుటుంబంతో గడుపుతావా అని. ఈ విషయం విన్నాక మా అందరకూ కోపం వచ్చింది. "I WILL FIGHT" అన్నాడు సూరి.

ఇంక రెండు వారాలుందనగా కూడా, తన భవిష్యత్తు, ఆఫీసుకి దగ్గరగా ఇల్లు మారడం మొదలైన విషయాలను అంతులేని OPTIMISM తో మాట్లాడేవాడు. ఒకప్రక్క IMMUNITY తగ్గిపోయి, తరచు జ్వరం వస్తోంది. ఒంట్లో రకరకాల నొప్పులు. మందులవలన నోటికి రుచి పోయింది. ANTIBIOTICS, PAIN KILLERS ఆపకుండా ఇస్తూనే వున్నారు.

చివరి వారంలో INFECTIONS మెదడులో ప్రవేశించాయి. మాట, చూపు సరిగ్గా లేవు. UNIVERSITY FIRST, PH.D తెచ్చుకున్న మెదడు గజిబిజిగా అయిపోయింది. FLASH BACKS లో సూరి ఏనాడో జరిగిన విషయాలు మాట్లాడుతున్నాడు. రెండేళ్ళ క్రితం పోయిన అమ్మని గుర్తు తెచ్చుకుని కన్నీళ్ళు తెచ్చుకున్నాడు.

రోజూ నర్సులు అలవాటు ప్రకారం వచ్చి చేసే పనులతో సూరి హాస్పిటల్ లో తరచూ వింటూండే CASSETTE పెట్టడం, వాళ్ళకి భాష, పాట అర్థం కాకపోయినా. సూరిలో చలనం, ఊపిరి ఆగిపోయిన చివరి ఘడియలో నర్సు వచ్చి ఆపేసేదాకా ఆ CASSETTE లోంచి పాట వస్తూనే వుంది. ఎవరితోనూ తన బాధలు చెప్పలేదు. కన్నీళ్ళు పెట్టుకోలేదు. తనను చూడ్డానికి వచ్చిన వాళ్ళు ఈ పాట వింటున్నారుగా. ఇంక నేను చెప్పవలసిందేముందని తాబోలు! ఇదే ఆ పాట:

"ఆకాశ దేశాన, ఆషాఢ మాసాన మెరిసేటి ఓ మేఘమాలా
విరహమో, దాహమో, విడలేని మోహమో
వినిపించు నా చెలికి మేఘసందేశం.. మేఘసందేశం.

- - - - - - - - - - - - - - - - - -

రాలు పూల తేనియకై, రాలి పూల తుమ్మెదనై
ఈ నిషీధి నీడలలో, నివురు లాగ మిగిలానని
శిథిల జీవినైనానని
తొలకరి మెరుపుల లేఖలతో
రుధిర బాష్ప జలధారలతో
విన్నవించు నా చెలికి
మనోవేదనా.... మరణయాతనా....."

(ఈ పాట "మేఘ సందేశం" లోనిది. ఈ సంఘటన జరిగి ఒక సంవత్సరం అయిందని ఈ రచన వ్రాశాను. అప్పుడు తొమ్మిది నెలలలో జరిగిన అనుభవాలు ఒక నవలగానే వ్రాయవచ్చు .......... భావరాజు")

---

వేదన నీడలాగ వేధిస్తుంది
గతకాలపు జ్ఞాపకాలను వృద్ధి చేస్తుంది
కానీ వాటినే
ఈ చేతనా చేతన ప్రపంచ భవితవ్యానికి పునాదులనుకుంటే
ఎంతో కాలం వుండదు ఆ వేదన

— కిడాంబి రఘునాథ్.

---

బమ్మెర పోతన సహజకవితకు సినారె వ్యాఖ్య

ఒకసూర్యుండు సమస్తజీవులకుఁ దా
నొక్కొక్కఁడై తోఁచు పో
లిక నేదేవుఁడు సర్వకాలము మహా
లీలన్ నిజోత్పన్నజ
న్యకదంబంబుల హృత్సరోరుహములన్
నానావిధానూనరూ
పకుఁడై యొప్పుచునుండు నట్టి హరి నేఁ
బ్రార్థింతు శుద్ధుండనై.

"మందార మకరందముల" నుండి యువభారతి ప్రచురణ.

సూర్యుడొక్కడు; జీవులు పెక్కురు. ఆ ఒక్కసూర్యుడే ప్రతిజీవికి ఒక్కొక్కడుగా కనిపిస్తాడు. భగవంతుడొక్కడే; అతణ్ణి భావించే హృదయాలు అనేకాలు. ప్రతి హృదయానికి ఒక పరమాత్ముడు భాసిస్తాడు. సూర్యుడు కనిపించడం స్థూలదృష్టి. భగవంతుడు భాసించడం సూక్ష్మదృష్టి. తాత్త్వికవిషయాన్ని అరటిపండొలిచినట్టు బోధించిన పద్య మిది.

సీయస్సీ. మురళి CA.

# దేముడి నోటీసు

అమ్మలారా, అయ్యలారా? ప్రపంచ మానవులారా? మనివయ్య గారి మనసయ్య గారి పుత్రుడనైన నేను యావద్యానివర్సును నిశితముగా పరీక్షించి, అన్ని విషయములను క్షుణ్ణముగా గ్రహించి, ధర్మము, న్యాయము, నీతి, నియమము దృష్టిలో నిల్పుకుని, నా స్వంత నిర్ణయముగా, నిండు ఆరోగ్యము గలవాడనై, పరిపూర్ణమైన స్పృహ గలవాడనై, మెలకువలో నా స్వబుద్ధిన నా స్వంత దస్తూరిలో వ్రాసి విడుదల చేసిన ప్రకటన ఇది.

మీ కందరికీ తెలియగలందులకుగాను ఈ ప్రకటనను నేను తెలుగనంబడు భాష యందున వ్రాయడము జరుగుతున్నది. కావున ఇక యావత్ర్పపంచము కూడా ఈ భాషను దేవత భాషగను, ఈశ్వర దత్తముగను, మిగిలిన వాటిలో మూడు వేల మూడు వందల పలబై నాలుగున్నర భాషలను మానవ భాషలుగను, వాటిలో ఇమడక వేరొండుగా ఎదిగిపోయినట్టి యాంగ్ల భాషను మాత్రము దేవతలక్కు కూడా సాధ్యము గాని సర్వాంతర్యామి భాషను పరిగణించవలసినదని నా యభీష్టము.

మనుష్యులలో గత రెండు వందల సంవత్సరములుగా, ముఖ్యముగా గత నూరేండ్లుగా, అందునను అధిక ముఖ్యముగా గత ఏబది సంవత్సరములుగా అనేక రకములైన అపప్రథలు, తప్పుడు నమ్మకములు, దురాశలు, దుష్ట జ్ఞానము ప్రబలిన విషయము నాకు మిక్కిలి నమ్మకస్థులయిన కాకేసి యను జాతి మనుష్యులు తెలుపుట జరుగుతున్నది. ఈ దుష్పరిణామములను, తప్పుడు పరిజ్ఞానమును పటాపంచలు చేయంగల్గునట్లుగా, యీ నోటీసును నేను వ్రాసినట్లుగా మనుష్యు లందరూ ఎరుంగునది - మనిషికి తల, కాలు వంటివి సృష్టికి ఎక్కువ తక్కువలు. మర్రి చెట్టు ఎత్తైనది, బలమైనది. బీరపాదు ఎత్తెదుగలేనిది, బలహీనమైనది. తాటి చెట్టు తాడిలాగా పొడుగైనది. ఈత చెట్టు పీతలాగా నేల నంటుకొని పొట్టిగా ఉండునది. ఈ విషయము సర్వ విదితము. అయిననూ పునరుద్ఘాటితము.

ఒకానొక కాలమున ఆర్యులు కుల వ్యవస్థను గురించి తికమకలు, తిరకాసులు విడిచి ముత్యము వంటి మాట యొకటి పురుష సూక్త మనుచేట చెప్పి యుండుట నా దృష్టికి వచ్చినది. ఆ రీత్యా హైందవ సంఘము నాలుగు వర్ణములుగా విభజింపబడినది. మూల పురుమని తల నుంచి బ్రాహ్మణు లనువారును, బాహువుల నుంచి క్షత్రియులును, కడుపు నుండి వైశ్యులును, కాళ్ళ నుండి శూద్రులును పుట్టినందున ఆ యా అంగముల గుణ గణమ్ముల బట్టి ఈ నాలుగు వర్ణముల వారును సంఘమున క్రియ కర్మాదులను నెరవేర్పవలసినదని తాత్పర్యము. ఈ రీతి రివాజులన నను ప్రపంచ దేశములకు కూడా వర్తింప చేసినట్లుగా తేటతెల్లము.

అట్టిదెట్టిదనగా, సర్వాంతర్యామి శిరము నుండి యుత్తర అమెరికా, యూరపు, ఆస్ట్రేలియా ఖండముల యందుండుకున్న దేశములు పుట్టినట్లును, వా రీమధ్య జపాను అను ఆశియా దేశమును దత్తత చేసికున్నట్లును, కొరియా, సింగపూరు, హాంకాంగ్ అను వాటిని కృత్రిమ సంధానము అనగా ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ ద్వారా సంతుగా పొందినట్లున్నూ ఆయన బాహువుల నుంచి కొన్ని దక్షిణ అమెరికా దేశములు అనగా మెక్సికో, బ్రెజిలు, అర్జెంటీనా, చమురు బావులు బాగా ఉంచుకొన్న మధ్య ప్రాక్కు దేశాదులు పుట్టినట్లున్నూ ఉదరము నుండి ఇండియా పాకిస్తాను, ఈజిప్టు, ఇరాన్, చైనా ఆదిగా గల దేశము లుద్భవించినట్లున్నూ పాదముల నుండి దక్షిణాఫ్రికాలో గల శ్వేత జాతుల వారు దొరక బుచ్చుకున్న స్థిర, చర సంపదలను మినహాయించి మిగిలిన దేశములన్నియు ఉద్భవించినట్లున్నూ ఎల్ల రెరుగునది. ఈ దేశములన్నియూ ఆ యా యంగముల నుండి పుట్టినప్పటికిన్నీ అందందు కొందరు నీచ ప్రజలు మాత్రము సర్వాంతర్యామి పాద ధూళి నుండియు, చెమట నుండియు, ఇతర విసర్జనముల నుండియు పుట్టి చెల్లా చెదరైనందున వారందరును "విశ్వ హరిజను" లను తరగతికి చెందిన వారుగా ఇందువల్ల ప్రకటించబడుచున్నది. వారి ధర్మముల గురించి "దేశములు - ధర్మములు" అను షెడ్యూలులో చర్చించబడును.

దేశోత్పత్తి క్రమము ఈ విధముగా జరిగినప్పుడే మనిషి జాతి కూడా నాలుగైదు తరగతులుగా చీలి యుండుట ఎరుగ వలసినది. ఈ క్రమము ప్రకారము తెల్లని దేహ ఛాయ కలవారును, కొనదేరిన ముక్కులు గల వారును, పల్చటి రంగు గల జుట్టు గలవారును, దేహములందు మరి ఎక్కుడు జుట్టు లేని వారును అయినట్టి కాకేసి యనులు - వీరిలో కొంత వర్ణ సంకరము జరిగి రంగు విరుగుట, ముక్కు కొనలు తరుగుట, జుట్టు రంగు మారుట, ఇతర శారీరక పరివర్తనములు కలుగుట జరిగినప్పటికిన్నీ ఆల్పైనులని, లావులని, తూర్పు బాల్టికులని, నార్డికులని ఎన్నెన్ని పేర్ల పిలవబడుచున్ననూ - వీరందరూ దివ్య పురుమని శిరస్సు నుంచి పుట్టిన వారలై - ఆర్యులని, బ్రాహ్మణులని, యూదులని పేర్లెన్ని పెట్టుకున్ననూ, అన్నిచోట్లను సమాజమునందు అగ్ర స్థానము గలవారయి మెలగుట మా అభిమతముగా జరిగినది. దేహచ్ఛాయతో నిమిత్తము పెట్టుకొనక మరి కొందరు బాహువుల నుండి పుట్టుటక్కు నిర్ణయించుకుని - ఖడ్గ బలము చేతను, కాఠిన్యము చేతను, బలహీనులయిన వారిని చంపి వీరులగుట చేతను వీరందరూ మనిషి జాతి పీపున సవారీ చేయగలవారని నిర్ణయము జరిగినది. వీరలు క్షత్రియులనియు, రాజులనియు, నియంతలనియు, ప్రధానులనియు, ప్రెసిడెంట్లనియు, మంత్రులనియు, ఏ పేరున ఎరగబడినను అన్నిచోట్లను పాలకులయి మెలగుటయు మా అభిమతమే. ఒకమారు రంగు పెక్కుడయ్యున్నూ ఒకమారు రంగు తక్కుడయ్యున్నూ ఉన్నప్పటికీ డబ్బు మార్పిడి, సరుకు మార్పిడీ బాగా ఎరుగుకుని, జలగలు రక్తము పిండినట్లు మనుమల రక్త మాంసములు పిండుట ఎరిగికొన్నవారలగుట వలననూ ఈ పిండిన రక్తమును, ఎండిన మాంసమును కూడా డబ్బుగా మార్పగలిగి యుండుట వల్లనూ వ్యాపార ధర్మ మెరిగినవారలని వైశ్యులను, ట్రేడర్లను, కాపిటలిస్టులను పుట్టించుట ఈశ్వరుని ఉదరము నుండి జరిగినది. ఈపాటికి మీరందరునూ గ్రహించినట్లే పరమాత్ముని పాదముల నుండి రంగు ఎరుగని నల్ల వారిని, యుద్ధములందు స్థానచ్యుతులయిన వారందరిన్నీ బరువుతో కూడిన పనులు చేయించుటకు నియమించి శూద్రులని నిర్ణయించి పుట్టించుట జరిగినది.

ఆ యా దేశములను ఆ యా జాతులను ఆ యా విధములుగా పుట్టించి - అచ్చటచ్చట దేశ కాల పరిస్థితుల కనుగుణముగ కొంత పాటి మార్పులు - చేర్పులు చేసికొనుటకవకాశమిచ్చిన మేము విశ్రాంతి తీసుకొనగలమని యాశించి, అనేక ప్లానులు వేసుకొన్నాము. కాని ఎక్కడి విశ్రాంతి? విభజనలో ఎక్కడ లోటు జరిగినదో ఏదో, మనుమలలో కొందరికి ఈ రకమైన విభేదములు ధర్మము కాదని తోచినదట. వారు ధర్మమేది? అధర్మమేది? అను ప్రశ్నలతో రభస చేయుచున్న వైనము మావరకొచ్చిన కారణమున, మే మిదివరలో - అనేక మత గ్రంథములలో ధర్మము, నీతి, ఏ దెట్టిదన్న నిర్వచనములను ఇచ్చిన వారమే అయినను మరొక్క మారు - మరింత నూటిగను, సులభముగను చెప్పుటకు నిర్ణయము.

బలవంతుడు బలహీనులను అణగదొక్కుట సృష్టి ధర్మము. అదే మానవ ధర్మముగా ఎరుగవలసినది. దీనిని మించిన ధర్మము మరొకటి లేదని దీని భావము.

ఈ ధర్మమునను సరించియే అమెరికా, రష్యా, ఫ్రాన్సు, ఇంగ్లాండు, జర్మనీ వంటి దేశములు ఐక్యరాజ్య సమితి యను కూటమిలో సర్వకాల సభ్యులై మిగిలిన దేశములన్నిటిపైన జీవన్మరణ వీటో కలిగిన వారుగా ఇందువలన చెప్పడం. ఇటువంటి ధర్మమే మనిషి జీవితమున అడుగడుగునా తగలడం జరుగును.

దీని విషయమున సందేహము అనవసరము. ప్రశ్నలు పాడి కాదు.

ఈ ధర్మమును బట్టియే స్త్రీలు పురుమలకు దాసులు. ఆస్తి బలము గల వారికి ఆస్తి బలము లేని వారు దాసులు. సేవకులు ప్రభువులకు, యజమానులకు దాసులు. ఇంటి యజమానులు అద్దెల కుండు వారిపైన ఎక్కువ వారలు. పోలీసు వాడు ప్రజలందరిపైనను దెబ్బతీయగల అబ్బగాడు. ఈ బల మనునది అనేక రూపములలో ప్రత్యక్ష మగుట మాకు సమ్మతము.

అది పురుమని మర్మాంగముగను [ఇది తెలియుట వల్లనే హిందువులు లింగ రూపములో నన్ను పూజింతురు], సైనికుని ఖడ్గముగను, సిపాయి తుపాకిగను, డబ్బు గలవాడి ప్రహరీ గోడగను, కుక్కగను, సేవకునిగను, కారుగను, రేడియో కేంద్రముగను, దిన పత్రికగను, [illegible]పొగగను, కండువాగను, కాషాయముగను, [illegible]త్రమై, వాడిచేత సృష్టించబడిన దేశ[illegible] యొక్క రాజ్యా[illegible]ముగను, చట్టములుగను, మిలట్రీ, పోలీసు, బోర్డరు సెక్యూరిటీ ఫోర్సు, కస్టమ్సు - ఇట్లు పలు రూపములుగా నుండుట మా కెంతయో సంతోషము.

మనిషి తన సహజ స్థితియైన అరణ్య జీవితము వదిలి, నాగరికతయను అసహజమైన స్థితిలోకి దిగజారుట జరిగినప్పటికిన్నీ సృష్టి ధర్మము, పశు నైజము ఆయినట్టి పరస్పర పీడనము మరిచిపోకుండగ, దానికి వన్నె తెచ్చునట్లు స్వజాతి పీడనము కూడా అలవరచుకుని సృష్టి ధర్మమునే మెరుగుపరుచుట మా కెంతయో చక్కిలిగింతలు పెట్టెడి విషయము. అందువలననే భూమి మీద పడిన ప్రతి ప్రాణి భూమి మీద బ్రతికేందుకు ఒకే హక్కు కోరుతున్నప్పటికినీ, ఆ బ్రతకడానికి అవసరమైనట్టి భూ వనరుల మీద కొందరు బలవంతులు మాత్రము హక్కు ప్రకటించుకుని - ఆ హక్కును ప్రాథమిక హక్కుగా రాజ్యాంగముల యందును, శాస్త్రముల యందును, మత గ్రంథముల యందును, నీతి కథల యందును, పుక్కిటి పురాణముల యందును వ్రాసుకుని, అవన్నియు మా నోటి నుండి ఊడి వారి చేతులలో పడినట్లుగా చెప్పుకొనుచు, ఆ హక్కును పరిరక్షించుటకై, పోలీసాది పీడన భటులను ప్రజలందరి శ్రమ వలన తయారైన ధనకనకవస్త్రాదుల చేత పోషించుటయు బలవంతులయిన వారి జాణతనమని మే మంగీకరించితిమి. అందుకనే భారతమున జరిగిన ఆస్తి పోట్లాటలను ధర్మా ధర్మముల మధ్య జరిగిన సంఘర్షణగా ప్రచారము చేయుటకు మా నిశానీ నొసంగితిమి.

అసలు జరిగినదేమి? జరిగిన దాని ఫలితమేమి?

ధర్మ రాజనే మనిషి, జూదమాడుట ఎట్లను విషయ మెరుగకపోయినను, ఆటకు పక్రమించి, అందు రాజ్యమునే కాక, తోబుట్టువులను, వారికిని తనకూ కలిపి పెండ్లి చేసిన యాడు దానిని కూడా పణము పెట్టి, అన్నిటినీ తెరుక్షవరము చేసి, ఆనక ఆ యాడ మనిషి ఎట్లో తన పెద మామ గారిని పొగిడి, ఉబ్బించి, తిరిగి సంపాదించిన రాజ్యమును మరల చేతకాని ఆట ఆడి మరొక మారు చేజార్చుకుని, తనతో పాటుగా ఆ ఆడుదానిని, ఆపై మిగిలిన నలుగురు మగ౦డ్లనూ అడవుల పట్టించినాడు. ఆట ఓడుటయే గాక, ఆడినది మాయాజూదమని వ్యాసుడి కాళ్ళు పట్టుకుని ఆయన చేత వ్రాయించుకున్నాడు. మాయాజూదమనీ తెలిసిన వాడు ఆడుట ఎందుకని ఎవరైనా అడిగి పోదురనుకున్నాడో ఏమో, అదేని రాజసూయ ధర్మ మనునట్లుగా వ్యాఖ్యానములు చేయించుకొన్నాడు.

ఆడినది తను! పోగొట్టినది తను! అడవుల పాలయినది ఆ ఆడది. తను పోగొట్టిన ఆస్తి తిరిగి సంపాదించుటకు యుద్ధము జరిపించినాడు. ఎందరో ఆడ కూతుండ్లను బాల వితంతువులను చేసినాడు. అంతయు జరిగిన పిదప చేయించినది తాను కాదని, చేసినది చనిపోయిన వారు కాదని, జరిగినదంతయు జరిగినట్లగుపించెడిదే గాని నిజముగా జరుగలేదని కృష్ణుడను వానిచేత చెప్పించినాడు.

ఈ మాటలు చెప్పిన తీరును బట్టి, ధర్మరాజనువాడిని మేము గర్హించుతున్నామని ఎవ్వరూ అనుకొనరాదని మా ఆదేశము. ఎందుకనగా అతడు తనకున్న అధికార బలమును వినియోగించి, ఆ బలము లేని వారందరి చేత తాను మనసుపడినట్లు జరిపించుకున్నాడు. అది సృష్టి ధర్మమని మరొకసారి నుడువబడుచున్నది. అందుకే అతనిని ధర్మరాజన్నాడు వ్యాసుడు. ఈ ధర్మము యీ నాటికీ చెక్కు చెదరక వాడుకలో వుందని మేమంటుము. ఉండగలదని కూడా చెప్పుదుము?

ఆ ధర్మము ననుసరించియే డబ్బు గల వాడు అది లేని వానిచేత పనులు చేయించి వానికి చావక బ్రతకక జీవించే పాటి పరిస్థితి కల్పించుట. ఆ ధర్మమును బట్టియే మనిషికి ఇండ్లమీద, పొలము మీద హక్కు. అందుకే దానిని ప్రాథమిక హక్కుగా ప్రకటించుట. అటువంటి హక్కు అందరికీ కలదని ప్రచారము చేయుట!

హక్కుండును గాక. కాని అందరి హక్కు నిజం కాదగినంత భూమి, పుట్ర ఏదని ప్రశ్నించుట కొందరు తెలివైన వారికి గల మూర్ఖమైన సరదా? ఆస్తి హక్కు ప్రాథమికమైన హక్కు కారాదని వారి యోచన కావచ్చును? ముప్పాతిక ముప్వీసము ప్రజలకు వారి వంటి మీద మొలచు వెంట్రుకలను మించి వేరే ఆస్తియేలేని ఈ ప్రపంచమున బహు కొద్ది మంది మాత్రమే దొరకపుచ్చుకున్న హక్కు ప్రాథమిక హక్కు ఎట్లాయెను అన్నది వారి హేతు పూర్వకమైన కృశ్నను కావచ్చును.

ఆస్తి హక్కు ప్రాథమిక మైనంత కాలము ఉన్న వారు తమకున్న దానిని ఉంచుకొనుటకు, పెంచుకొనుటకు లేనివాడి శరీర శ్రమను, ప్రాణ హక్కును కూడా దొంగిలించి దోపిడీ చేయక తప్పదన్నది వారి వాదన కావచ్చును.

వారికి యిదే మా సమాధానము -

ఒక్క మాటలో చెప్పబడుచున్నది, తెలిసికొనుడు.

తెలివి గల మూర్ఖులార్! ప్రాణ హక్కు కన్నా
ఆస్తి హక్కే ఎక్కువ! ప్రపంచమున పుట్టిన
మనుష్యులందరూ నమానమని, అందరికీ
నమాన హక్కులున్నవని అనుట
మా నమ్మతముతో జరిగినది కాదు.
అది సృష్టి ధర్మమునకు విరుద్ధము.

ఎవరో కొందరు దూరపు చూపు లోపించినవారు, అటువంటి హక్కులు సర్వ సమానములని ఒకానొక కాలమున ఏదో దుష్ట శక్తులకు, మతిభ్రమణకు, దురాశకు లోనై నిద్రావస్థలో పలవరించి, ఎవరికో లంచము లిచ్చి పుస్తకముల యందు వ్రాయించుట జరిగినంత మాత్రమున సృష్టి ధర్మము వీగుట జరగదని యిందు ప్రకటితము.

కానీ ఈ నమాన హక్కులను భ్రమ ఒక జాడ్యమై ప్రపంచ దేశము లెన్నింటినో ప్రజల మనస్సులను ఆకట్టుకున్నందున ఆ యా దేశముల యందలి పాలకులు, శ్రీమంతులు, బలవంతులు ఆ హక్కు లున్నట్లుగనే నటించవలెనని నిర్ణయించుకున్నట్టుగా గ్రాహ్యము.

అటువంటి నాటకములలో ఓట్ల పండగ యనునది ప్రధానమని గ్రహించవలెను. ఈ రోజులలో ఈ హక్కు ఇంచుమించు అన్ని దేశములలోను లభించును. ఎన్నికలను ఒక పేరంటము లేక వీధి నాటకము జరుగును. ఆ పండుగ నాడు ఒకే వర్గమునకు చెందిన పాలకులు రెండు జట్లుగా విడిపోయి, ప్రజల ముందుకు వచ్చి, మీసములు దువ్వి, తొడలు చరుచుకుని, పెద్ద పెద్ద నమానములతో తాము వ్రాయించుకున్న ఉపన్యాసములను ప్రజల ముందు అప్పజెప్పి ఛాయా యుద్ధము చేసి తాము గెలిచినందువలన బలహీనులకు మేలు జరిగి లోక కళ్యాణము జరుగునని తెలియజేసి పవిత్రమైన ఓటు తమకే యిమ్మని నిష్క్రమించెదరు. ఆ తరువాత బలవంతుల మోజేతి నీళ్ళు తాగక తప్పని కొంత మంది మనుషులు డబ్బాలు తెచ్చి వాటిలో బలహీనుల వేలి ముద్రలు వేసిన చీటీలు వేయించుకుని వెళ్ళుదురు. తరువాత లెక్కలుపెట్టడము నేర్చుకున్న కొందరు ఆ ఎన్నికలలో శ్రీ బలవంతుడుగారు గెలిచిరో, శ్రీమాన్ బలవంతుల వారు గెలిచిరో - అనగా గెలిచినది ట్వీడిల్‌డమ్‌గారా, ట్వీడిల్‌డీగారా అన్న విషయము ప్రకటింతురు. ఆ పైన గెలిచిన డమ్-డీగారలు కొన్ని సంవత్సరములు బలహీనుల సహకారంతో బలవంతుల కొరకు పరిపాలన సాగింతురు.

కాపిటలిస్టు సంబంధములు బాగా దృఢముగా ధృతముగా ఎదిగిన కొన్ని దేశములలో, ఆ యా దేశములకు ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ సిబ్బందిని మరించి ఆయత్తము చేసి అనేక వనరులను గలిగినంత బలమున్నందునను, అందందున ఈ ఛాయా స్వాతంత్ర్యము వలన ముప్పు ఎక్కువ లేకపోవుట వల్లను, ప్రజల వేళ్ళతోనే ప్రజల కండ్లు పొడుచు క్రీడలో కొంత ఉల్లాసమున్నందువల్లను ఆ యా దేశములలో ఆ యా పద్ధతులుండుట పాడి యని నే నొప్పుకుందును. అయితే పులిని చూసి నక్క వాతలు పెట్టుకొనుట అంద రెరిగినదే. అలాగనే అంత సత్తువ లేని దేశములలో కూడా ఆ యా నాటకములను ఆడించు( అవి నాటకములని అర్థము చేసికొనని మూర్ఖులు కొందరు దీని వలన ప్రజలకు ప్రయోజనము జరుగలేదనుటయు, అల్లకల్లోలము సృష్టించుటయు, ఆఖరికి ఆ మంటలు ప్రథమ వర్గపు దేశముల పైకి పాకి ప్రపంచమంతయు అంటుకుపోయెడి ప్రమాద ముందుటయు మాకు చిరాకు కలిగించుచున్నదని ఇందుద్వారా ప్రకటితము. ఆ అపోహలను తొలగించుటకే మేమింతగా యీ విషయము ప్రస్తావించుట ఒ గినది. దీని వలన అర్థము చేసుకొనవలసినదేమనగా ఈ సమ ధర్మము అనునది అనాగరికము మాత్రమే కాక అసహజము, ధర్మ విరుద్ధము - మా కసమ్మతము.

మే మీ విధముగా ప్రజలందరికీ తెలియజేశాము కనక ఇక దేశ నాయకులందరూబహిరంగముగానే ఈ ఓటు హక్కులు - చాటు స్వాతంత్ర్యములు ఉపసంహరించుకుని అన్ని సమాజములు బలవంతుల కొరకు మాత్రమే సృష్టించబడి నడుపబడుచున్నవని ప్రకటించుకొనవచ్చునని మా ఆనతి! అందువలన ఈ నాటకముల కొరకు జరుగు ఖర్చు కలసి వచ్చునన్నది వారెరుగనిది కాదు. ఈ సందర్భములో ఇటువంటి నాటకము లేవియూ జరుపకుండగనే దివ్యముగ పరిపాలనము చేయుచున్న నియంతలు, షేకులు ఎందరో వున్న సంగతి, వారితో ప్రథమ వర్గపు దేశముల కెంతయో సత్సంబంధములున్న సంగతి కూడా గమనార్హమని ప్రకటితము.

మరొక్క విషయము సూక్ష్మముగా ప్రస్తావించి యీ అంశము ముగించుటకు నిర్ణయము. అతి బలహీనులయ్యుండియు అత్యధిక సంఖ్యలో ఉండుకున్న వారి కొరకు కొన్ని దేశములలో రిజర్వేషను అని ఒక పద్ధతి ఉండుకొన్నది. ఈ పద్ధతి వలన తెలివితేటలు, మెరికతనము గలవారలు అధికారములోనికి రారనియు, అందువలన సమాజ మనునది బ్రేకులు పడి పురోగమనము చెందుట మానివేయుననియు కొందరు గుండెలు బాదుకొనుచుండుట మా వరకొచ్చినది. సమాజము ముందు కెళ్ళుట - వెనుక బడుట అను మాటలకే నిజముగా అర్థము లేదని నేను సహేతుకముగా నిరూపించగలను గాని, అది మరొకసారి - మరొకచోట. ఇప్పుడు చెప్పంబడునదేమన - అది ఈ రిజర్వేషను పద్ధతి కూడా ఓటు పద్ధతి వలెనే ఒక చాటుతనము గల పద్ధతి యున్నది. బలవంతులు తమ చుట్టూ కట్టుకున్న ప్రహరీ గోడలో యిది కూడా ఒక ఇటుక వరుసగా తెలియునది. లెక్కకు మించినంత మంది బలహీనులలో ఒక రెండు పుంజీలను రిజర్వేషను గాలము వేసి పైకి లాగుటలో ఉన్న దొకటే ప్రయోజనము.

అది లాటరీ పెట్టి ఒకరిద్దరిని లక్షాధికారులను చేయుట యట్టిదే. ఆ పద్ధతి లేకపోయినచో దరిద్రులకసలే ఆశ నశించి, అపోహలు తొలగి, ఈ గాలము అందుకొని బయటపడిన చురుకుతనము గల వర్తమాన దరిద్రులు, భూత కాల దరిద్రులు - తిరుగుబాటు నాయకులై మొత్తము సృష్టి ధర్మమునకే చిచ్చు పెట్టి బలవంతులపై దండ యాత్రలు నడుపుదురని వారి యుద్దేశము కావచ్చును. కాని, మనము ముందు తెల్పినట్లుగా ఈ ప్రజాస్వామ్యము - సమస్వామ్యము మొదలుగా గల అసహజ వ్యవస్థలను, శుష్క స్వప్నములను బహిరంగముగానే తోసిపుచ్చిన నాడున్నూ బలహీనులను బలవంతులు చేయగల వారమను అవగ్రాహ తొలగిపోయిన నాడున్నూ ఇటువంటి చాటుతనములు - ముసుగు పద్ధతులు అవసరము లేదని మా నిర్ణయముగా తెలియునది. మరి ఆ విధముగా చేసిన నాడు తిరుగుబాటు జరుగదా యన్నది కొందరి సవాలు. సృష్టి ధర్మమును నే నింత విపులముగా ప్రకటించిన కారణము చేత అటువంటి ప్రమాద ముండరాదని నా ఆదేశము. దీనిని పెడ చెవిని పెట్టి యొకవేళ అట్టి సాహసము చేయ కొందరు పూనుకొని రనుకొందు. అప్పుడు బలవంతులు తమ అస్త్రములన్నియు వారిపై ఇప్పటికన్నా తీవ్రముగా ప్రయోగించుటకు ఇదే మా అనుమతి. అమెరికా, రష్యా, ఫ్రాన్సు, జర్మనీ దేశముల యందును, సూర్యుడస్తమించని బ్రిటిష దేశమందును కూడా ఎంత చక్కని మారణాస్త్రములు చేసిరని? వీని ముందు బ్రహ్మాస్త్రమును, పాశుపతాస్త్రమును, ఇంద్రుని వజ్రాయుధమును ఏపాటిది?

చదువరులలో ఎట్టి సందేహపు తునక మిగుల కూడదను దృష్టితో మరికొంత విస్తరించ నిర్ణయము. కావున బలవంతులనగా ఎవరు? వారు ఎట్లుందురు? వారి హక్కు లెట్టివి? అను విషయములపై మా ప్రవచనము లిట్లుండును.

అన్ని బలముల కంటెను ఆస్తి బలము, అందునా భూమి హక్కు మిన్నయని ఇందు ప్రకటితము. దానితో కూడినదే ధన బలము. పిదప విద్యా బలము. పిదప కండ బలము, ఆనక వీటన్నిటి వలన పుట్టెడి అహంకార బలము లేక మద బలము. వీటి వలన దొరక బుచ్చుకొనునదే అధికార బలము. ఈ బలములు కలవారు ఈ ప్రపంచమున జీవించుటకు ఎక్కువ హక్కు గలవారని తాత్పర్యము. ఈ బలములు కాస్తో కూస్తో ఉన్న చాలదు. అతి మిక్కిలిగా ఉండవలెనని తాత్పర్యము.

ఈ టీక ప్రకారము కూడా తొలుత ఒకమారు చెప్పినట్లుగా ప్రపంచ దేశములందు అమెరికా, రష్యా, ఫ్రాన్సు, జర్మనీ, ఇంగ్లాండు - అనగా తెల్ల వర్ణముల వారుండు దేశములదే ఏల ఆధిపత్యమని మేము నిర్ణయించితిమో విశదము. యావద్భూగోళమును, రోదసిని కూడా వీరికి ధారాదత్తము చేసితిమని ఇందువలన ప్రకటితము. ఈ హక్కును సుస్థిరము చేసుకొనుటకు వీరికి భూగోళము బ్రద్దలు చేసి, సముద్రములను విష పూరితము చేసి, గాలిని నిరాశ్రయము చేసి, సర్వ జీవ రాశిని నాశనము చేయుటకు, అందుకు కావలసిన అస్త్ర సంపత్తిని సంపాదించుటకు మా అంగీకార మిందు తెలిపితిమి. అనగా వీరికి గల్ఫ్ దేశములందు గల చమురు బావులపైనను, సప్త సముద్రములందుండు నీటిపైనను హిమాలయములందుండు మంచుపైనను బెజవాడ యందుండు కాలువపైనను ఒకే రకపు హక్కుండునని వేరు చెప్పనక్కరలేదు. వారి హక్కును అందరి చేత గుర్తింప చేయుటకు వీరికి సామదాన భేద దండములు ప్రయోగించు అధికారము కలదని దీనివలన సుస్పష్టము. ప్రపంచమున మిగిలిన దేశము లన్నియు వీరి చెప్పుచేతలందు జీవించక తప్పదని ఎరుగవలసినది. దేశముల మధ్యే వలెనే దేశములందు కూడా చరిత్ర గతిలో దాడి చేయుచూ వచ్చిన శ్వేత జాతుల సంతతి వారలే అధికులని ఎరుగ వలయును. ఈ సందర్భములో బలహీనుల నుద్దేశించి మేమొక విషయము తేటతెల్లము చేయ నిశ్చయము.

ఎందరో అనామకులు ఈతిబాధలకు లోనై మా ముందు బారులు తీరి, వారి చెమటలలోను, కన్నీటిలోను, నెత్తురు చుక్కలలోనూ తడిసిన పుష్ప ఫల పత్రాదులతో నిలిచి - "భగవంతుడా! ఆపద మొక్కులవాడా! మమ్మాదుకొ" మ్మని మాకు తాఖీదులు పంపుకొనుట మే మెరుగుదుము. మమ్ములను గురించియు, మాకు పారంపిన తాఖీదులను మే మలక్ష్యము చేయుట గురించియు ఒక కవి గారు ఎంతో వెటకారముగా మేమొక చేతకాని వారమనీ - ఉత్త చేటపెయ్యమనీ ఒక కవిత వ్రాసి టాం టాం చేసిన విషయము మాకు కష్టము కలిగించిన మాట నిజము. అలాగునే - మరొక కవి గారు -

"దేముడట - అహా మహా మహితాత్ముడట".
అతడే నట, యీ అవకతవక కవికల
దుష్టపు ముదనష్టపు నికృష్టపు
లోకానికి స్రష్టయట!
మహాద్రష్టయట!!"

-అంటూ యాగీ చేయుటయు మమ్ము చాలా బాధ పెట్టినది. బలవంతులు మమ్ము వెండి బంగారులతోనూ, వజ్ర వైడూర్యములతోనూ మురిపించి, పాలు వెన్నలు తినిపించి, స్నానములు చేయించి తమ తమ ప్రయోజనములు చేకూర్చమని కోరుతున్న వేళ ఈ ఫల పుష్పములకు మేమెట్లు లొంగగలమని - ఆ కవి గార్లకును, ఆ యొక్క అనామకులకును మా ప్రశ్న!

## దేశములు - ధర్మములు
## అను షెడ్యూలు

మొదటి నుండియూ సూచిస్తూ వస్తున్నట్లుగా దేశములు అయిదు విధములు. కొన్ని విషయములు విస్తృతనీయములు.

మొదటి వర్ణపు దేశములకు యావత్ప్రపంచము మీదను, ఆకాశము మీదను, వ్యోమము పైనను, అఖిల ప్రాణి కోటి పైనను, సకల వస్తు సముదాయము పైనను సర్వ హక్కులున్నట్లు పలుమారులు చెప్పబడినది. అన్నియు వీరి కొరకై పుట్టి నిలిచి, పెరిగి, చనిపోవుట న్యాయముగా నిర్ణయింపబడినది. ఎప్పటికప్పుడు బహుళ మానవ కోటికి అందుబాటుకాని క్రొత్త క్రొత్త పరికరములు, సాంఘిక ఆచారములు, మారణాస్త్రములు కనిపెట్టి, ఎంతటి ఖర్చునైనను మానవాళిచేత చెల్లింపజేసి, ఎల్లవేళలందును తమ జాతిని, కలవారు - కడుపు గడవని వారు అను రెండు తెగలుగ విభజించి వుంచుటకు వీరికి పేటెంటు యివ్వబడినది. ఈ తరగతి దేశములో ఈ తరమున అమెరికా దేశము అగ్ర పీఠము ఆక్రమించుట మాకు సమ్మతము. అందుకే ఈ దేశము తనను తాను దేముడి నీడనుండు దేశముగా చెప్పుకొనును. వీరి పైననే మా కెక్కుడు అనుగ్రహము.

రెండవ వర్ణపు దేశములకు యావత్ప్రపంచము పైనను అధికారము లేదు గాని, అట్టి అధికారమునకు వారు పై వర్ణపు వారితో ఒకసారి కలసియు, మరోసారి విడిగాను ప్రయత్నము చేయుచుందురు. వీరు మార్క్సు అను ఒక మూర్ఖ మేధావి తయారు చేసిన సిద్ధాంతములను పురస్కరించుకుని, తమ దేశములలో కుంటుపడి ఆగిపోయిన పారిశ్రామిక విప్లవమును సాధించి, కమ్యూనిజమనే ముసుగు కప్పుకుని ఈనాటికి మొదటి వర్ణపు వారితో సమానమైన మారణాస్త్రములను చేయు సత్తా పెంచుకొనినారు. వీరి ఆలింగనము కూడా భల్లూకపు కౌగిలివంటిదే. యావత్ప్రపంచమును తమ పరిధిలోనికి తెచ్చుకొనుట వీరి ఆశయము - ధర్మము. అట్లు జరిగిన నాడు వారి యందు మా అనుగ్రహము పెరుగగలదు.

మూడవ వర్ణపు దేశములు పై రెండు వర్ణముల మధ్యా చీలిపోయినవి. వారు చెప్పు మంత్రములను పఠిస్తూ తమ సంఘములలో గల బక్క వారిని అణగద్రొక్కి పరిపాలన చేయుట ఈ దేశముల ధర్మము. పై రెండు వర్ణముల దేశములలోను చేయబడిన ఖరీదైన పరికరములను మారణాస్త్రము లనుకొని తమలోని బలవంతుల అవసరములు, సరదాలు తీర్చుట ఈ దేశముల బాధ్యత. ఒకటి, రెండు వర్ణముల వారి మారణాస్త్ర కార్ఖానాలు మూసుకుపోయి అచ్చట ఆర్థిక పరిస్థితులు దిగజారకుండా పరిరక్షించుట వీరి విధి. అందుకై వీరి యందు

## ఇదో ప్రేమ కథ

**— తెన్నేటి సుధ, HYD'BAD**

రైలు రావడానికి ఇంకా అరగంట టైముంది. పదినిముషాల్లో ముప్పైయ్యోసారి టైము చూసుకుంటున్న రమేష్‌ని చూసి నవ్వాడు ప్రభాకర్.

నలభై రెండో సారి జేబులోంచి ఉత్తరం తీసి చదువుతున్న రమేష్‌ని చూసి మళ్ళీ నవ్వాడు ప్రభాకర్.

"నా బాధ నీకర్థం కాదులే" అన్నాడు. కాస్త నిష్ఠూరత మేళవించిన స్వరంతో ఉత్తరం చదువుతూనే రమేష్.

మన అనురాగ బంధం శాశ్వత బంధమయ్యేరోజు ఆసన్నమైంది. ఇన్నాళ్ళుగా నీ కోసం నిరీక్షిస్తున్న నా కళ్ళ తపన, హృదయారాటం చల్లార్చుకునేందుకు ఈ జయంతి సోమవారం నాడు గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్నది. ఆకుపచ్చ బార్డరున్న ఎర్రషిఫాన్ చీర, తల్లో ఎర్ర గులాబీతో వస్తాను. ప్రస్తుతానికి సెలవామరి....

నీ

జయంతి

రమేష్ కళ్ళముందు ఎర్రటి షిఫాన్ చీరలో అందంగా నాజూగ్గా ఉన్న జయంతి రూపం కదులుతుంది.

జయంతి వస్తుందంటే పిచ్చి ఆనందంగా ఉంది. ఇన్నాళ్ళకి తన కోరికలకు సన్నిహితంగా, అభీష్టానికనుకూలంగా తానే అన్వేషిస్తున్న ప్రేమమూర్తి ప్రత్యక్షం కాబోతున్నది.

జయంతితో పరిచయమంతా ఉత్తరాలతోనే.

"ఏమిటి రమేష్ అంత దీర్ఘాలోచనలో పడిపోయినావ్" అని ప్రభాకర్ అంటున్నా జయంతితో ఏర్పడిన సన్నిహితత్వం ఆమె వ్రాసిన ఉత్తరాల పరంపర అన్నీ కనులముందు కదలాడుతుంటే రమేష్ పూర్తిగా ఆలోకం లోకి వెళ్ళిపోయినాడు.

నాలుగు నెలల కిందట ఆరోజు ప్రభాకర్ వస్తూనే రమేష్‌తో అన్నాడు. జీవితం పెళ్ళిలోకాని పరిపూర్ణంకాదు. రమేష్! ఒక్కసారి ఆలోచించు"

"పరిపూర్ణం కాదు నా బొంద అవుతుంది నన్నిట్లా వదిలెయ్యరా అంటే వినవు. నేను పెళ్ళిచేసుకోను" విసుగ్గా అన్నాడు ప్రభాకర్.

"నువ్వేమన్నా నేను చెప్పేది చెప్పక మానను" మొండిగా అన్నాడు ప్రభాకర్.

"నేను వినను"

"ఒక్క సారేదో ఘటన జీవితంలో మనకు వ్యతిరేకంగా జరిగిందని ఎప్పుడూ అట్లాగే జరుగుతుందనుకోవడం తెలివి తక్కువతనం దాని ఆధారంగా జీవితంమీద ద్వేషం పెంచుకోవడం అవివేకం".

"అబ్బ! ప్రభా! నీ సంస్కృతం నాకు అర్థం కాదు. అయినా ఈ మధ్య నీ పాఠాలు వినలేక చస్తున్నాను."

"పోన్లే నా సంస్కృతం నీకర్థం కాకపోతే ప్రమాదం లేదుకానీ ఇది చూడు" అంటూ వారం రోజుల నాటి దిన పత్రిక ఒకటి, ఓ ఉత్తరాల కట్ట అక్కడ పడేశాడు ప్రభాకర్.

"ఏమిటవి?" అయోమయంగా చూస్తూ అన్నాడు రమేష్.

పేపర్లోని ప్రకటనల పేజీలో "వధువు కావలెను శీర్షిక కింద రమేష్ వివరాలతో, అమ్మాయికి కావలసిన లక్షణాల వివరాలనిస్తూ ప్రకటన.

"నాకు తెలియకుండా ఈ పనెప్పుడు చేశావు?" ఆశ్చర్యంగా అడిగాడు రమేష్.

ఆ మాట వినిపించుకోకుండా ప్రభాకర్ "ఇదిగో ఆ పేపర్ ఆఫీసుకెళ్ళి ఉత్తరాలు కూడా తెచ్చాను చూడు" అన్నాడు ఉత్తరాల బొత్తి ముందుకు తోస్తూ.

రమేష్ ఎక్కువగా వాదన పెంచకుండానే ఒక్కొక్కటీ ఉత్తరాలన్నీ చదివాడు. పెళ్ళికూతుళ్ళ తండ్రులో, అన్నలో, మామలో వ్రాసిన ఉత్తరాలవి. వధువు వివరాలతో రమేష్ ఏమంత సంతృప్తి చెందక చాలా ఉత్తరాలు పక్కన పెట్టేశాడు. ఇక మిగిలినవి, ఆలోచించ తగినవి, రమేష్ కోరికలకు దగ్గరగా ఉన్నవీ మూడు ఉత్తరాలున్నాయి. అందులో ఎక్కువగా రమేష్‌ని ఆకర్షించిన ఉత్తరమొకటున్నది. అది ఆ అమ్మాయి స్వయంగా వ్రాసినది. పేరు జయంతి ఆ ఉత్తరాన్ని ఆసక్తిగా చదివాడు రమేష్.

"నా పేరు జయంతి. పెళ్ళి కావలసిన వధువుని నేనే. నాకు ఆత్మీయులెవరూ లేరు. నాన్న తప్ప. నాన్న అనారోగ్యంతో మంచం పట్టి చాలా కాలమైంది. అందువల్ల నా జీవిత భాగస్వామిని నేనే ఎన్నుకోవలసిన అవసర మేర్పడింది. ఇక్కడే బ్యాంకులో క్లర్కుగా ఉంటున్నాను. గ్రాడ్యుయేట్‌ని. పెళ్ళి ప్రయత్నంలో ఇంతకు ముందెవరి ముందు నేనే నా మనసు విప్పలేదు. ఏ కారణం వల్లనో కానీ మీ ప్రకటన చూసిన తరువాత ఉత్తరం వ్రాయాలనిపించింది. అందానికి ఊర్వశిని కాను, అనాకారినీ కాను. నా వ్యక్తిత్వాన్ని గౌరవించే మంచి మనసున్న హృదయంలో శాశ్వతమైన చోటు దొరికితే నేను ఆ వ్యక్తిని మనసారా నా మనసులో నిలుపుకుంటాను- సరి ప్రస్తుతానికి సెలవు.

జయంతి.

"చాలా చొరవ గల పిల్లలాగ ఉన్నది" అన్నాడు తానుకూడ ఉత్తరం చదివిన ప్రభాకర్. రమేష్ దీర్ఘంగానే ఆమె ఆలోచనల్లో మునిగి పోయాడు.

కొంచెం సేపు రమేష్‌ని ఆలోచనల్లో వదలిన తర్వాత "జవాబు వ్రాయి" అన్నాడు

"వ్రాయమంటావా?" అన్నాడు సంశయంగా రమేష్.

"వ్రాయకపోతే నేను నీకోసం ఎందుకింత శ్రమ పడ్డానంటావు?" అన్నాడు కాస్త విసుగ్గా ప్రభాకర్.

రమేష్ ఏమనుకున్నాడో ఆ ఒక్క ఉత్తరానికి మాత్రం అప్పటికప్పుడు జవాబు వ్రాసేశాడు. అప్పటికే ముక్కు మొగం తెలియని ఆ అమ్మాయి తన ఆలోచనలను పూర్తిగా ఆక్రమించు కున్నది.

"ఇదిగో రమేష్! నన్నెదురుగా కూర్చోబెట్టి నువ్విట్లా కలలు కనడం ఏం మర్యాదగా లేదు. నేను వెళ్తున్నాను" అంటూ లేచాడు ప్రభాకర్,

"సారీ ప్రభా! మనసు అస్తవ్యస్తంగా, ఆందోళనగా ఉన్నది"

రోజు లెప్పుడూ ఒక లాగ ఉండవు. పరిస్థితులుకూడా ఒకలాగ ఉండవు.

"నా జ్ఞాపకాల పొరల్లో అప్పుడప్పుడు నళిని మెదుల్తూ ఉంటుంది. మేమెందుకు కలిశామో ఎందుకు విడిపోయామో తెలియదు. అప్పుడే 12 సం॥రాలు గడిచిపోయినై. ఆ అమ్మాయి చాలా అహంకారంగా, పొగరుగా ఉండేది ఒకసారి మాటకు మాట అంది. వాతలు తేలేట్టు కొట్టాను. అంతే నళిని అప్పటికప్పుడే ఇల్లు వదలి వెళ్ళిపోయింది. తప్పెవరిదో తెలియదు. ఎందుకో ఆ అమ్మాయి మీద నాకు ప్రేమ కలగలేదు. ఆమెకూ అంతేనేమో-తర్వాత సంవత్సరం మేము విడాకులు తీసుకున్నాం. కలసి కాపురం చేస్తే ఎదిగిన పిల్లలు ఉండేవాళ్ళు...." అన్నాడు నిట్టూరుస్తూ రమేష్.

## ఆశల ఉగాది

వచ్చె ఉగాది. వచ్చె ప్రతి
వత్సర మట్టులనే వసంతమున్
తెచ్చెను, వృక్షముల్ లతలు
నిర్మల పల్లవ పుష్ప శోభతో
ముచ్చటగొల్పె, కోకిలలు
మోహనరాగము లాలపించగా
పచ్చని మామిడుల్ కనుల
పండువుగా కుసుమించి కాచెగా !

మామిడి పూచినట్లు మధు
మాసము హాసము చేసినట్టు లా
రామములోన కోకిలలు
రాగము లల్లిన యట్లుగా, కవి
స్వాములు ఈ ఉగాది దొర
సానికి స్వాగత గీతు లల్లు టిం
కేమిటి కన్న నేను కవి
నే అయిపోయితి ఈ ఉగాదికిన్ !

ఇందుకె నా మనమ్ము విజ
యేందిరకున్ మనజాతి జీవనా
నంద వసంత లక్ష్మికి ఘ
నమ్ముగ స్వాగత గీతి పల్కు ఇం
దిందిర మయ్యె సత్యవలె
దేశరథమ్మును ఈ ఉగాదియే
ముందుకు త్రోలగా చితికి
పోవలెరా నరకుల్ నరాసురుల్!

మనిషిని మార్చగల్గెడి స
మర్థుడు మానవుడేను, కాని ఆ
మనిషియె మానవాళికి ప్ర
మాదములందు ప్రమాద మయ్యె, ఏ
మనిషి జగమ్ము స్వర్గముగ
మార్చెడి రాగ సుధామయుండొ ఆ
మనిషియె ద్వేష హాలహల
మార్గమునన్ కను నారకమ్ములన్ !

శిశిరమ్ము తలదన్ని శిరమెత్తి నిల్చిన
ఎనలేని వనరమ ఈ ఉగాది
కంటకాలను పూలమంటల గాల్చిన
హేలావిలాసిని ఈ ఉగాది
బెల్లమే మామిడి పిందెయే వేప పూ
వే గొప్పయని చెప్పు ఈ ఉగాది
ఎండనాగుల బారినుండి లోకమును ర
క్షించు ప్రపాబాల ఈ ఉగాది

గున్న మావులవలె పేద గుండె లన్ని
పూచినవి నేడు ఆశల పూలు, కలలు
పండుచో వచ్చెడి ఉగాది పండుగను మ
హా వసంతుడనై కళ్ళ కద్దుకొందు.

**— జె. బాపురెడ్డి**

రమేష్ వస్తుతః చాలా మంచివాడు మరి ఈ ఘటన జరగడానికి బాధ్యతెవరిదో.

"సరే- అది భూతకాలం- భూతం వర్తమానానికి అప్రస్తుతం. ఒంటరిగా ఎన్నాళ్ళుంటావు. జీవితానికి తోడు అవసరం నువ్వు చిన్న వాడివికావు. నీ వయసు ఇప్పుడు 35 సంవత్సరాలు. ఇంకా పెళ్ళి ఎక్కువ రోజులు వాయిదా వేయడం బాగుండదు." అన్నాడు ప్రభాకర్ అనునయంగా.

"అవును ప్రభా! తోడు కోసమే నేనిప్పుడు ఆరాటపడేది కాని పెళ్ళి లాటరీ లాంటిది కదా అని భయం" అన్నాడు రమేష్. అసలైతే పెళ్ళెప్పుడు చేసుకుంటావ్? అని ప్రశ్నించే వాళ్ళ బాధ ఎక్కువై పోయింది.

ఒకప్పటి చేదు జ్ఞాపకాలు మనస్సును వెనక్కి లాగుతున్నా, తిరిగే జంటలను చూస్తే మనసేదోలాగుంటుంది. ఒక్కోసారి సినిమాలో ప్రణయ జీవితంలా గువ్వల జంటలా ఎగిరిపోవాలనుంటుంది.

మళ్ళీ అన్నాడు సాలోచనగా 'జయంతి దగ్గర్నుంచి జవాబొచ్చే సరికి ఎన్నాళ్ళు పడ్తుందో' అని. జయంతి వ్రాసిన ఉత్తరం అతని మీద ప్రభావం చూపించినట్లుగా తన మనసుకే తెలుస్తూంది. చాలా అర్జంటుగా సంసార సుఖాలను వడగట్టుకోలవాన్న తాపత్రయం కలుగుతున్నది రమేష్‌లో.

"ఏమో ముందు నీ పరధ్యానాన్నీ భరించలేక నేను సతమతమవుతున్నాను. ఉత్తరం వచ్చి ఒక గంటన్నా కాలేదు. జయంతి దేవి గారు నీ మనసులో తిష్ట వేశారు" అన్నాడు సరదాగా ప్రభాకర్.

"సారీ ప్రభా!" అన్నాడు రమేష్, ప్రభాకర్ వెళ్ళిపోయినాడు.

సరిగ్గా నాలుగో నాటికి జయంతి దగ్గర నుంచి జవాబు వచ్చింది.

శ్రీ రమేష్ గారికి నమస్సులు,

మీ ఉత్తరం అందింది. మీ లేఖ ద్వారా మీ నిరాడంబరత, హాబీలు, అలవాట్లు అన్నీ అర్థం చేసుకున్నాను. ఇన్నాళ్ళుగా నేను అన్వేషిస్తున్న వ్యక్తి మీరేనేమోననిపిస్తున్నది. కవిత్వం చెప్తున్నానని నవ్వుకుంటున్నారా? ఆడపిల్ల ఇట్లా మాట్లాడటమేమిటని విస్తుపోతున్నారా? నేను పసిపిల్లను కాను నా వయసు 30. లేత వయసు యవ్వనంలో లేచిపడే కెరటాల్లాంటి అనుభూతుల తాకిడులన్నింటినీ గడిచి ప్రశాంత చిత్త స్థైర్యాన్ని అలవరచుకున్న ప్రౌఢను. మీ హృదయాన్ని, మీ మూర్తిమత్వాన్ని మనసులో అంచనా వేసుకుంటున్న జయంతికి మీ అభిప్రాయాన్ని తెలుపగోరుతున్నాను.

జయంతి

రమేష్‌కి చాలా థ్రిల్లింగా ఉంది. మళ్ళీ పాతికేళ్ళ యవ్వనంలోకి వెళ్ళిపోయినట్లుగా ఉంది. మనసంతా చెప్పలేని అనుభూతులు. ఈ వయసులో తాను చూడని ఒక అమ్మాయికి ప్రేమలేఖ లాంటిది వ్రాయడం అనే ఆలోచనే చిత్రంగా ఉంది.

ఆలోచనలు, అనుభూతుల కలబోతలలో ఇద్దరి మధ్యా రెండు నెలల స్నేహవారధి- ఒకరినొకరు చూసుకోలేదన్న లోటు తప్ప చిర కాలంగా ఎన్నో జన్మలుగా అనుబంధం పెనవేసుకొన్న మిత్రుల్లా ఎన్నో లేఖలు, ప్రతి ఉత్తరం అనురాగ తుంపరగా, నీరెండలో వాన పడిన తర్వాత విరిసిన హరివిల్లులా-ఓహ్ జీవితంలో ఇంత మధురిమ ఉందా అని ఇప్పుడు క్షణ క్షణం రమేష్ ఆశ్చర్యపోతున్నాడు. ఆదర్శ దంపతుల్లా జీవితాన్ని కదతేర్చాలన్న ఆశలు, ఇద్దరి మనసుల్లోనూ ప్రణయ వీచికలు.

ఆమె చూస్తే అతని మనసులో స్పందన.

అతని ఉత్తరం చూస్తే ఆమె హృదయంలో ఎగిసిపడే ప్రేమ తరంగాలు.

ప్రేమలో ఇంత మత్తు ఉన్నదని రమేష్ అనుకోలేదు. ఎందుకంటే రమేష్ దాని జోలికెప్పుడూ పోలేదు.

సాన్నిహిత్యం పెంచుకొనే నెపం మీద ఉత్తరాలు కొనసాగినై. కానీ అతడు ఎప్పుడెప్పుడు ఆమె సన్నిధిలో కాలం గడపాలా అని ఆరాటపడ్తున్నాడు.

"జయంతీ!"

ఇక నేనీ ఎడబాటునూ, విరహాన్నీ భరించలేను నన్ను రమ్మంటావా లేక ఈ భక్తుడి ముందు ప్రత్యక్షమవుతావా.

నీ
రమేష్

ఆ ఉత్తరానికి జవాబుగానే జయంతి తాను గోల్కొండలో వస్తున్నట్లు వ్రాసింది.

జయంతికి మానసికమైన ఎదుగుదల లేని చిన్న వయస్సులో పెళ్ళైందట. విడాకులు తీసుకున్నారని వ్రాసిందెప్పుడో.

ఏమైనా ఈ కలయిక మాత్రం అపూర్వం, అద్భుతం కూడా.

ఉత్తరం ప్రభాకర్‌కి చూపించి స్టేషన్‌కి వెళ్దాం రమ్మంటే.

"మీ సమాగమంలో నా రాక, పానకలో పుడక...." అన్నాడు నాటక ఫక్కీలో.

"చాల్లే కవిత్వం- నువ్వు రాకపోతే నేనూ వెళ్ళను" అన్నాడు కినుకగా రమేష్.

ఇద్దరూ స్టేషన్‌కొచ్చారు. రమేష్ గుండె చప్పుడు తనది తనకే వినిపిస్తున్నట్లున్నది.

"ఏయ్ రమేష్ రైలు వస్తున్నది" ప్రభాకర్ అనడంలో ఆలోచనల్లోంచి బయటికి అడుగు పెట్టాడు రమేష్.

గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను అంత దూరం నుంచి చూస్తుంటేనే రమేష్ మనసు చిత్రంగా స్పందిస్తున్నది. చిత్రమైన అనుభూతులతో భాషకందని భావాలతో వివశమైపోతుంది.

రైలు స్టేషన్‌లో ప్లాట్‌ఫారం దగ్గర వేగం తగ్గి మెల్లగా ఆగింది రమేష్ నేత్రాలు తన జీవిత సహచరిణి కోసం అటూ, ఇటు పరుగులు పెడ్తున్నాయి.

నాలుగయిదు నిముషాల్లో అతని నిరీక్షణ ఫలించింది.

తగినంత ఎత్తు, లావు ఆకర్షణీయమైన ముఖ వర్చస్సు మళ్ళీ చూడాలనిపించే ఏదో అందం, చిరునవ్వుతో ఎర్ర చీరెలో రైలు దిగిన ఆ అమ్మాయిని చూస్తూనే రమేష్ గుండె లయతప్పినట్లయింది.

"ఆమె....ఆమె....నళిని....తన....విస్ఫారిత నేత్రాలతో విభ్రమంగా ఆమె వైపు చూస్తున్నాడు రమేష్.

జయంతి రమేష్‌ను సమీపించింది. ఆమె వదనంలోనూ అంతులేని ఆశ్చర్యం....అతను....అతను.... చంద్రం.

ఒకర్నొకరు మాటపలుకు లేకుండా చూసుకుంటున్న రమేష్ జయంతిలను, ఆశ్చర్యంగా చూస్తూ 'రమేష్' అన్నాడు ప్రభాకర్.

"ఏమిటిది"-అన్నాడు మళ్ళీ-అప్పటికి ఇద్దరు తేరుకున్నారు.

"జీవితంలో ఎట్లాంటి సంఘటనలు జరిగినా ఆశ్చర్యపోనక్కర లేదని మా జీవితం రుజువు చేసింది ప్రభాకర్ గారూ!...." అంది జయంతి ముందుగా.

అప్పటికే ప్రభాకర్‌కి సంగతేమిటో తెలియలేదు.

దాన్ని సూక్ష్మంగా తేల్చేస్తూ "మేమిద్దరం ఒకప్పటి భార్యాభర్తలం" అన్నాడు. ఇప్పుడు షాక్ తినడం ప్రభాకర్ వంతయింది. కానీ వెంటనే అతనిలో భయం ప్రవేశించింది. ఇంతదూరం సవ్యంగా నడచిన కథ విషాదాంతమవుతుందా అని.

కానీ తలెత్తి పరిశీలించిన ప్రభాకర్‌కి వాళ్ళ ముఖాలు ఒకరిపట్ల ఒకరికి వారిలో పెరిగిన ఆత్మీయత, ఆకర్షణ, ఆరాధన, గత స్మృతుల పరంపరల ఒరవడిలోనైనా తళుక్కున మెరిసినై. ఇప్పుడు నళిని రమేష్‌చంద్ర ఒకరి చేతిని మరొకరు పట్టుకుని స్కూటర్ స్టాండు వైపు నడుస్తుంటే కథ సుఖాంతమయిందనుకుంటూ నిట్టూర్చి బస్ స్టాండు వైపు పరుగెత్తాడు ప్రభాకర్.

(ఆంధ్రప్రభ దినపత్రిక 28-8-'85)

## దేముడి నోటీసు - ముగింపు

యిరుగు పొరుగు దేశములు యుద్ధము చేసికొనుట జరుగునని తెలియునది. ఇచ్చట నివసించు స్థిర చరాస్థ్యధికార బలముగల వారికిది మా కనుగ్రహము.

నిజమునకు నాల్గవ వర్ణమని, వర్ణ రహితమని చెప్పబడు నాలుగైదు తరగతుల దేశములు పై మూడు వర్ణముల యందుండుకొన్న అంతర్దేశములని గ్రహించెడిది. వగా వీటికి వేరే ఎల్లలుండవనియు, ప్రతి దేశమునందు అధిక, మిగిలి జనములు ఈ అంతర్దేశము లనబడు సమాజములలో పై వర్ణపు దేశములలోని ధన బలవంతుల జీవితములు సుగమము చేయు నిమిత్తమై మానవ మాత్రులుగాను, మానవాధములు గను సృష్టించబడిరని యెరుగునది. ఈ అంతర్దేశీయుల ముఖ్య ధర్మము అవమానములు భరించుట - అత్యధిక దారిద్ర్యము మోయుట. మూడవ వర్ణపు అంతర్దేశములలో పుట్టి పెరిగి పాకీ పనులు చేయు నిమిత్తమును, చవకబారు కూలి పనులు చేయు నిమిత్తమును జీవించువారును, చుట్టుప్రక్కల గల ప్రథమ వర్ణపు దేశములకు దొంగతనముగా వలస వచ్చి, సందులలో పందుల వలె - మురికి కాలువలపై దోమల వలె జీవించెడి మనుషులనే వర్ణ రహిత దేశీయులుగా ఎరుగవలె. బ్రతికి యుండగనే చీము నెత్తుళ్ళ వైతరిణిలో పడి నికృష్టముగా జీవితము వెళ్ళమార్చుట ఈ అంతర్దేశీయుల ధర్మముగా తెలియవచ్చినది.

ఇప్పటికే ఈ నోటీసు చాలా నిడివి అయిపోయిన కారణమున యిక ముగించుటకు నిర్ణయము. కాని ముగించు ముందొకమాట అనవలయును. బలవంతుల సేవకే అంకితమయిన మాకు ప్రార్థనలు జరిపి మమ్ములను మొహమాటములో పెట్టుట మానివేసి దరిద్రులు, బలహీనులు,, బలవంతుల ఎదర నిలిచి - "మీ దేముడిని - మిమ్ము కూడా మేం తోసి రాజంటున్నాము. మీ యిష్టము వచ్చినట్లు చేసుకోండి. మీ అస్త్రములకు మేము భయపడము. చస్తూ బ్రతకడం కన్నా చచ్చి బ్రతకడం మేలు. కానివ్వండి. మీరు తయారు చేసిన అణు బాంబులు, ఉదజని బాంబులు పేల్చండి? లేదా సృష్టి ధర్మం అంటూ మీరు చెప్పుకొచ్చే హెచ్చు తగ్గులు తొలిగించి, మనుషులందరూ సమానమైన అహనజత్వమే నాగరికత అనండి. అలాంటి సంఘం సృష్టిద్దాం. లేదా అందరం కలిసి చావే పంచుకుందాం" అని బరితెగించి పోరాడదల్చుకుంటే ఆపడం ఈ దేముడి తరం కాదని యిందుమూలాన ప్రకటితం.

ఇక సెలవు?
ఇట్లు
దేముడు వ్రాలు

(ఆంధ్రప్రభ నుండి)

## మళ్ళీ వచ్చింది కోకిల

మళ్లీ వచ్చింది కోకిల
తోటల్లో తిరిగే షోకిల,
తెచ్చింది పాథేయంగా ఒక మూట
ఈ బాటసారికి తన తియ్యటి పాట—
ఎంత అందంగా పూచాయి అడవిచెట్లు
గిరుల కురుల్లో, గోమేధికాలు కురిసినట్లు,
తెచ్చి పెంచుకోడానికి ఇల్లు లేదు
ఎదలోనే వేసి పూలు పూయించుకుంటా—
ఆ పూలమీద ఎగిరేవి పీతాకోక చిలుకలా
గాలికెగిరే రంగుకాగితాల ముక్కలా,
ఒక వేళ, కాలపు దుమారాని కెగిరిపోయే
తిరిగి రాని యెలబ్రాయపు కలలేమో—
కావలసింది వెదకడానికే బ్రతుకంతా వెచ్చించావు
వెదికింది దొరికేసరికి బ్రతుకు సగం అయిపోయింది,
విధి ముళ్ళదండ మెడలోవేసినా
ఎదనిండా మధువు నింపుకుని
ఎదురొస్తావు చిరునవ్వుతో
చికిలి పిట్టల ఆటలు చిగురుకొమ్మల్లో చూస్తావు
పువ్వులతో చిరునవ్వులు కలుపుతావు.

వెన్నెల పూసుకుంటావు. వేడుక చేసుకుంటావు
పుప్పొడిలో పొర్లాడి వచ్చిన తుమ్మెదలా ఉంటా వెప్పుడూ—
రాళ్ళని రొట్టెలుగా మార్చాలంటావు.
కన్నీళ్ళని కలువల కొలను చెయ్యాలంటావు
నిట్టూర్పుల్ని కుసుమ కింజల్క మైత్రీకషాయ
కిశోర మారుత వీచికలుగా మలచా లంటావు—
ఇలా కలలెన్నో చిగురుకొమ్మల్లో
చిలకల్లా ఎగురుతుంటే
నడుస్తుంటావు; నది దారిలోనే
ఆకాశపు గుండె జేవురించి
ఎప్పుడు సూర్యుడు గాయంలో కండలా
కొండల కంటుకుంటాడో
అప్పుడు చీకటితెర వాలుతుంది.
ఈ లోకం కల విలువ, నీవు మోసే శిలువ;
కానీ దేవుడెదురై ఈ ఋతువులో
ఏం కావాలంటే...
పిడికెడు వసంతా లందరికీ భిక్ష పెట్టమంటావు
నీకుమాత్రం ప్రేమించే పెదవులు చాలు నంటావు—

— గుంటూరు శేషేంద్ర శర్మ

## ప్రకృతి

ఏమైనా ఆమనికే బాగా తెలుసు
ఏ మైనా ఏ రాగం ఆలపించాలో
ఏ గండు కోయిల పండుగ పాట పాడాలో
ఏ రెండు హృదయాలు ఒకటి కావాలో
పువ్వు లెప్పుడు నవ్వాలో
పులకింత లెప్పుడు కలగాలో
మసక మసక చీకట్లూ
మల్లెమొగ్గలూ ఎప్పుడు నేస్తం కట్టాలో
ముసిముసి నవ్వులూ గుసగుసలూ
మునిమ్రేళ్ళతో ఎప్పుడు కలవాలో
ఇసుక తిన్నెలమీద చిరుగాలి
కొసరి కొసరి ఎప్పుడు ప్రసరించాలో
పండువెన్నెల కడలి తరగలకు
వెండి మలామా ఎప్పుడు పూయాలో
మొయిలుపరదా వెనుక జాబిలి
మొగ మెప్పుడు చాటు చేసుకోవాలో
ముద్దొచ్చే అమాయకత్వం
ముచ్చటైన పాశవికంగా మారేమైము
అనురాగం అతి తారస్థాయికి చేరే క్షణం
ఆమనికే ఏమైనా బాగా తెలుసు.

— ఆరుద్ర

## క్రొత్త కోకిల

క్రొత్త కోకిల గొంతు విప్పి
కోటి వేణువు లూదెనే!
గున్నమావుల గుండె లన్నీ
వెన్నవెన్నై కరిగెనే!
పద్య కవితల పద్మవనులు
వచన కవితల వరిపొలాలు
గేయ సుందరవాణి చల్లని
చాయలో విశ్రమించెనే!
పల్లవములా? కావు కావవి
భావి రుతువుల ప్రాభవములే!
కారుచెంపలు, గాలివానలు
కత్తిదూసిన ఫలితమేమే?
క్రొత్త కాలిడి నప్పుడెల్లా
ప్రాత బుసకొట్టుచునె యుండు;
నిత్య శంఖావర్తి విధి ఇది,
నీది నిచ్చెన మెట్ల పథమే!

— బోయి భీమన్న

## మూడు పువ్వులు: ఆరు కాయలు

తీగలు సాగిన
తీరులు ఇంతే, ఇందే—
ప్రేమలు ప్రాకిన
వెల్గులు నిండుగ మహికే, మదికే!

పూవులు పూచిన
తావులు కొంతే, సుంతే—
గుండెలు విరిసిన
పండుగ సంతత మిలకే, కలకే!

కాయలు ముగ్గిన
గరిమము క్షణమే, తృణమే—
బ్రతుకులు పండిన
పరువము స్థిరముగ భువికే, దివికే

— నార్ల వేంకటేశ్వరరావు

## మధుతోరణం

పోతున్నది పాత యుగం— పోనీ, పోనీ
వస్తున్నది కొత్త తరం— రానీ, రానీ
దిసమొలలై ఉన్న లతా నికరమ్ములకు
కుసుమాలే వసనావళి కానీ, కానీ

నైరాశ్యం అలముకునే నర హృదయంలో
నవ తిమిరం పరచుకునే గిరి వదనంలో
తరుణారుణ దావానల కీలావళులు
చెలరేగుట బింబించును నవ కవనంలో

పరిణామం తప్పదనే కోయిల పాట
విరబూయుట సహజమనే మామిడి తోట
వద్దన్నా, కద్దన్నా, ఎవరేమన్నా
వినిపించును, కనిపించును మన కేటేట

మండిపడే జండాతో ఒక పాలాశం
గింజుకునే గుండెలలో ఒక ఆవేశం
ఉల్లోలం, కల్లోలం ఉండే రీతి
ఉల్లేఖించాలనుటే కవి ఆదేశం

పొరపాట్లను చేస్తుందీ నవ యౌవనము
రహదారిన పోతుందీ నవ జీవనము
ఈ తరము, ఈ జనము కోరే దేమో
తెలుసుకునే తలపుంటే అదె సద్గుణము

మరుభూముల వెలయాలీ నవ నందనము
శ్రమజీవులు పొందాలీ అభినందనము
సమవాదం మన వేదం కావాలంటే
జనులందున రావాలీ పరివర్తనము

అనురాగపు విరజాజులు విలసిల్లాలి
హృదయంలో సౌగంధ్యం వెదజల్లాలి
మధుమాస ప్రథమోదయ మంగళ వేళ
సౌహార్దపు విరితేనెల జల్లు పడాలి

— దాశరథి కృష్ణమాచార్య

## మాధవహేల

కష్టాలవలె ముసురు కారుమబ్బుల దాటి
దుఃఖాలవలె జారు తుహినధారల దాటి
పశువాంఛవలె రేగు శిశిరానిలము దాటి
మరల ఏతెంచితివ, మధురమధుమాసమా!

మన్మథధనుర్ముక్త మల్లికాహాసమా!
చూపుతోనే గుండెలో పొగలు రేగించు
గ్రీష్మరాగిణికొరకు కేలుసాచగ లేక
నవ్వుతోనే బ్రతుకునందు మంచులు దించు

హేమంతభామతో జాముగడుపగ లేక
మ్రోడువడిపోవు నాలో మోదుగుంబూల
కాగడా లెత్తిన జగన్మోహినివి నీవు
రాగమాధ్వీకధారావాహినివి నీవు.

నీ పరిమళస్ఫీతనిశ్వాసలహరితో!
పొగచూరు గుండెలో పొందామరలు పూచు.
నీమరందస్నాత నీలదృఙ్మాలతో
ఇగమువట్టిన మెడద నిగురుమంటలు లేచు.

నీ వగ్నిశీధుపుంజీభూతరూపమవు
ఈవు చల్లనిజ్వాల లెగబోయు దీపమవు,
మావిచిగురులు మేసి మత్తిల్లుకోకిలల
చేదుగొంతుకలందు స్వాదుగీతులు లేపి,
శిశిరవిషమారుతవిశీర్ణ వృక్షాంగనల
దిసమొలలలో హరితవసనాల నందించి,
వెన్నుపోటులగాని వినని మానవకోటి
పువులచిరునవులతోడ వశీకృత మొనర్చి,
భువిని నందనవనమ్ముగ మార్చు ఆమనీ!
కవిహృదిని పలికించు గంధర్వభామినీ!

సి. నారాయణరెడ్డి

గతంలోని వసంతం: !!!!!!

## ఉగాది గీతి



గీ. తెలుగు ముంగిళ్ళ మంగళ దీప్తి గూర్చి
పైరు పంటల బంగారు వన్నె దీర్చి
మధుర మధుమాస కలిత సంపద వెలార్చి
వచ్చె పచ్చ పచ్చగ నూత్న వత్సరాది

గీ. మొగ్గ దొడికిన మల్లెల బుజ్జగించి
మూగ కోయిల గొంతులో రాగ మొలికి
వేపకొమ్మల ముత్యాల వెలుగు చిలికి
వచ్చె తెలుగుల నూతన వత్సరాది

గీ. యువత డెందములకు ఉత్తేజమలరించు
వెచ్చదనముతోడ ముచ్చటించి
నవత కాస్పదమ్ము నవు పచ్చదనముతో
బాంధవమ్ము నెరపు పండుగ యిది

గీ. గండు కోయిల పాటలో నుండు మురువు
పండు వెన్నెల తేటలో నిండు నిగ్గు
పండుగల దండలో క్రొత్త బొందు మల్లె
అనగ విలసిల్లు నవ వత్సరాది శోభ

గీ. చివురు తీరున చరితము నవక మెసగ
విరుల చందాన గుండెలు పరిమళింప
మానవాళి జీవితము ఆమని విధాన
ఆమెతలు చూరలిచ్చు ఉగాది వేళ?

— వేముగంటి నరసింహాచార్యులు

## మళ్ళీ మధుమాసం

చూత పల్లవముల
లేత కషాయమ్ము
గావించె కోయిల గాత్ర శుద్ధి

విరుల గిన్నెలలోన
నురగ లెత్తెడి తేనె
కదలించె గండు తుమ్మెదల బారు

పడతి పయ్యెద గాలి
పడుచు గుండెల తాకి
తొలకరించె మరుల కులుకు వాన



శీతాంశు కిరణాలు
సింధువు చుంబించి
పొంగించె లహరుల నింగిపైకి

పూల బాణాల నొక కేల పుచ్చుకొనుచు
చెఱకు వింటికి సంధించి శ్రీఘ్రగతిని
చైత్ర రథమున రతి రాజు ధాత్రిపైన
హరిత విప్లవ దీక్షతో నరుగుదెంచె

— ఓలేటి శ్రీనివాసరావు భాను

## చైత్ర రథం



జలపాతాల సంచలనాల సొరు
స్వప్న సౌధాల సోయగాల తీరు
తారాగణాల దరహాసాల బారు
సార సాహిత్య సంగీతాల జోరు
రమణీయంగా తనలో గర్భితం చేసికొని
రాజసాన్ని అడుగడుగునా రంగరించుకొని
తేజోమయ రేఖలను దిద్దుకొని
స్నేహ సౌభాగ్య సౌజన్యాలు పండించుకొని
సాహసాన్ని ఊపిరిగా
సంబరాన్ని చైతన్యంగా
అనుక్షణం ఆస్వాదిస్తూ
అనుభూతులను విశ్లేషిస్తూ
ప్రతిఫలింపజేస్తూ మనోరథం
పయనమై వస్తోంది చైత్ర రథం

ప్రతి పత్రం ప్రమదావనమై
ప్రతి చివురు రసోల్లసితమై
ప్రతి పుష్పం నవనందనమై
ప్రతి ఊహ మందారంబై
ప్రతి చూపున తేనెల సోనను
ప్రతి మాటల పువ్వుల వానను
కురియిస్తూ మురియిస్తూ
కోరికలను తెరలను తీస్తూ
గొంతులోన కువకువలాడే
కోటి కోర్కెలను ధ్వనియిస్తూ
ఏటి యేటి కొక క్రొత్తదనంతో
మాటి మాటికొక మధుర దీప్తితో
దివ్యత్వానికి తీపి గుర్తుగా
నవ్యత్వానికి నాంది దీప్తిగా
కలల వెలుగుల జిలుగులలో
క్రాంతిని శాంతిని కలిగిస్తూ
ప్రకటిస్తూ పావన పథం
సాగి వస్తోంది చైత్ర రథం

— అచ్యుతుని సత్యవతి

## చైత్ర రాగం

ఒక్క నూత్న శోభ ఉదయించి వ్యాపించె
ప్రకృతినెల్ల; పారవశ్య భావ
కాంతి నవ వసంత గానమై చెలరేగె
మెరక నవ్వె, గడ్డి పరక నవ్వె!!

ఓడినట్టి చూపు మోడయ్యె నిన్నటి
వరకు, నేడు పచ్చబడి హసించె
అన్ని రుచులు కోర్కె కాహ్వానములు పంపె
కానిదేది? వెంట రానిదేది?

చివురుటాశల సంధ్యలు చిక్కబట్టు
కటిక చీకటి కోయిలల్ కాలుదువ్వె
గాన దీపమ్ము వెన్నెల వాన కురిసె
తడిసె ఈ వృద్ధ లోకమ్ము తరుణ దృష్టి!!

నవ్వులో చేదు నిండిన నాయకాళి
చేదులో నవ్వు పండిన స్వాదుజనులు!
పొగరు వగరుల తీయని పులుపులైరి
గుండెను ఉగాది పచ్చడి కొల్లగొట్టె!!

లెమి కాకలి యెక్కువ, కామితములు
తీరుటెన్నడు? మనసు శాంతించుటెపుడు?
కలిమి తలపుల చైత్ర చక్రాంకితముగ
ఒక్క మెరుపై మెరిసి బ్రతికున్న చాలు!!

—ఆచార్య తిరుమల

INVESTMENT MANAGEMENT

## STOCKS, BONDS & OPTIONS

## DISCOUNT BROKER



*Gives*

**FULL-SERVICE**

1. Investment Information
2. Savings on Commissions
3. Retirement Accounts: IRAs & KEOGHs

**Vaikunta Murty Gulivindala**

**WILLIAM M. CADDEN & CO.**
100 WALL STREET, 21st Floor, New York, New York 10005
**800-221-2889 MURTY 212-747-5018**
MEMBER, NASD / SIPC

CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

## NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

BOJEDLA & COMPANY
PUBLIC ACCOUNTANT

Corporate Taxes — Partnership Taxes

Individual Taxes — Investment Analysis

AND

Tax Planning

CALL FOR AN APPOINTMENT

(914) 963-5280 (Between 9 AM - 3 PM)

(914) 968-9482 (Between 7 PM - 12 AM)

"SERVICE OFFERED AT OUR BEST"

R.K. VIDEO DUB
PAL • NTSC • SECAM

**PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:**

## DIGITAL SYSTEM

**PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")**

**ASK FOR BELANI**

**R.K. VIDEO DUB, INC.**
60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
**(718) 639-2881 • (1-800) 851-8514**

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.



DIGITAL COMPUTERIZED MACHINE

**ASK FOR LILU SAM AND RAJ (718) 803-1013**

**WE DO VIDEO COVERAGE OF WEDDINGS**
**$35 — ½ Hour (min. 3 Hrs.)**

**SPECIAL OFFER**

## GET $5 OFF

**Regular Price of $39.95 per tape up to 3 hours WITH THIS COUPON**
(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

**EXTRA COPY $15 ONLY**

# "ఇండియా నానీ" ....

డా॥ నందివాడ పుతలీ కృష్ణమూర్తి
STATEN ISLAND, NEW YORK.

జీవితం చాలా చిత్రమైంది. ప్రతి మనిషి జీవితమూ సుఖదుఃఖాల కలయికే అయినా వాటి నిష్పత్తిని బట్టి మనిషి అదృష్టాన్ని అంచనా వేయవచ్చు. ఒక్కోసారి తెలుగు సినిమాల్లో లాగా సుఖాంతమైనా, విషాదాంతమైనా కూడా రక్తి కట్టక పోవచ్చును. ఎవరి సంగతీ ఎందుకు? నేను మాత్రం అదృష్టవంతురాలిని అనుకుంది సీతమ్మ.

ఆమె అలాగనుకోవడానికి కారణం లేకపోలేదు. ఇందుపల్లి దాటి వేరెన్నే ఊర్లూ. ఇవాళ వాషింగ్టను వచ్చింది. విమానంలో లాగ ఆమె ఆశలూ ఆకాశాన్నంటాయి. పట్టణ పరిశుభ్రత, కార్లు, ఇంట సదుపాయాలూ చాలా అద్భుతమనిపించాయి. కొడుకూ, కోడలూ చెరో కారులో వెళుతూంటే చాలా గర్వంగా వుండేది. కానీ, శేఖర్ "ఇవన్నీ ఇక్కడ మామూలే" నన్నప్పుడు కాస్త చిన్నబోయింది మనస్సు. ఇందుపల్లిలో కారున్నది ఎం.ఎల్.ఏ. కి మాత్రమేగదా! అలాంటి ఐశ్వర్యాలేమెకెన్నో! రాత్రి తప్ప అన్నం తినరు శేఖర్, శారద. పొద్దున్న కాసిని పాలు త్రాగి పోతారు! ఎంత శ్రమపడతారు! తీరుబడే లేదు. ప్రక్కింటికి కూడా ఫోను చేయందే వెళ్ళరు. సరిగదా! మొన్న శేఖర్ స్నేహితుడు, తనకీ తెలిసినవాడే, "అల్లం ఉన్నాడా" అనడిగాడు. ఆశ్చర్యపోయింది మళ్ళీ. కొడుకు విశదంగా చెప్పాడు. శారద నవ్వింది... ఆ! తెలిసింది ఉత్తరాదివ అంతేగా! మనకి తెలీక అవే పేర్లనుకుని గాంధీ, నెహ్రూ అని పేర్లు పెట్టుకుంటున్నాం పిల్లలకి! మీ పేర్లూ అంతే" అంది.

కోడలంటే ఎంతో అభిమానం సీతమ్మకి. పాపాయికి చెప్పిన మాటలు, పాటలు విని కొడుకూ, కోడలూ ఆనందిస్తోంటే ఆమె కెంతో తృప్తిగా వుంది. కానీ, భర్త కూడా వస్తే ఎంత బాగుండేది అనుకుంది. "నాక్కూడా బాగుంటుంది సీతా! ఈ వరండాలో ఈజీ చెయిర్లో కూర్చుని సిగరెట్టు త్రాగుతూ, మల్లెపందిరి, ఆకాశం చూస్తూంటే హాయిగా వుంటుంది. నీకు నచ్చితే వస్తాలే." నాలుగు నెలల తరువాత వ్రాయినే ఉద్దేశ్యం అన్నాడు. ఎందుకన్నాడో అలాగ అనుకునేది. కొద్ది రోజుల తేడాలో జరిగిన రెండు సంఘటనలలో ఆమెలో మార్పు వచ్చింది.

ఒకనాడు శారద స్నేహితురాలు లలిత వచ్చింది. ఆమెప్పుట్టిల్లు రేపల్లె. కబుర్లయ్యాక శారదనడిగింది నెమ్మదిగా ఆమెవరూ అని. "మా అత్తగారే"ని జవాబిచ్చింది శారద. "నిజమా! అల్లం అంత చక్కగా ఉంటాడు. ఈమె ఇలాగుందేమిటి? ఇండియాలో లాగా దరిద్రం కొట్టొస్తూ." అంది లలిత. శారద నవ్వింది. "మీ వాళ్ళు పేదవాళ్ళా?" "పరవాలేదం"ది శారద. సీతకి వెంటనే ఏడుపు వచ్చింది. సన్నగా నల్లగా వున్నమాట నిజమే. కానీ, చక్కని దంటారందరూ! మరి ఈవిడకి ఇలాగ కనిపిస్తున్నా, నాకున్న పొలం, నగలూ వీళ్ళకెలాగ తెలుస్తాయి! అని బాధపడింది. అంతకన్నా హీనమైన మాట ఆమె చెవిన పడింది. "ఏదో పిల్లని బాగానే చూస్తోంది కదా! ఉండనీ! బేబీ సిట్టరుతో పని లేకుండా వుంటున్నాం. అందుకనేగా తీసుక వచ్చాం!" అంది శారద. సీతకు వాంతి వచ్చినంత పనయింది.

ఇంకోమాటు లక్ష్మి వచ్చింది. పాపాయిని పిలుస్తే వెళ్ళలేదు. సీతమ్మ వెనక్కే దాక్కుంది. "ఇలాంటి ట్రైనింగ్‌లో పాడవుతారు శారదా! మొన్న పార్టీలో తెలుగు పద్యం చెప్పిందట మీ పాప! తెలుగు తప్పరాదా?" అంది. ఆనాడు ఇంట్లో చిన్నసైజు వాగ్యుద్ధం జరిగింది. శారదా శేఖరులకు. పిల్ల పెంపకం బాగా లేదన్నట్టు మాటాడింది శారద. తెలుగు మాన్పించాలంది. నలుగురెదుటా తెలుగులో మాట్లాడ్డం ఏముంటుంది. శేఖర్ తెలుగువాళ్ళ దగ్గర మాటాడితే మనవారు వెళ్ళి వచ్చినట్టుంటుంది అని, అమ్మ ఏమనుకుంటుంది అలాగంటే అని నిలదీశాడు. "అదే నేననేది. బొంబాయి నుండి "నానీ"లు వస్తారుట. వాళ్ళతో మనకు మొహమాటం వుండదు!" అని అంది. "అమ్మ వెళ్ళాక చూద్దాం లెద్దూ" అన్నాడు బద్ధకంగా. సీతమ్మ ఇదే అదననుకుని "నాకు వెళ్ళాలని ఉంది"రా అదిగాక పంటల రోజులు మీ నాన్న ఒక్కడూ చూసుకోలేడు" అంది. "అత్త వస్తుంది లేమ్మా." అన్నాడు శేఖర్. "కాదు లే వెళ్ళాలి" అంది సీతమ్మ ఎటో చూస్తూ. "ఆవిడ నిబ్బంది పెట్టకండి" అంది శారద. "ఇంకో నాలుగు నెలలుండమ్మా. తర్వాత వెంకట్రావుకుత్తరం వ్రాస్తా. వాళ్ళమ్మని పంపమని." అన్నాడు శేఖర్. "అతనెవరూ" అంది శారద. "అదేమిటి" అంది సీతమ్మ. "క్రిందటి మాటు నేను ఇందుపల్లి వచ్చినప్పుడు వెంకట్రావు వచ్చాడు. అతను నా క్లాస్‌మేటు. చిన్నప్పుడే చదువు మాని బట్టల దుకాణంలో గుమాస్తాగా చేరాడు. దానితోడు పెళ్ళయింది. మన సీమాకి మూడో ఏడా? వాడి కూతురికి పదహారో ఏడు. ఇంకా ముగ్గురున్నారు. క్రిందటి మాటు గొడవ పెట్టాడు. బాబ్బాబు! నన్ను నీతో తీసుకెళ్ళరా! ఏ ఉద్యోగమైనా చేస్తానని. నేను చెప్పాను అంత సులభం కాదని. అప్పుల్లో ఉన్నాను బ్రదర్. సిగరెట్టు, సినిమా రెండూ ఖరీదైపోయాయి. ఎలాగైనా కనికరించు అంటే నేనే చెప్పాను. నీకన్నా, మీ అమ్మకి ఉద్యోగం సులభమని. వాడూ విన్నాడట బొంబాయి నానీల గురించి. తప్పైనా శలవుపెట్టి ఒక ఏడాది వచ్చి బేబీసిట్టింగ్ చేస్తానని. వాడి ఆఫీసుకు ఫోను చేసి కనుక్కుంటాను."

సీతమ్మ అంది, "ఆ పని చెయ్యి. వాడికి ఇంటిమీదప్పుంది. నాకూ వెళ్ళాలని వుంది. రేమకన్నా నా చదువే ఎక్కువైనా ఆమెని నేను కంటికి కానలేను" అని జరిగింది చెప్పింది. "మీరు స్కూలు ఫైనలు చదివారా? చదువుకున్నవారిలా కనిపించరేం." అంది శారద విస్తుపోతూ!

"అమ్మ పేపరు చదవడం నువ్వు చూడలేదా! ఛీ: ఏం మనుష్యులు" అన్నాడు. తల్లి బాధపడడం కష్టంగా వుంది తనికి. అమెరికాలో వున్నా మనని అమెరికన్లు అనరు. "బ్లాకు"లనే అంటారు. మనం వారితో సమానమని అమెరికా ఎప్పుడూ అనుకోదు." అన్నాడు కసిగా. "సరిలే. చూడబోతే నువ్వు ఇండియా వెళ్ళేటట్టున్నావు." అంది నిరసనగా శారద.

సీతమ్మ రెండు మూడు సార్లు శేఖరానికి తన ప్రయాణం మాట గుర్తు చేసింది. తల్లి నిర్ణయం చేసుకున్నాడు శేఖరం. వెంకట్రావుకుత్తరం వ్రాసి ఇండియాకు వెడుతున్న స్నేహితుడికిచ్చాడు. ఆదివారం నాడు వెంకట్రావుకు ఫోను చేసి మరీ చెప్పాడు. మా అమ్మ నాకోసం ఏదేనా చేస్తుంది. నీ అమ్మ ఉండగా వస్తే కాస్త బాగుంటుందనుకుంది." అన్నాడు వెంకట్రావు.

తులశమ్మతో తన మనస్సు విప్పి చెప్పలేకపోయింది సీత. "మళ్ళీ కలుద్దాం మన ఊళ్ళో ఏడాది తరువాత!" అని చెప్పిందే వెళ్ళబోయేముందు? నా బ్రతుకు తెలుగు సినిమా లాగే అయింది అనుకుంది తిరుగు ప్రయాణంలో విమానం ఎక్కాక! ....

(మరో ఇండియా నానీ కథ మరోసారి).




- **22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
- **CHAINS, COINS etc.**
- **PEARLS • CORAL**
- **JADE • GARNET**
- **CRYSTALS etc.**

- **FASHION JEWELRY SETS**

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432

CALL SHANTA BHAT • 718-591-5154

---

# Message to Non-Resident INDIANS WORLDWIDE

**YOU CAN EARN INTEREST ON NRI DEPOSITS IN INDIA**

**UPTO 17.92% PER ANNUM ON YOUR NON-RESIDENT RUPEE (NRE) DEPOSITS**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**UPTO 11.34% PER ANNUM ON FOREIGN CURRENCY NON-RESIDENT (FCNR) DEPOSITS**
(Yield for a 3-year deposit with reinvestment plan)

The deposits are:
- Repatriable.
- Free of income tax and wealth tax in India.
- Free of gift tax for gifts to close relatives.

There are various attractive schemes to suit individual needs.

For details and personalized service contact any of our nearest overseas branches or any of our 1701 branches in India.

Effective FCNR Rates From August 1, 1988 US$

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 1 Year | 9.50% | 9.73% |
| 2 Years | 9.75% | 10.49% |
| 3 Years | 10.00% | 11.34% |

**बैंक ऑफ़ इंडिया** (भारत सरकार का उपक्रम) **Bank of India** (Government of India Undertaking)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India.

Call for Further Information
Our Toll-Free Number: **1-800-232-2828**
(Outside New York)

IN U.S.A. and WEST INDIES contact:

**NEW YORK BRANCH**
277 Park Avenue
New York, NY 10172
(212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
555 California Street
Suite #4444
San Francisco, CA 94104
(415) 956-6326

**WEST INDIES BRANCH**
P.O. Box 694
Grand Cayman
Cayman Islands
West Indies

# వంశీ-బర్కిలీ పదవ ఫిలింఅవార్డుల ప్రదానం



కృష్ణకుమార్ నుంచి అవార్డులనందుకుంటున్న చిరంజీవి, దాసరి, భానుప్రియ, కోడి రామకృష్ణ, శ్రీలక్ష్మి, ఎం.వి. రఘు, ఆంధ్రా ప్రింటర్స్ లిమిటెడ్ బిజినెస్ మేనేజర్ ఎస్. వెంకటేశ్వర్లు

తెలుగు చలనచిత్రరంగంలోని ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులకు అవార్డులను ఇచ్చి ప్రోత్సహిస్తున్న సాంస్కృతిక సంస్థల్లో వంశీ-బర్కిలీవారికి ఒక విశిష్టతఉంది. ఈ సంస్థ తొమ్మిదేళ్ల నుంచి ఈ అవార్డుల సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తోంది. ఆరకంగా తన పదవ ఫిలింఅవార్డుల ఉత్సవాన్ని ఫిబ్రవరి 26న సికిందరాబాద్‌లోని రైల్‌కళారంగ్‌లో ఏర్పాటుచేసింది ఆ సంస్థ.

సరిగ్గా సాయంత్రం ఆరుగంటలకు మిమిక్రీ, జానపద, నృత్యకార్యక్రమాలతో ప్రారంభమైన ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర సమాచార, ప్రసారశాఖమంత్రి కృష్ణకుమార్ జ్యోతిని వెలిగించడంతో అవార్డుల కార్యక్రమం ఆరంభమైంది. ఈ సభకు చిత్రనిర్మాత, సెన్సార్‌బోర్డు సభ్యులు టి. సుబ్బరామిరెడ్డి అధ్యక్షతవహించారు. వంశీసంస్థ స్థాపకుడు వంశీరామరాజు ముఖ్యఅతిథులనూ, అవార్డు విజేతలనూ వేదికపైకి ఆహ్వానించారు.

ఈసారి వంశీవారి ప్రథమ, ద్వితీయ ఉత్తమ చిత్రాల అవార్డులు 'కళ్ళు', 'అభినందన' చిత్రాలకు లభించాయి. మిగతా అవార్డుల వివరాలు: ఉత్తమనటుడు చిరంజీవి (రుద్రవీణ), ఉత్తమనటి భానుప్రియ (స్వర్ణకమలం), ఉత్తమ దర్శకుడు దాసరి నారాయణరావు (బ్రహ్మపుత్రుడు), ఉత్తమ ప్రశంస దర్శకుడు కోడి రామకృష్ణ (ఆహుతి), ఉత్తమ ప్రశంస నటుడు చంద్రమోహన్ (ఓ భార్యకథ), ఉత్తమ ప్రశంస నటి అశ్విని (స్టేషన్‌మాస్టర్), ఉత్తమ సంచలన నటుడు రాజేంద్రప్రసాద్ (స్టేషన్‌మాస్టర్), ఉత్తమ సంచలన నటి జీవిత (ఆహుతి), ఉత్తమ సహాయనటుడు నూతన్‌ప్రసాద్ (రావుగారిల్లు), ఉత్తమ సహాయనటి శ్రీవిద్య (ఇంటింటి భాగవతం), ఉత్తమ హాస్యనటుడు సాక్షిరంగారావు (స్వర్ణకమలం), ఉత్తమ హాస్యనటి శ్రీలక్ష్మి (స్వర్ణకమలం), ఉత్తమ నేపథ్య గాయనీగాయకులు యస్.జానకి, యస్.పి.బాలసుబ్రహ్మణ్యం (అభినందన).

వీరిలో చిరంజీవి, భానుప్రియ, దాసరి, కోడి రామకృష్ణ, శ్రీలక్ష్మి, యల్.ఆనందరావు ('కళ్ళు' నిర్మాత), ఆర్.వి.రమణమూర్తి ('అభినందన' నిర్మాత) మాత్రమే ఈ కార్యక్రమానికి విచ్చేసి సుబ్బరామిరెడ్డి సమక్షంలో కృష్ణకుమార్ చేతులమీదుగా అవార్డులు స్వీకరించారు. మిగతా నటీనటులు ఎవరూ ఈ సభకు హాజరుకాలేదు. కానీ ఇటీవల షూటింగ్ ప్రమాదంలో గాయపడి సభకు హాజరుకాలేక పోయిన నూతన్‌ప్రసాద్ తరపున ఆయన బంధువు అవార్డును అందుకున్నారు. ఇకపోతే వంశీబర్కిలీ ప్రత్యేక అవార్డుల విభాగంలో 'కళ్ళు' చిత్రానికి దర్శకత్వం వహించిన నూతన దర్శకుడు యం.వి.రఘుకూ, అదే సినిమాలో నటించిన నూతన నటీనటులు రాజేశ్వరి, శివాజీరాజాలకూ, సాయిరాం ఫిలింస్ (కంపెనీ సంస్థ) విజయకుమార్‌కూ స్పెషల్ అవార్డులు లభించాయి.

తన పేరుపై ఏర్పాటుచేసిన కళాపీఠం తరపున సుబ్బరామిరెడ్డి దాసరి, చిరంజీవి, భానుప్రియలకు బంగారుపతకాలు అందజేశారు. సినిమాపత్రికల కేటగిరిలో 'జ్యోతిచిత్ర'కు లభించిన అవార్డును ఆపత్రిక బిజినెస్ మేనేజర్ వెంకటేశ్వర్లు, దాసరి పేరుపై ఇచ్చే ఫిలిం జర్నలిస్టు అవార్డును గుడిపూడి శ్రీహరి, వంశీ ఘంటసాల స్మారక అవార్డును ప్రముఖ హిందీ చిత్రరంగ సంగీత దర్శకుడు ఓ.పి.నయ్యర్ అందుకున్నారు. కాగా స్వర్గీయ వంశీ శ్రీరామశర్మ స్మారక అవార్డు ఈసారి కె.వి.భాస్కరరావుకు లభించింది.

అవార్డుల ప్రదానం అనంతరం వంశీ సంస్థ తరపున యం.వి.నారాయణరావు మాట్లాడుతూ తమ సంస్థ ప్రతియేటా ఇస్తున్న అవార్డుల విశిష్టతను వివరించి, అందుకు సహకరిస్తున్న వ్యక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ "నటులందరిలో ప్రత్యేకత ఉన్న నటుడు చిరంజీవి. ఎంతో క్రమశిక్షణతో, పట్టుదలతో పైకి వచ్చిన చిరంజీవి ఈనాడు బిజీ షెడ్యూల్స్‌తో తీరికలేకున్నా ప్రత్యేక శ్రద్ధతో తీరికచేసుకుని హాజరైనందుకు ఎంతో ఆనందంగా ఉంది. చాలామంది అవార్డు విజేతలు ఈ కార్యక్రమానికి హాజరుకానందుకు నాకెంతో విచారంగా ఉంది. ఇక వంశీబర్కిలీవారి అవార్డు విషయానికొస్తే నాదృష్టిలో ఇవి ప్రజలే బేలట్ ద్వారా ఎంపిక చేసే అవార్డ్సు కాబట్టి ప్రభుత్వం ఇచ్చే అవార్డ్సుకన్నా విలువైనవి" అన్నారు.

కేంద్ర సమాచార ప్రసారశాఖ సహాయమంత్రి కృష్ణకుమార్ మాట్లాడుతూ "కేంద్రం ఎప్పుడూ అన్ని రాష్ట్రాల చిత్రపరిశ్రమలను సమదృష్టితో చూస్తుంది. మంచి చిత్రాలకు ప్రోత్సాహం, గౌరవాన్ని ఇస్తూనే ఉంది. మంచి చిత్రాలు నిర్మాణం కావాలన్న ఉద్దేశంతోనే ఫిలిం ఫెస్టివల్స్‌ను జరుపుతున్నాం. ముఖ్యంగా తెలుగుచిత్రాల ప్రత్యేకత నాకెంతో నచ్చింది" అన్నారు.

చిరంజీవి మాట్లాడుతూ "ఈ సంస్థ నుంచి నేను అవార్డును అందుకోవడం ఇది మూడోసారి. నేను నిర్మించిన 'రుద్రవీణ' చిత్రానికి నాకు అవార్డు వచ్చింది అని తెలియగానే ఎంతో సంతోషించాను. ముఖ్యంగా మద్రాసులో బిజీషెడ్యూల్స్‌తో అలసట చెంది కాసేపు ఆ ప్రదేశాన్ని వదిలి ఇలా హైదరాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో అభిమానుల కేరింతలు, ఉత్సాహాల మధ్య గడుపుతున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. ఈ అవకాశాన్ని కలుగజేసిన వంశీవారికి నా కృతజ్ఞతలు" అన్నారు.

"వంశీవారి అవార్డు రావడానికి కారణమైన 'స్వర్ణకమలం' చిత్రంలో నాకు అవకాశం రావడం ఒక అదృష్టం. ఆ చిత్రం నన్నెంతో తృప్తిపరిచింది. అలాంటి చిత్రానికి వంశీవారు అవార్డు ఇచ్చి ప్రోత్సహిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది" అని చెప్పింది భానుప్రియ.

ఆ తరువాత వంశీబర్కిలీ సంస్థ పత్రికలద్వారా నిర్వహించిన 'దాసరి- చిరంజీవి' పోటీలో విజేతలైన వారికి బహుమతి ప్రదానం జరిగింది. చిరంజీవి, భానుప్రియ ఈ బహుమతులను వారికి అందజేశారు.

## సైడ్‌లైట్స్:

సారంగపాణి నేపథ్యంలో దేవవ్రత్ చేసిన జానపద నృత్యం, లోహిత్‌కుమార్ టాకింగ్‌డాల్, మిమిక్రీ కార్యక్రమాలు, 'కళ్ళు' చిత్రంలో నటించిన శివాజీరాజా- రాజేశ్వరిలు ప్రత్యేకంగా చేసిన మేజిక్ ప్రోగ్రాం ప్రేక్షకుల్ని బాగా అలరించాయి.

★

వేదికపై జరిగే ఉత్సవ కార్యక్రమాన్ని దూరంనుంచి అందరూ తిలకించేందుకు వీలుగా క్లోజ్డ్ సర్క్యూట్ టి.వి.లను అమర్చి, విజేతలు అవార్డులు స్వీకరించేటప్పుడు వారు నటించిన చిత్రాలలోని హైలైట్ బిట్స్‌ను చూపించడంవలన ప్రేక్షకులు ఆనందపరవశులయ్యారు.

★

విజేతలు అవార్డులు స్వీకరించిన తరువాత ఇన్‌స్టంట్‌గా ముచ్చటగా మూడు ప్రశ్నలు వేసి వారి నుంచి జవాబులు రాబట్టే విధానం ప్రేక్షకుల్లో ఆసక్తినీ, ఉత్సాహాన్ని రెట్టింపుచేశాయి.

★

ప్రెస్‌వారికి ప్రత్యేకంగా ఆయా పత్రికలపేర్ల ప్రకారం సీట్లను ఏర్పాటుచేసి వంశీ తొలిసారి తన ప్రత్యేకతను రుజువుచేసుకుంది.

ఈ విధంగా విభిన్నరీతిలో సాగిన వంశీబర్కిలీ పదవ అవార్డుల కార్యక్రమం ఎంతో ప్రశాంతంగా ముగిసింది.

—యల్.బాబురావు

ఫోటోలు : కుమారస్వామి

**తెలుగు జ్యోతి
తెలుపును
తెలుగుల ఖ్యాతి**


## ఉత్తర అమెరికా తెలుగు సంఘానికి
### పురజనుల ప్రాథమిక సూత్రాలు

4. రాజకీయ, సామాజిక వ్యవస్థలలో పాల్గొనాలి:
మన భవిష్యత్తు కోసం, మన కుటుంబాలకు, మన యువతకు, ఈ దేశ రాజకీయ వ్యవస్థను గురించి తెలియజెప్పుటకు గట్టి ప్రయత్నాలు చేయాలి. సెనేటర్స్, కాంగ్రెస్‌మెన్‌ల వద్ద ఇంటర్న్‌షిప్స్‌కు ప్రయత్నించాలి.

5. అన్ని తెలుగు సంస్థలను ఈ సంఘంలో చేర్చాలి:
దేశంలో అన్ని చోట్లలో వున్న తెలుగు కుటుంబాలకు, వ్యక్తులకు తెలుగు సంఘపు ఉద్దేశ్యములను తెలియజెప్పి వారిని ఈ ఉత్తర అమెరికా సంఘములో గాని, దగ్గరలో వున్న తెలుగు సంస్థలలో చేర్పించాలి. వారి అభివృద్ధికై తగు పథకాలను ప్రవేశపెట్టాలి.

6. ఇప్పటి ఉత్తర అమెరికా తెలుగు సంఘపు కార్యక్రమాలను మరింత పటిష్టంగా రూపొందించి అమలులో పెట్టగలగాలి.

..ఇంకా ఎన్నో.. ఎన్నెన్నో..

పై సూత్రాలను పాటించుటకు, ఆచరించుటకు

శ్రీ నల్లమోతు సత్యనారాయణ గారు

(TANA PRESIDENTIAL CANDIDATE, 1989-91)

(INSERTED BY COMMITTEE FOR ELECTION OF NALLAMOTHU SATHYANARAYANA FOR TANA PRESDENT)

# భక్త శబరి : బంగారు సరోజినీదేవి

EASTHILLS, NY.

మహానీయురాలు శబరి. బోయరాజు పుత్రిక. బాల్యము నుండీ తన తోటి బాలబాలికలు చేయు హింసాప్రవృత్తిని, వారు మాటలాడు కఠినమైన మాటలను సహింపజాలక సాధ్యమైనంత వరకు మౌనముగా ఒంటరిగా కాలము గడుపుచుండెడిది. మంచి నడవడి కలిగిన సౌందర్యవతిగా పెరిగి పెద్దదయినది. తండ్రితో ఏనాదులు, ఎరుకలు, బోయలు, జంతువులను వేటాడినప్పుడు, బాణములు తగిలి అవి ఆక్రందనము చేయుచూ విలవిలా తన్నుకుని ప్రాణములను వదలినప్పుడు చూసి శోకించేది. మరి ఆ గుణము పూర్వజన్మ పుణ్య పరిపాకమో లేక భగవానుని నిర్హేతుక జాయమాన కటాక్షమో తెలియదు. యుక్త వయస్సు వచ్చిన కూతురికి వివాహము చేయవలయునని తలిదండ్రులు వరాన్వేషణ చేయ మొదలిడినారు. శబరి తనకు వివాహము వద్దని, ఐహిక వాంఛలయందు యిష్టము లేదని చెప్పెను. కానీ, వారు పెళ్ళి చేస్తేనే బాగుంటుందని తలచి వరుని స్థిరపరచిరి. తలిదండ్రుల పట్టుదలకు దుఃఖించి వివాహమునకు ముందు రాత్రి ఒంటరిగా అడవిలో పరుగెత్తి, పరుగెత్తి, అలసి యిక మరణమే శరణ్యమని ఆలోచించుచుండగా, కొద్ది దూరములో మిణుకు మిణుకుమంటూ సన్నని వెలుగు కనిపించెను. తను నెమ్మదిగా అటు జేరెను. అది రామభక్తాగ్రేసరుడగు మతంగముని దివ్యాశ్రమము. తేజోవిరాజితుండగు ఆ మునిశ్రేష్ఠుని కనుల నిండా చూసి, కన్నీరు కార్చుచూ ఆయన చరణములపై పడెను. దీనురాలగు ఆ జవ్వనిని లేవనెత్తి శిరము మూర్కొని 'అమ్మా! ఎవరు నీవు? నీకీ స్థితికి కారణమేమని" ఆ మహాముని అడిగెను. అప్పుడా శబరి తన దీన గాథను వినిపించి శరణువేడెను. ఆ మునిపుంగవుడు అభయమిచ్చి సేద దీరమని చెప్పెను. ఇంతలో కాగడాలు, అరుపులు, 'శబరీ, శబరీ' అను పిలుపులతో ఆ అడవంతా మార్మోగెను. ఆ కేకలు విని శబరి భయపడి, 'తండ్రీ! మావాళ్ళు నన్ను వెతుకుతూ వస్తున్నారు. నన్ను కాపాడండి' అని వేడుకున్నది. ఇంతలో కొందరు పర్ణశాలకు వచ్చి ఆ మునిశ్రేష్ఠుడిని, ఎవరైనా ఆడకూతురు యిలా వచ్చిందా యని అడిగారు. తనకు తెలియదని ఆ ముని నమ్మకముగా చెప్పిన మీదట, శబరిని ఏ మృగమో పొట్టపెట్టుకొని యుండవచ్చునని దీనవదనులై దుఃఖిస్తూ వెళ్ళిపోయిరి.

మరునాడు ఉదయం, భానుడుదయించక పూర్వమే మునీశ్వరుడు నిర్మలోదకములలో స్నానమాడి, కుటీరమునకు తిరిగివచ్చి, పూజాదికములను ముగించి శబరికి తీర్థప్రసాదములనిచ్చి, కల్యాణగుణ పరిపూర్ణుడగు శ్రీరామచంద్రుని దివ్యచరితమును చెప్పనారంభించెను. శబరి కూడా శ్రద్ధాళువై రామనామ సుధను గ్రోలుచూ ఆనందములో కాలము గడుపుచుండెను.

కాలప్రవాహములో ఎన్ని ఏండ్లు యీదుకొని వెళ్ళినవి. ఒకరోజు మతంగమహర్షి శబరిని చేర పిలిచి, 'అమ్మా, వయోవృద్ధుడనైతిని. జరాభారము మోయలేకున్నాను. అవయవములలో పటుత్వము తగ్గిపోయినది. ఇన్ని సంవత్సరములుగా రామాగమనము కొరకు వేచియుంటిని. ఆయన దర్శన భాగ్యము నాకు ప్రాప్తము కాలేదు. నేను దైవ సాన్నిధ్యము చేరెదను. నీవు ఆశ్రమమును చూచుకొనుచూ, పూజాదుల గావించుచూ శ్రీరామచంద్రుని దర్శనము కొరకు వేచియుండుము. తప్పక ఆ దయానిలయుని దర్శనము కాగలదు. దశరథసూనుడు పినతల్లి కైక వరము వలన తండ్రియాజ్ఞ మీరజాలక కాననములకు రాగలడు. దుష్టరాక్షసులను దునుమాడి మునుల పరితాపమును తీర్చుచూ మన కుటీరమునకు వేంచేయును. అప్పటివరకూ నీవు ఎదురు చూచుచూ కాలము గడుపుము. ఇదియే నా ఆదేశము" అని యోగాగ్నిచే దేహము విడిచెను. గురు వియోగమునకు విలపించుచూ, వారి ఆజ్ఞను నిర్వర్తించుచూ, కరుణాసాగరుడగు కౌసల్యానందనుని శుభాగమనమునకై ఎదురు చూచుచూ, అడవిలో తిరిగి పక్వములగు పళ్ళను కోసి రుచి చూసి మా రాముడికివి బాగున్నవని బుట్టలో పెట్టి కుటీరములో భద్రపరచుచుండెడిది. ఈ విధముగా ప్రతిరోజూ చేయుచుండెడిది.

శ్రీరామచంద్రుడు సీతాన్వేషణ కొరకు తిరిగి తిరిగి దారిలో "లక్ష్మణా! ఏమాశ్చర్యము! క్రూర మృగములు, సాధు జంతువులు కలిసిమెలిసి తిరుగుచున్నవి. పక్షుల కూజితములు మనోహరముగా నున్నవి. పూచిన పూల వాసనలు గుబాళించుచున్నవి" అనగానే, "శ్రీరామా, యిది మతంగ మహర్షి ఆశ్రమమని మనకు మునులు చెప్పారు కదా, ఇదే కాబోలని" ఇద్దరూ కలిసి ప్రయాణము సాగించినారు. ఇక్కడ ఆశ్రమములో శబరికి అన్ని శుభశకునములు కన్పించెను. ఎడమ కన్ను, ఎడమ చేయి అదురుతూ మనస్సంతా ఆనందములో పరవళ్ళు త్రొక్కుచుండెను. ఆహా. ఏమి నా భాగ్యము. నిండు మనస్సుతో నన్నాశీర్వదించిన గురువుగారి మాట సత్యము. అదుగో, నా రాముడు వస్తున్నాడు అని తొందర తొందరగా పండ్లు కోసి రుచి చూసి తియ్యనివి భద్రపరచి చెవులు, కళ్ళు యింతింత చేసుకుని శ్రీరాముని దర్శనము కొరకు నిరీక్షించుచుండెను. ఇంతలో శ్రీరామలక్ష్మణుల పాదసవ్వడి విని "హా! రామా! నా తండ్రీ! నాయనా వచ్చావా! యింత కాలానికి నాపై దయ కలిగినదా?" అని ఆనందాశ్రువులతో, వణుకుచున్న చేతులతో నిండుగా వున్న ఫలముల బుట్ట రాముని దగ్గర పెట్టి, "తిను నాయనా, ఎంత ఆకలితో వచ్చావో. నేనన్నీ రుచి చూశానులే. తియ్యగా వున్నవి నీకని వుంచాను" చెప్పి పాదాల చెంత కూర్చుని కుశల ప్రశ్నలు వేస్తున్నది. భక్త పరాధీనుడగు పురుషోత్తముడు పళ్ళను తింటూ, "అమ్మా, శబరీ, మాతల్లి వండిపెట్టిన పంచభక్ష్య పరమాన్నముల కన్నా బాగున్నవి" అని తినసాగాడు. అది చూచి లక్ష్మణుడు ఆశ్చర్యములో, "అన్నా, నీ ప్రేమ అద్వితీయమైనది. జాతిని గాని, ఎంగిలిని గాని తలపక నిష్కళంకమైన ప్రేమ, అచంచలమైన భక్తియే నీకు కావలసినవి" అని ఆనందించెను. అప్పుడు శబరి, "రామా, గురువాజ్ఞ నిర్వర్తించాను. దుర్లభమగు నీ దర్శన సేవా భాగ్యము కలిగినది. పూజ్యులగు గురుదేవుల ఆశ్రమము చూడు. నాకు పరమపద వాసమును కల్పించుమని కోరి శ్రీరాముని చరణ కమలముల ధ్యానించుచూ, శ్రీరాముని కృపాగ్నిచే గురుసన్నిధికి చేరెను ...... శ్రీరామ జయం:

## అమెరికా సామెతలు:

1. పని తక్కువైతే, ఆలోచన ఎక్కువ
2. ఎక్స్‌పైర్ అయిన బ్రెడ్ ఫ్రిజ్‌లో వున్నా ఒకటే, బయటున్నా ఒకటే.
3. బ్రేక్ పని చేయని కారు, టాయ్‌లెట్ లేని యిల్లు అనవసరం.
4. రేగన్ రమ్మన్నా, కస్టమ్స్ వాళ్ళు కదలనిస్తేగా.
5. అమెరికన్స్‌కి ఫోర్క్‌తో తినడం నేర్పినట్లు
6. టౌన్ హౌసెస్ చాలా కొన్నాం గదా యని రేసు మొదలెడితే బేస్ లేకుండా పోయిందన్నట్లు.
7. అమెరికాలో అడుగుపెడుతూనే, ఇండియా అంటే ఏమిటన్నట్లు.
8. ముందు వచ్చినవాడు ముడి వేయగలుగుతే, వెనక వచ్చినవాడు ఎంజాయ్ చేయగలడు. — N. లీలావతి

PORT WASHINGTON, NY.

## అత్తగారూ - నలుగురు కోడళ్ళు

లీల PORT WASHINGTON NY

ఒక వూరిలో నారాయణమ్మ అనే ఆమెకు నలుగురు కొడుకులున్నారు. అందరికూ పెళ్ళిళ్ళయి కోడళ్ళు కూడా వచ్చారు. నారాయణమ్మ హడావిడిగా మాట్లాడినా అంతర్యం చాలా గొప్పది. అది తెలియని కోడళ్ళు "అమ్మో! మా అత్తగారు అరుస్తుందని భయపడేవారు. గొడవలేమీ లేకుండా ఎవరి పనులు వారు చేసుక పోతుండేవారు. ఒకరోజు అత్తగారు మాంచి నిద్రలో ఉన్నదనుకొని, కోడళ్ళు నలుగురూ సమావేశమై పిచ్చా-పాటీ చెప్పుకుంటూ మా అత్తగారు ఒకవారం వేరే వూరెళ్తే బాగుంటుందనుకొంటున్నారట.

మరురోజు ఉదయం, నారాయణమ్మ భోజనాల సమయంలో కోడళ్ళతో నేను మా తమ్ముడిగారి వూరు వెళ్ళుచున్నాను. ఒక నెల దాకా రాను అని బట్టలు సర్దుకుని బయలుదేరి వెళ్ళింది. నారాయణమ్మ నడిరోడ్డు దాటుగానే కోడళ్ళు నలుగురూ ఎవరికి కావలసినవి వారు తయారు చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. అంతా పూర్తయ్యాక నలుగురూ కలిసి బావిదగ్గర స్నానాలు చేద్దాం అని దొడ్లోకి వెళ్ళారట. ఇదే సమయమని అత్తగారు అటక దిగి హాల్లో కూర్చుందట. స్నానాలు ముగించుకొని ఇంట్లో అడుగు పెట్టిన కోడళ్ళ గుండెలో రాయి పడిందట. అదేమిటి, అత్తగారూ, అప్పుడే వచ్చారేం, అన్నారట నలుగురూ ఏక కంఠంతో. అందుకత్తగారు "ఏమయిందంటే నేను బయలుదేరి డొంకదారి దగ్గర కదాయని వెళ్ళాను. వెళ్ళేదారిలో పెద్దపాము కనిపించింది. దాని పొడవు పెద్ద కోడలు తెచ్చుకున్నంత చెరుకు గడ అంత వున్నదనే, దాని కళ్ళు రెండవ కోడలు తెచ్చుకున్న రేగి పళ్ళంత వున్నాయనే, నేను మూడవ కోడలు చేసుకున్న చలిమిడి ఉండలంత రాళ్ళతో కొట్టినా ఆపాము కదలిక లేదనే, దారికి అడ్డంగా వుండడంతో తిరిగి వచ్చేశాననే చెప్పి, నేను చెప్పినదంతా అబద్ధం అనుకోగలరేమో, నాలుగో కోడలు వండుకున్న పరమాన్నం (పొంగలి) సాక్షిగా ప్రమాణం చేసి చెప్పుచున్నానర్రా.. నమ్మినాసరే, నమ్మకపోయినా సరే అని ఆయాసం తీర్చుకున్నదట. కోడళ్ళ నోరు తెరచుకుని అలాగే చూస్తుండి పోయారు.

(ఎప్పుడయినా మనసుకలయికే మహదానందం!)

---

## తోటకూర నాడే చెపితే...

లీల PORT WASHINGTON, NY

ఒక ఊరిలో రమణమ్మ అనే ఆమెకు రవి అనే కొడుకున్నాడు. తండ్రి చిన్నప్పుడే పోతే, తనే తల్లీ తండ్రీ అయి అపురూపంగా పెంచింది. ఒకరోజు స్కూలు నుండి వస్తూ తోటకూర తెస్తే, ఎక్కడిదీ ఏమీ అని అడగకుండా, ఎంతో లేతగా వున్నదని కొడుకును పొగుడుతూ వండిపెట్టింది. అట్లా అప్పుడప్పుడూ రవి తెస్తూనే వున్నాడు, రమణమ్మ వండిపెడుతూనే వున్నది.

అలాగే రవి ఇరవై యేళ్ళ వాడయ్యాడు. ఒకరోజు ఉదయం నిద్ర లేస్తూండగానే రవి అనే అతను వుండేది యిక్కడేనా అంటూ పోలీస్ వ్యాన్ యింటిముందు ఆగింది. రమణమ్మ తత్తరపాటుగా మీరు పొరపాటున వచ్చివుంటారు. పోలీసులతో రవికి సంబంధం వుండదు అని అన్నది. పోలీసులు అరెస్టు వారెంటు తెచ్చామంటూ యిలు సోదా చేయడం మొదలు పెట్టారు. రవి తలక్రింద నెక్లెస్ బాక్స్ దొరికిందట.

రమణమ్మ, ఇదంతా చూసి అయ్యో! నాయనా! ఏమిట్రా అంది. అప్పుడు రవి "అమ్మా! తోటకూర నాడే, ఎక్కడిదని అడిగితే నెక్లెసు దాకా వచ్చేది కాదు గదా!" అన్నాడట.

(ఆదిలోనే తుంచితే, అంతం దాకా రాదు గదా!)


CONVIENIENT ONE STOP SHOPPING

VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.
& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

VIRANI JEWELER'S
WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS
24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS
All our products are fully guaranteed!
548-4111

Jesal Sari
LATEST IN FASHION
SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS
548-4110

EDISON APPLIANCES
House of 110/220 Volt Appliances
Digital Tape Conversion Lab.
PAL-NTSC-SECAM & Vice Versa
Special: $18.99 per Tape.
494-8040

DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287 Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about ¼ mile on right side, SUGAR TREE PLAZA

1692 Oak Tree Road Edison, NJ



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE AND PENSION SERVICES

**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**

(718) 762-7173
(718) 961-3654
(201) 463-0876

SEMINARS ON TAXES, INSURANCE AND PENSION TOPICS

CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

EOL Plan

| Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# ఘనరాగములు : .. రాణి అంబరావ్ .. 1.నాట

FLUSHING, NY

1.నాట, 2.గౌళ, 3.ఆరభి, 4.వరాళి, 5.శ్రీ రాగములలో శ్రీ త్యాగరాజ స్వామి వారు రచించిన కీర్తనలను ఘనరాగపంచరత్నములనియందురు. వీణా వాయిద్యమున తానము విస్తరించుటకు అనువైనవి యీ రాగములు. ఇవి మంగళప్రదమైన రాగములు. శ్రీ త్యాగరాజస్వామి దశవిధ గమకములలో పల్లవి, అను పల్లవి, చరణములందు వేర్వేరు భంగిమలను, వేర్వేరు భేదములను ప్రస్తరించి, సంగీతజ్ఞులకు ఎన్నో సంప్రదాయ రహస్యములను బోధించి తెలిపినారు. శ్రీ మహా గణపతిత్యాది సర్వదేవతామయమైన శ్రీరామ తారక బ్రహ్మ స్వరూపమును "జగదానందకారక, జానకీ ప్రాణనాయక" యని చిన్మయ ప్రకృతిమైన సీతను, పరమపురుషుడైన శ్రీరాముని కీర్తించుటచే సర్వలోక మాంగళ్యమును భావించినారు. వేదములు, ఉపనిషత్తులు నిర్దేశింపబడిన సచ్చిదానంద పరబ్రహ్మమే రాముడిగా అవతరించెను అని సప్తమహర్షులు, దేవతలు నిర్ణయించిరి. లోకాక రాజకుమారుడిగా వుండి వేద ధర్మ, యోగములను ఉద్ధరించిన రాజరాజేశ్వరుడు, శ్రీ త్యాగరాజస్వామి ఎంత చక్కగా విపులంగా సంగీత భాషలో పూర్తి రామాయణమును రచించి, మేలుకొలుపు నుండి పవళింపు సేవ వరకూ వ్రాశారు.

ఈ పంచరత్నములు శ్రీరాముని దివ్యమంగళావతారము మొదలు రావణ సంహారము, పుష్పక విమానారూఢుడై అయోధ్యకు విచ్చేసి, పట్టాభిషేకము యగు వరకు నుగల చరిత్రాంశములను, శియలా పైఖరులను రచించినారు. ఆంజనేయుని పాదోపచారము తెల్పి, సీతను జగన్మాతగా, శ్రీరాముడిని పరమాత్మగా నిర్ణయించి, శ్రీరాముని దివ్యచరిత్రమును, లక్షణములను ఈ మంగళగీతమునందు వివరంగా చెప్పిరి. "నిగమ నీరజామృతపోషక, ఓంకార పంజరకీర, సృష్టి స్థిత్యంత కారక, కమనీయ కలిజమౌని కృత చరిత్ర సన్నుత" అను విశేషణములు శ్రీరాముని గాంభీర్యములను వెల్లడించెను. నిత్యము పారాయణము చేయవలెనని శ్రీ త్యాగరాజస్వామి ఆశయముండెదట.

— మిగతా వచ్చే నెలల్లో..

సంగీతమూర్తి త్రయ దినోత్సవం మార్చి 18, 1989 వ తేదీన రట్గర్స్ యూనివర్సిటీ కుక్ కాలేజీ ఆడిటోరియంలో మనోహరంగా జరిగింది. మొదట 9.30 గంటలకు డా. ఎమ్.వి. వేణుగోపాల్ గారి పూజతో ప్రారంభమైంది. తరువాత తెలుగు సాంస్కృతిక కేంద్రం తరఫున అధ్యక్షులు శ్రీమతి అరుణ మంగిపూడి గారు సభికులను బృంద కీర్తనములలో పాల్గొనడానికి ఆహ్వానించారు. పంచరత్న కీర్తనములయిన వెనుక శ్రీమతి శ్యామల దశిక గారు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. బోస్టన్‌లో నివసిస్తున్న కుమారి మైత్రేయి శర్మ గారి గాత్ర కచ్చేరి సభికులనాకట్టుకొంది. ఈ దేశములో జన్మించి, కర్ణాటక సంగీతమును శ్రద్ధగా అభ్యసించి, అర్థవంతమైన గానాలాపన గావించి, మనదైన ఈ సంప్రదాయమును భావితరములలో విస్తరింపచేయుటకు చేయూతనిస్తున్న కుమారి మైత్రేయికి మా అభినందనలు. తనకు వాద్య సహకారులుగా శ్రీమతి గోమతి సుందరం వయొలిన్‌పై, శ్రీ రమేష్ రామచంద్రన్ మృదంగంపై కచ్చేరిని రక్తి కట్టించారు. ఆవెనుక కళారంజనీలు: మాయా శంకరన్, అరుణా కృష్ణన్, జ్యోతి దశిక, సంగీత రామస్వామి, లక్ష్మీ రావు (శ్రీమతి అంబరావు శిష్యురాలు) ఉష రఘునాథ్, ఉమా రామకృష్ణన్, అరవింద్ రామకృష్ణన్, సౌమ్య శ్రీనివాసన్, మాధురీ రావు, గణేష్ రామనారాయణన్, కవిత దాస్, శ్వేత మరియు విద్యా అనంతకృష్ణన్, లలితా నారాయణస్వామి, రాజేష్ స్వామినాథన్, అతి సోదరీమణులు, ఆవెనుక శ్రీమతులు సూర్యా రామస్వామి, జయా సుబ్రమణి, పద్మ అయ్యర్, ప్రభ రఘునాథ్, పద్మా శ్రీనివాసన్, కామేశ్వరి వి.ఎ. అనంతరామన్, ఆశా జనార్దన్, లక్ష్మీ కర్రా, ఉష సాతలూరి, భాగీరథి వెంకటరామన్, గోమతి సుందరం, మీరా రామచంద్రన్, జయంతి లక్ష్మీనారాయణన్, మరియు శ్రీయుతులు I. శరోన్, విజయ్ కౌల్, ఎస్. రామస్వామి, అర్జున్ మణి, శేఖర్ గణేష్, శివకుమార్ గారలు కీర్తనలను పాడారు. శ్రీమతి దశిక శ్యామల గారు ఎంతో సమర్థవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమమునకు శ్రీ రఘునాథ్ తె.క.స. తరఫున శ్రీ విజయ్ కౌలాకు కృతజ్ఞతలు చెల్లిస్తూ వందన సమర్పణ గావించారు. వంటలలో సహకరించిన కామేశ్వరి అనంతరామన్, విజయలక్ష్మి బాబు, శ్యామల దశిక, ఉమా గుప్తా, లక్ష్మీ కర్రా, ఇందిరా కొల్లి, కల్పకం కొత్తమాసు, కామాక్షి కృష్ణ, అరుణా మంగిపూడి, రమణి మునగాల, మాధవి పోలేపల్లి, ప్రభ రఘునాథ్, అన్నపూర్ణ రామనారాయణన్, ఉషా సాతలూరి, సుశీల సన్నుతి, పద్మ శిఖా, పద్మ శ్రీనివాసన్, అపర్ణ సూరంపూడి, లక్ష్మి తంగిరాల, మాధవి గవరన్న, పినిశెట్టి సావిత్రి, దేవి అతి గార్లకు మా కృతజ్ఞతలను సమర్పిస్తున్నాం. ఎవరిపేరైనా మరచిన యెడల క్షమార్హులం.

## SHORT STORY & CARTOON COMPETITIONS FOR CHILDREN BY TELUGU FINE ARTS SOCIETY

Rules:

* Children must be under 18 years of age. (Different Prizes for different age groups)
* Stories must be original and should be related to the life of Indians in India and Abroad.
* Stories could be written in English or Telugu limited to Four ($8\frac{1}{2}$"x11" typed on one side double spacing only) pages with a maximum of 1000 words. This applies to Telugu too.
* Cartoons should be non-political and original and drawn using black ink or a charcoal pencil.
* Entrees can be more than one with no limit on number of entrees per person. Entrees should contain a statement that they are original and not copied from anywhere.
* All entrees should be sent to the Editor, Telugu Jyothi, 1 Wood Lake Drive, Piscataway, NJ 08854, on or before MAY 31, 1989 and should be attested by the parents indicating the child's age and their willingness for the child's participation in the short story/ cartoon competition.
* All rights are reserved by the editorial committee of "Telugu Jyothi" and the winners will receive attractive prizes. **FOR THE EXCEPTIONAL ARTICLE, WIN A FREE TICKET FOR "ROUND TRIP TO FLORIDA ( DISNEY LAND).**

**YOUR PARTICIPATION IS APPRECIATED.** For further information, please contact: Dr. M.D.N. Rao, (201) 627-8245/8491 or Mrs. Indira Kolli, (914) 357-1196.

$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$

# మాయ

—రాచకొండ విశ్వనాధశాస్త్రి

ప్లీడరీపట్టా పుచ్చుకువచ్చిన మర్నాడు, పెద్దప్లీడరుగారి యెదుట వినయంగా నిల్చున్నాడు మూర్తి. అప్పుడు పెద్దప్లీడరుగారు మూర్తికి ఒక హెచ్చరికచేసెను. ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తుంచుకోమన్నారు. బాగుపడాలంటే ఆ విధంగా బతికి బాగుపడమని సలహా చెప్పేరు.

'ది ఎర్లీ బర్డ్ కాచెస్ ది వర్మ్' అన్నారు ఇంగ్లీషువాడు. పురుగుని పట్టేపిట్ట పొద్దున్నే లేవాలన్నాడు. ఇంగ్లీషువాడేం తక్కువవాడుకాదు. ఏది చెప్పినా బాగా లాభం ఆలోచించికాని చెప్పడు. ఏది చేసినా లాభం కోసంతప్ప చెయ్యడు. అందుచేత రోజూ వేగిరంలేచి వేగిరంకోర్టుకివెళ్లి, దగ్గిరుండి కోర్టుగేట్లు తీయించు, సాయంకాలం చక్కాదగ్గరుండి, కోర్టు గేట్లు వేయించి మరీ ఇంటికిరా. ఉండడం మాత్రం ఎల్లప్పుడూ కోర్టునే కనిపెట్టుకునుండు. వేశ్యలు వీధిగుమ్మాలు కనిపెట్టుకు నుంటారు. నక్కలు శ్మశానాన్ని పట్టుకు వేళ్లాడుతాయి. కొంగలు రేవుని కాసుకుంటాయి. సామ్యం బాపులేదు. కాని, మనం చెయ్యవలసిన పనికూడా అదే. నువ్వు బాగుపడాలంటే ఎల్లప్పుడూకోర్టునే కనిపెట్టుకునుండాలి. మధ్యాహ్నం క్రికెట్ మాచ్ కనీ, మూడుగంటలాట సినిమా. మరోటి మరోటి బిజినెస్ అనీ రెక్కర్లుకొడితే కొట్టవచ్చు. కొడితే మాత్రం బాగుపడవు. అది న్యాయం. నేననుభవంమీద చెప్తున్నాను. కోర్టంటే ఏమిటో తెలుసా? పెద్ద అడివి. హయానాకి తెలుగుపేరు తెలుసా? దుమ్ములగొండి. అది అడివిలో మనిషి నవ్వినట్లు అరుస్తుంది. నవ్వువిని వెళ్తే నమిలి మింగేస్తుంది. మనం కోర్టుకొచ్చిన పార్టీలని ఆకర్షించాలి. వృత్తి ధర్మం అది. ఏంచేస్తాం? అడివిలోకి వచ్చిన వాడిది పొరపాటు మనదికాదు. వింటున్నావా? హయానాలే కాదు. ఇంకా పెద్ద జంతువులున్నాయి. జాగ్రత్తగా ఉండకపోతే అవి మనల్ని తినేస్తాయి. అందుచేత మనం ఎల్లప్పుడూపటిమారాగ్గా ఉండాలి. ఉండకపోతే తరుచు పార్టీలే మనల్ని తినేస్తారు. అసలు లోకం అంతా అలాఉంది. నువ్వూ నేనూ ఏంచెయ్యగలం? ఈ పాడులోకానికి తగినట్టుగానే న్యాయం నిలబెట్టేరు ఇంగ్లీషువారు. ఈ కోర్టూ, ఈ 'లా' పుస్తకాలూ, ఈ ప్లీడరీ పట్టాలూ, ఈ సాక్షి పద్ధతులూ ఇవన్నీ వాడి లక్షణన్న సంగతి మర్చిపోకు. మాయలేన్దీ ఇవేవీ లేవని తెలుసుకో. పార్టీ ఏ కోర్టుకి వెళ్ళాలంటే ఆ కోర్టుకి వెళ్ళడానికి కావలసినన్ని కోర్టులున్నాయి. ఏ జడ్జీకి ఏ తీర్పు కావాలంటే అది తీసివ్వడానికి వచ్చినన్ని తీర్పు లున్నాయి. ఏ విధంగా కావలిస్తే ఆ విధంగా సాక్ష్యం పలకడానికి దేశంలో కావలసినంత మంది దొంగ రాస్కెల్సున్నారు. వప్పడానికి మనం ఉన్నాం. సివిల్ కేసవనీ, క్రిమినల్ కేసవనీ,సాక్ష్యంతోనే సంబంధం కాని సత్యంతో సంబంధంలేదు. న్యాయం,ధర్మం,సత్యం మాటలు పేలిందు. కాని,అంతా మాయేనని తెలుసుకో. పద్ధతే అలా ఉన్నపుడు, ఇందులోమనం ఏంచేసినాసరే, పాపం మనకెలా అంటుకుంటుంది? అంటుకోడానికి వీల్లేదు. పాపాలంటూ ఏమైనాఉంటే. తీర్పులు చెప్తారు. కాబట్టి. ఆ పాపా లన్నీ జడ్జీలవి. ఖర్చులన్నీ పార్టీలవి. లంచాలన్నీ సాక్షులవి. గుమాస్తాలవి. ఫీజులన్నీ మనవి. ఇంగ్లీషువాడు మనకి స్థాపించిన న్యాయ మంది. ఆకు లన్నీ ప్రజలవి. ఆపిల్ పళ్ళన్నీ అధికార్లవి వాళ్ళ దేశంలోనూ అంతే, మన దేశంలోనూ అంతే. మనకి వాడు చెప్పిన పాఠమే అది. పని కూలి వెధవల్ది. లాభం బుగతది. ఏమైనా అంటే, ఎదురు తిరిగితే మన సాయానికి కోర్టులున్నాయి. జెయిళ్ళున్నాయి. ఇవిలేకపోతే ఇంగ్లీషువాడి రాజ్యమే లేదు. గొప్ప మాయగాడు. మనదేశంవచ్చి మన ఉప్పు మనకే అమ్మి 'నా ఉప్పుతిన్నావు, నాకు విశ్వాసంగా ఉండవా?' అని అడగగల్గినవాడు ఎంత మాయగాడో ఆలోచించుకో. కోర్టులూ, జెయిళ్లూ మనకి చక్కగా కట్టించేడు మంచిమంచి బంగళాలు తనకి కట్టించుకున్నాడు. అఖర్నయినా ఏం చేశాడు? అక్కడా అక్కడా చలాయించినట్టు ఇక్కడకూడా కూలి వెధవలు పెత్తనం చలాయిస్తారేమోనని అనుమానం తగిలింది. అసలుకే మోసం వస్తుందేమోనన్న భయం కలిగింది. వెంటనే సాదిషావుకార్లకి రాజ్యం అప్పజెప్పి చల్లగా తరవెనక్కి జారుకున్నాడు. గొప్ప మాయగాడు. వ్యాపారం వ్యాపారంలాగేఉంది లాభాలు లాభాల్లాగే ఉన్నాయి. ఏదైనా రొష్టంటే అదంతా మన వెధవల్దే అయింది. గొప్పమాయగాడు! గొప్ప మాయగాడు, అని ముగించేరు పెద్దప్లీడరుగారు. ఇంగ్లీషువాని గుణగణాల్ని వర్ణించడంలో ఆయనకి వళ్ళు తెలీదు. ఆనంద పారవశ్యంతో నిమీలిత నేత్రుడై మాటాడతాడు ఆయనే కాని అరదైతే ఏ ఇంగ్లీషువాళ్లలోనో ఒకడితో ఏనాడో లేచిపోయుండును.

మాయగాళ్ళకి ప్రపంచంలో అంత పలుకుబడుందనీ, వాళ్ళని స్తోత్రంచేవారంతమంది పెద్దలున్నారనీ మూర్తికి తెలియక కొంచెం గాభరా పడ్డాడు.

అది చూసి పెద్ద ప్లీడరుగారు, 'సినికల్‌గా మాట్లాడేననుకోకోయ్! సత్యం చెప్పేన లే! బుర్ఖా తీసేసిచూస్తే అంతా అంతే! మరేం గాభరాపడకు' అన్నారు

గురువుగారు ఓపిగ్గా అంత చెప్పినప్పటికీ మూర్తికి ఆయన ఉపదేశం వంటపట్టలేదు. అతనికి జ్ఞానోదయం కాలేదు. పెద్దలు చెప్పిన ఆ పాఠాలు అర్థం కాకపోవడంచేత ఈ యేడాదిలోనూ అతనికి కళ్ళు తోడుకుపోయేయి. అన్టుగా కొంచెమైనా స్వాదీస్తేకాని అసలు మనిషి లాగానే లేడు.

ఓ రోజు సాయంకాలం నాలుగ్గంటలకి అతను తలవంచుకొని, నెమ్మదిగా ఇంటివైపుకి కాళ్ళీడుస్తూ వుండే, అతణ్ణెవరో వెనకనుండి వచ్చి భుజంపట్టుకు ఆపారు. ఆపగానే అతను త్రుళ్ళిపడి పడిపోబోయాడు. పడిపోకుండా పట్టుకు నిలబెట్టవలసి వచ్చింది.

ఓ గెద్దలాటి మనిషి అతన్తో గబగబా చెప్పడం ప్రారంభించేడు.

"బాబూ! ఆడమనిషుంది. అరెస్టుచేసి తెచ్చారు. ఇప్పుడిప్పుడే జెయిలుకి రిమాండయింది. తగువేం పెద్దదికాదు. చిన్న సారాతగువు. జామీనుమీద దాన్ని తియ్యాలి. ఇదుగో వీరూ నేనూ జామీనుదార్లం. ఇదిగో మా ఆస్తి సర్టిఫికేటు, అయిదు విచ్చురూపాయలు తక్కితేకాని, కాయితంమీద కలంపెట్టేడు కాదు గ్రామ్మున్సబు. ముద్దాయి మొగుడు వీడూ' వీడూ కూడా ఏదో తృణం ఇచ్చుకుంటారు దయచేసి, మనిషిని బైటికి తియ్యాలి.

అతని పక్కనే మరో గెద్దలాటి మనిషున్నాడు. అతను మరో జామీను మనిషి ఎదంగా, కునుకు నక్కలా నంబ్రైయ్యేళ్ళ మనిషి నిల్చున్నాడు. అతను ముద్దాయి పెనిమిటి.

ఆ పెనిమిట్నీ 'ఇయ్యరా! బాబుగారికేదో కొంత ముందియ్యరా' అని వాళ్ళిద్దరూ కూకలు వేసేరు.

పెనిమిటి కొంచెం వందుపట్టు మీదున్నాడు.

"మనిషిని ముందు తియ్యమను" అన్నాడతను.

"డబ్బివ్వక పోతే మనిషి నెలా తీస్తారు!"

"ఏసికాలు నా దగ్గరకాదు! ముందు మనిషిని తియ్యమను."

"డబ్బు తియ్! మనిషిని తీస్తారు".

"మనిషిని తియ్యమను ఆ యనక డబ్బుతీస్తాను."

ఇలా కొంత ఘర్షణ జరిగేక మూర్తి ఓ జామీను పిటీషను రాసి, జామీను అర్డరు వేయించుకొని, కోర్టులో ఎవరిది వాళ్ళకి పారేయించేసి, విడుదల వారంటు జెయిలుకి పంపించి, ఫీజు డబ్బులు లెక్క బెట్టుకుంటూ ఇంటికి బయల్దేరుతూ ఉండే, జామీనుమనిషి అతణ్ణి మళ్ళీ ఆపేడు.

"ఏం?" అన్నాడు మూర్తి.

"ఇలారండి చెప్తా" అన్నాడతను.

"ఆ చెప్పండి"

"ఇంకొంచెం ఇలారండి"

"వచ్చేను చెప్పండి"

"బాబూ! తమ రిల్లెక్కడా?"

"ఎందుకూ?"

"ఆడ మనిషిని రేపు తమరి దగ్గిరికి తీసుకొస్తాను"

"ఎందుకూ?"

"కేసుకూడా తమరే వాదించుదురు గాని"

"సరే!"

"వంచకి తక్కువకి చెయ్యకండి"

"ఇవ్వగలదా?"

"పులిసుంది ఇవ్వకేం చేస్తుంది?"

"సరే"

"ఏదేమైనాసరే, యాభైకి తక్కువకి దిక్కండి"

"సరే"

నే చెప్పిన అంకిమీద అలా నిలబడండి"

ఇచ్చేట్టు నేనూస్తాను, అడిస్తుంది, ఈ మొగుడు లంజకొడుకు కాకసగదు కాని అదలాకాదు"

"సరే రేపు రమ్మనండి"

"కస్టడీలో తీసుకొచ్చికట్టి పదినూ? కాసి, మరి, మమ్మల్ని కూడా ఒకంట కనిపెట్టాలి తమరు."

"ఎందుకూ?"

"ఎందుకా?! తమ రెరగనట్టు."

"అందే"

"తమరి త్తమరు తీసుకోండి. మాదిమాకు పారేయండి. ఇవాళేం ఇవ్వకండి తమరికేం తక్కువ. రేపటిమాదే చెప్తున్నా" అని వెళ్ళిపోతూ "మరోమాట బాబూ! రేపది బీద్దాన్న బాబూ" అంటుంది. నేకూడా 'అవును బాబూ! చాలా బీద్ది' అంటాను మీరు మాత్రం మీ అంకె దిగొద్దు" అనేసి వెళ్ళిపోయే డతను.

మర్నాడు ఉదయం ఎనిమిది గంటల సమయంలో, వీదినడవలో కుర్చీమీద కూర్చున్నాడు మూర్తి కూర్చొని సగం సిగరెట్టు కాల్చేడు. అంతలో "ఇదుగో! ఇక్కడిక్కడ!" అంటూ జామీను మనిషి వచ్చేడు. అతని వెనక ఓ ఆడమనిషి వచ్చింది.

"ఇదుగో బాబూ! నిన్నటి మనిషి" అన్నాడు జామీను మనిషి.

ఆమెకి ముప్పయేండ్లుండొచ్చు. ఒకప్పుడామె అందంగా ఉండుంటుంది. పెద్దకొప్పుని ఒకప్పుడు చక్కగా ముడుచుకొని ఉండుంటుంది. కట్టుకున్న నల్లకోక ఒకప్పుడు, అప్పు డెప్పుడో కొత్తదయుంటుంది. చాలారోజుల కిందట చాలాసార్లు తోంచేసి అమె ఆరోగ్యంగా ఉండుంటుంది. ఆవిడ మూర్తిని పరీక్షగాచూస్తూ నేంమీద, జామీను మనిషికి కొంచెం ఎడంగా కూర్చొంది.

"ఏం పేరూ మర్చిపోయాను" అన్నాడు మూర్తి.

"ముత్తేలమ్మ కోర్టుకి కానా సుట్లొచ్చాను" అందామె అంటూ వెంటనే తిన్నగా వ్యవహారం ఫైసలు చెయ్యడంలోకి దిగింది.

"కానాసుట్లు కోర్టుకొచ్చి పెద్ద పెద్ద పీకర్లనే ఎట్టి ఆళ్ళకి దోసిళ్ళతో పీజు లిచ్చేను బాకా నా రోజులు ఎళ్ళిపోయినాయి. ఇప్పు డిదివరకటి ముత్తెంమ్మని కాను. కానా సితికిపోయి యున్నాను యాపారం దెబ్బతినేసింది. ఒకొట్టుకి పదికొట్లు లెగిసిపోనాయి. జెవానుబాబులే అమ్మించేస్తున్నాడు. నాను బూమట్టమై పోయున్నాను. నా మాటా నా మొగుడుమాటా ఆటుంచు. నాకైతే గుక్కెడు గెంజిసిక్కు కాన నా మొగుడైతే సారాతప్ప వొణ్ణంముట్టడు. మరింక ఏశి కిద్దరు పిల్లలు. ఓ పిల్ల మొన్న ఎళ్ళిపోయింది. మిగతా ఇద్దరు. ఆళ్ళకే బువ్వెట్టం కనా కష్టంగుంది. మరి నీకు నా నేటిచ్చినా నెత్తురుకూడిచ్చినట్టే నెక్క. మరి, కేస్సాదించడానికి ఏటిమ్మంటావో సెప్పు. నన్ను చూసి ఆలోసించి సెప్పు". "ఓ వంద అంటివ్వగలవా" అని నిరసంగా అడిగాడు మూర్తి. నేను బాబూ. నన్ను నా సంసారం అంతా అమ్మేసినా అంత ఖరీదు గిట్టదు. అంచేత వందా యివ్వను యాభైయీ యివ్వను ఉండే అలాగే ఒద్దును, ఓ దాలా? నువ్వేసెప్పు ఒందదగమని ఈ జామీనుబాబు సెప్పుటాడు. ఆ బాబుకేం? రొండొందలైనా ఇచ్చిఇచ్చి అంటాడు. నీకు నాను కాటీస్తే అందల సగం గుంజుతాడు. నా కన్నీ తెల్సు ఈ సారా యాపారంలోకి దిగిం తరువాత బాబూ, నాకెన్ని యిసయాలు తెలిసొచ్చినాయో సరీ సెప్పలేను. పీదరుబాబూ! సెప్తున్నాయిను! నువ్వేకాదు. ఈ బాబేకాదు. ఏ మనిషి మంచోడని ఒవురు జెప్పినా నాను నమ్మను. ఈ నోకంల డబ్బు యాపారం తప్ప మరేద్నేదు. పసువులు నోర్లేని సొమ్ములు-ఆటికి నీతుంది కాని మనకి నేదు. సదువున్నాన్ని నాకూ నేదు; సదువుసన్నోడిపి నీకూ నేదు. డబ్బుకోసం నోకం నోకమంతా పడుసుకుంటోంది. డబ్బుకి నాను సారా అమ్ముతున్నాను. డబ్బుకి సదివిన సదువంతా నువ్వమ్ముతున్నావు. డబ్బుకి పోలీసోళ్ళు నాయన్నమ్ముతున్నారు. మందుకోసరం పెద్దాసుపత్రికెళ్తే అక్కడ మందులమ్ముతున్నారు. మందా లమ్ముతున్నారు. లంజెలు రోడ్లంట, రిద్దాలంట, కార్లంటతిరిగి ఒళ్ళమ్ముకుంటున్నారు. గుళ్ళోకెళ్ళి కొబ్బరికాయ సెక్కా కొన్డబ్బు ఇస్తే ఆ దేవుడిదయే అమ్ముతున్నారు. వోట్లిస్తే పీదరు బాబూ, వోట్లాసే నువ్వూ, నానూ, ఈ బాబూ అందరం అమ్ముడయిపోతున్నాం. అమ్మకం! అమ్మకం తప్పమరేద్నే దీనోకంలో. నాను సదువుకో నేదుగాని సూసిన సత్తెం మాత్తరం అది. తప్పయితే, తప్పని సూపించి సెప్పు! ఇంటాను.'

'అవునవును' అన్నాడు మూర్తి.

'తప్పని నువ్వు సెప్పనేవు అది నా కెరిక పీదరు బాబూ! నానన్నీ బాయిస్పినాను. మరింక బతికుండి సూడవలిసిం దేద్నేదు. పేనంమీద ఇసుగెత్తి పోయున్నాను. కన్నతండ్రేకాదు, కట్టుకున్న మొగుడేకాదు, కడుపునపుట్టిన పిల్లలేకాదు, ఒవురున్నా నాకు నమ్మిక

నేదు. ఆకాడి కొచ్చేక మరింక నాను బతికినా ఒకదే. సచ్చినా ఒకదే ఏటలా సూస్తున్నావు? ఏదాంతం సెప్తున్నాననా; ఏదాంతంకాదు, నాను సూసిందది. గాభరా పడిపోక!'

మూర్తి ఆమె మాటలకి కొంచెం గాభరా పడినమాట నిజమే.

